సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సెప్టెంబర్ సోమవారం 19 - ఆదివారం 25, 2016 సంపుటి : 1 సంచిక 52 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు

వివరాలు 3లో...

గాన గాంధర్వికి నిండిన నూరేళ్లు

వివరాలు 4లో...

పండ్ల రసాలను ఎప్పుడు ఎలా తాగాలి?

వివరాలు 7లో...

వీక్లీ రౌండప్

వివరాలు 8లో...

అట్టుడికిన బెంగళూరు

## బ్లాక్‌మెయిలింగ్‌కు భయపడను

- వైఎస్సార్ సీపీనుద్దేశించి చంద్రబాబు విమర్శ
- దసరా నుంచి వెలగపూడి నుంచే పూర్తిస్థాయిలో పాలన
- తాత్కాలిక సచివాలయంలో సీఎం వెల్లడి


వెలగపూడిలోని సచివాలయంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రక్కన మంత్రులు

**రాజధాని ప్రతినిధి ,(వెలగపూడి) :** రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఎవరి బ్లాక్‌మెయిలింగ్‌కు భయపడనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఎస్సార్‌సీపి నుద్దేశించి అన్నారు. గురువారం ఆయన వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కుర్చీలు సౌకర్యవంతంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనాల లోపల అంతర్గత సుందరీకరణపై యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు.స్విస్ ఛాలెంజ్ విదానంలో అవినీతి వుందని , నోరుంది కదాని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. న్యాయ బద్ధంగా వ్యాపారాలు చేస్తున్నామే తప్ప దొంగ కంపెనీలు, దొంగ లెక్కలు లేవన్నారు.రాష్ట్రం బాగుంటే గుండెలు బాదుకుంటున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు.వారిది బ్లాక్‌మెయిలింగ్,ఉన్మాదం ,రౌడియిజంకు ఇంకొకరయితే పారిపోయేవారన్నారు.తనకు ప్రజల గుండెలో స్థానం కావాలన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా కష్టాలు ఉన్నప్పటకీ విద్యుత్ కొరత లేకుండా చేశామన్నారు. ప్రతి సోమవారం ఇక పోలవారమని, ఆరోజు నుంచి పోలవరం ప్రగతిని కమాండ్ కంట్రోల్ వ్యవస్థద్వారా సమీక్షిస్తానని, ప్రతి నెలా ప్రత్యక్షంగా పనులు పరిశీలిస్తూ 2018 నాటికి తొలిదశ నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయదశమి నుంచి వెలగపూడి కేంద్రంగా పూర్తిస్థాయిలో రాష్ట్ర పాలనను సాగిస్తామని చెప్పారు.ప్రపంచంలోనే అత్యధిక నీటిని డిశ్చార్జి చేసేలా పోలావరం ప్రాజెక్టును నిర్మిస్తామని, 50 లక్షల క్యూసెక్కుల నీటిని డిశ్చార్జి చేసేలా స్పిల్‌వే నిర్మాణం చేపడుతున్నా మని చెప్పారు. దసరా రోజున పోలవరం ప్రాజెక్టు కాంక్రీటు పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. 6.24 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీయాల్సి ఉందని ఒక్కరోజు కూడా విరామం లేకుండా పనులు వేగవంతం చేశామని వివరించారు. నిర్మాణానికి రూ.30వేల కోట్లు అవసరమవుతుందని, జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధుల విడుదలకు ప్రధాన మంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇంకా 50 వేల ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉందని, 200 గ్రామాలు ఖాళీ చేయించాల్సి ఉందని చెప్పారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, హోదాతో సమానంగా నిధులు ఇచ్చేలా కార్యాచరణ ప్రణాళిక కావాలని ప్రధానమంత్రిని కోరామని తెలిపారు. తాత్కాలిక సచివాలయ నిర్మాణానికి ఫిబ్రవరి 17న శంకుస్థాపన చేసి 25వ తేదీ నుంచి పనులు

➤ మిగతా 2లో..

## బందర్ రోడ్డులో అత్యాధునిక భవనం


నమూనా భవనం

### శరవేగంగా ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయ నిర్మాణం



**రాజధాని ప్రత్యేకప్రతినిధి, విజయవాడ :** విజయవాడ ఎంజీ రోడ్‌లో రోడ్లు ,భవనాల శాఖ ప్రధాన కార్యాలయం శరవేగంగా నిర్మితమవుతోంది. ఐదంతస్తులుగా నిర్మితమవుతున్న ఈ భవనం పీవీఆర్ కంటే అధునాతంగా రూపొందుతుందని సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషుకుమార్ తెలిపారు. 1.5 ఎకరాల్లో 2,68,000 చదరపు అడుగుల స్థలంలో ఎల్ ఆకారంలో భవనం రూపొందుతుందన్నారు. ఆర్అండ్ బీ నేతృత్వంలో కేఎంవీ, ప్రికా సంస్థలు సంయుక్తంగా ఈ భవనాన్నా రూపొందిస్తున్నాయి. పునాదులను రెగ్యులర్ పద్ధతిలోనూ, తదనంతర ఎలివేషన్‌ను పైల్ ప్రక్రియలో నిర్మిస్తామనీ, భవనం జీ ప్లస్ (వాహనాల పార్కింగ్) తోపాటు ఐదు అంతస్థులు ఉంటుందన్నారు. నిర్మాణ సమయాన్ని ఆదా చేసేందుకు ప్రికా సంస్థ రూపొందించిన రెడీమేడ్ పిల్లర్స్, మెట్లు, స్లాబులను ఉపయోగిస్తున్నామన్నారు. కేఎంవీ సంస్థ చేపట్టిన ఈ నిర్మాణాన్ని పాత పద్ధతిలో నిర్మించడానికి మూడేళ్లు పడుతుందని, ప్రస్తుతం ఆరునెలల్లో ఈ భవనాన్ని పూర్తి చేస్తామని ప్రికా ప్రాజెక్టు మేనేజర్ వేణు తెలిపారు. 750/750 ఎంఎం లతో సిమెంటు స్తంభాలు రూపొందించి, ఒకదాని మీదుగా మరొకదాన్ని కెమికల్స్‌తో అంటిస్తున్నామని భవన నిర్మాణ నాణ్యతకు ఏ మాత్రం ఢోకా ఉండదన్నారు. రూ.101.10 కోట్ల నిర్మాణానికి రూ. 75 కోట్లు భవనానికి, మిగతా వ్యయం ఇంటీరియర్‌కు ఉపయోగిస్తామన్నారు. భవనం ఎదుట వాటర్‌ఫాల్స్ పునాదులను సాధారణ ప్రక్రియలో నిర్మించి, సూపర్ కట్టడాన్ని ప్రీకాస్ట్ ద్వారా అందంగా మలుస్తామని శేషుకుమార్ తెలిపారు. ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయ నిర్మాణం కోసం ఏప్రిల్ 13, 2016లో 6 నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కేవీఎంతో ఒప్పందం కుదిరిందని, అయితే కృష్ణాపుష్కరాలు, వినాయక చవితి పండుగలతో ఆలస్యం

➤ మిగతా 2లో..

### సమస్యలు అధిగమిస్తే సూపర్ ఫాస్ట్ నిర్మాణం



నిర్మాణాల రూపకల్పనను పరిశీలించిన రాజధాని వార్తలు ఆర్ అండ్ బీ నిర్మాణం వేగవంతంగా జరగటానికి సమస్యలు ఎదుర్కొంటోందని గుర్తించింది. మెటీరియల్‌తో వచ్చే పెద్ద వాహనాలను పగలు బందరు రోడ్డుకు అనుమతించకపోవడం, దీని వెనుక ఆర్టీఓ (రోడ్డురవాణా సంస్థ) కార్యాలయం వల్ల రోజుకు 1000 నుంచి 1500 వాహనాలు రిజిస్ట్రేషన్ కోసం రావడంతో నిర్మాణ లారీలు మెటీరియల్ డౌన్‌లోడింగ్‌ల్లో

➤ మిగతా 2లో..

## వెంకయ్యకు నిరసన సెగ

**విజయవాడ :** ప్రత్యేక హెూదా అవగాహన సదస్సులో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన కేంద్రమంత్రి ఎం వెంకయ్యనాయుడుకు కమ్యూనిస్టుల నుంచి నిరసన ఎదురైంది. ప్రత్యేక హెూదాను దూరం చేసిన వెంకయ్యనాయుడు గోబ్యాక్ అంటూ సీపీఐ, సీపీఎం నాయకులు నల్లజెండాలతో రామవరప్పాడు సెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన హోదాను సాధించలేని వెంకయయనాయుడు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తూ.. సభలలో పాల్గొనడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు, వెంకయ్యనాయుడు వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దూరమైందని వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గన్నవరం విమానాశ్రయంలో దిగిన వెంకయ్యనాయుడు అక్కడి నుంచి ఆయనపాల్గొన్న ర్యాలీ రామవరప్పాడు వద్దకు చేరుకునే సరికి పోలీసులు అప్రమత్తమైయ్యారు.వామపక్ష నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందరరేగా వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో వారి మధ్య తోపులాట చోటు చేసుకొని, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పలువురు నాయకులను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.వామపక్ష నేతలు వెంకయ్యకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.


ఘనంగా జరిగిన బక్రీద్ వేడుకలు

### చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు: రఘువీరారెడ్డి



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ప్యాకేజీ విషయమై చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు చెబుతూ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాయడంతో చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రంలో బీజెపి మోసం చేస్తున్నదని తెలిపారు. గత 2014 ఎన్నికల మాని ఫెస్టోలో బీజెపి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కలిగిస్తామని వాగ్దానం చేశారు. టి.డీ.పీ.ప్రభుత్వం కూడా 15 సంవత్సరాలపాటు ప్రత్యేక హోదా కోసం పోరాడుతుందని చెప్పారన్నారు. బీ.జే.పి మానిఫెస్టోలో ఇచ్చిన హామిలను ముఖ్యమంత్రి ఎందుకు అడగలేక పోతున్నారో అని దీని వెనుక ఏదో కుట్ర ఉందని అందువల్లే అడగలేకపోతున్నారని ఆయన విమర్శించారు.

పార్ట్ టైం విలేకరులు కావలెను
విద్యార్హత : 10 th/ ఇంటర్
వివరాలకు : 94406 62699, 7680994755
రాజధానివార్తలు
రాయపూడి , తుళ్లూరు మండలం

## ప్యాకేజే బెస్టు : వెంకయ్యనాయుడు


అభినందన సభలో ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు

**విజయవాడ:** తెలుగు ప్రజలు గత చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరముందని, పత్ర్యేక హెూదా కంటే ప్యాకేజీతోనే ఏపీకి లబ్ధి చేకూరుతుందని కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు పునరుద్ఘాటించారు.
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ సాధించిన వెంకయ్యకు విజయవాడలోని ద వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఏపీపై ప్రత్య్కేక శ్రద్ధ ఉన్నందునే కేంద్రీయ సంస్థలు ఏర్పాటు చేశామన్నారు. విభజన హామీలన్నీ చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని, కాంగ్రెస్ చేసిన కుట్రవల్లే ఏపీ నష్టపోయిందన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి కోసం ఎంతవరకైనా వెళ్తానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీ అంశాలపై వివరించారు.నాగాలాండ్, మిజోరాం, అసోం, సిక్కిం, కొండ ప్రాంతాలైన హిమాచల్, జమ్ముకశ్మీర్ వంటి రాష్ట్రాలను ప్రత్యేకంగా చూడాలని హెూదా ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఆ పరిస్థితి లేదన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని విభజన సమయంలో పార్లమెంట్‌లో అడిగానని.. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రత్యేక హెూదా ఇచ్చే పరిస్థితి లేదని కేంద్ర స్పష్టం చేసిందన్నారు. విభజన చట్టంలో ప్రత్యేక హెూదా అంశం చేర్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. "2004 ఎన్నికల ప్రణాళికలో తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏమాత్రం పట్టించుకోలేదు. పార్లమెంట్‌లో తాను మాట్లాడింది కేవలం ప్రత్యేక హెూదా గురించే కాదు.. విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు ఏర్పడిన నష్టాన్ని పూడ్చాలని కోరా. 1972లో ఏపీని విభజించి ఉంటే ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రమే మారేది" అని పేర్కొన్నారు.
జై ఆంధ్రా ఉద్యమంలో తాను కూడా పాల్గొన్నానని ఆ నాటి సంగతులను గుర్తు చేశారు. ప్రత్యేక ప్యాకేజీ వల్ల ఆంధ్రప్రదేశ్‌కి కలిగే లాభాలను వివరించారు. ఏ పరిస్థితుల్లో రాష్ట్రానికి ప్రత్యేకహెూదా కల్పించలేకపోయారో స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ మంత్రులు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

### ప్రత్యేక హెూదాపై 22న ఏలూరులో యువభేరి



**రాజధాని ప్రతినిధి, ఏలూరు:** ప్రత్యేక హెూదా కోసం ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ నెల 22న పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో యువభేరి కార్యక్రమం నిర్వహించనుంది. యువభేరిలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యావేత్తలు, మేధావులతో సమావేశమై, ప్రత్యేక హెూదా ఆవశ్యకతపై చర్చిస్తారని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని, ఇన్‌చార్జి పిల్లి సుభాష్‌చంద్రబోస్, పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ కన్వీనర్ తలశిల రఘురామ్ ప్రకటించారు. ఏలూరులోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో 22వ తేదీన ఉదయం 10 గంటలకు యువభేరి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.ఈ సభకు ఆయా వర్గాల ప్రజలు హాజరై, ప్రత్యేక హెూదా కోసం సాగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో తాకట్టు పెట్టారని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. ప్రత్యేక ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు క ృతజ్ఞతలు తెలపడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. రాష్ట్రానికి హెూదా తీసుకురాగల సమర్థుడు వైఎస్ జగన్ ఒక్కరే అని విషయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. ఇటీవల ప్రత్యేక హెూదా కోసం నిర్వహించిన రాష్ట్ర బంద్‌ను విఫలం చేయడానికి సీఎం ప్రయత్నించారని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రత్యేక హెూదానే ఊపిరిగా జీవిస్తున్న రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్ పిలుపునకు స్పందించి స్వఛ్ఛందంగా బంద్ పాటించి, చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

# రాజధాని వార్తలు
కలం

## సామాజిక పాపాత్ములు

నీతిలేని వాణిజ్యం
శీలం లేని విద్య
త్యాగంలేని ఆరాధన
మానవత్వంలేని శాస్త్రవిజ్ఞానం
నియమ, నిష్టలులేని రాజకీయం
సామాజిక పాపాలు
- మహాత్మా గాంధీ

మహాత్మాగాంధీని తలవని, పేరుచెప్పుకోని రాజకీయ పార్టీలు వుండవు. కాని ఆయన ధర్మాలను ఆచరించే వారు మాత్రం భూతద్దంలో చూసినా ఒక్క రాజకీయ నాయకుడు కూడా ఉండరు. స్వాతంత్రం సాధించిన తర్వాత ఎంతో శ్రమకు ఓర్చి రాజరిక, నియంతృత్వ ధోరణిలతో ప్రపంచ ప్రజలు పీడితులుగా మారకూడదని, పటిష్టమైన దేశం కోసం రాజ్యాంగ రచన చేశారు అంబేద్కర్. అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి పునాదులు వేశారు. కాని ప్రస్తుత రాజకీయ నాయకులు దానికి పాతరవేసి నియంతృత్వ ధోరణులను విస్తరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే ప్రతిపక్షాన్ని లేకుండా చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యవాదులను, సామాన్య ప్రజలను తీవ్ర మనోక్షోభకు గురిచేస్తోం ది. ప్రతిరోజూ ప్రతిపక్షం నుంచి అధికార పక్షానికి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. జంతువులకు మనుషులకు మధ్య తేడా ఏమంటే మాట్లాడగల గటమే...మాటంటే దాన్ని నిలబెట్టుకునే అవకాశం మనిషికి మాత్రమే ఉంది.

రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్ధానాలను, నాయకుడిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారు. ఫలితాలు వెలువరించే వరకు ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తెలియదు. ఎన్నికైన ప్రతి సభ్యుడు ఆయా ఎన్నికల వాగ్ధానాలకు కట్టుబడి ఉండటం నైతికత. అంతేకాదు అయితే దానికి విరుద్ధంగా ప్రవర్తించడం సామాజిక అన్యాయం చేసినట్లే...

గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తమరావుకు ఒకరోజు రోడ్డు ప్రమాదం జరిగితే .. ఆయన్ను పరామర్శించడానికి వెళ్లిన నాయకులకు, విలేకరులకు అప్పుడే తెలిసిందట ఆయనకు వాహనం లేదని, నడుచుకుంటూ వెళుతుంటే యాక్సిడెంట్ జరిగిందని, పుచ్చలపల్లి సుందరయ్య పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లి, నెహ్రూకారు ప్రక్కన తన సైకిల్‌ను నిలిపి, తాళం వేసేవారని, చెబుతుంటారు. అయితే జమిందారీ కుటుంబం నుంచి వచ్చి విలువల కోసం అన్నింటినీ త్యాగంచేసిన వ్యక్తిగా నెహ్రూ ఆయన్ను ఎంతో గౌరవించేవారట. సీపీఐఎంఎల్‌కు చెందిన గుమ్మడి నర్సయ్య కుటుంబం ఇప్పటికీ వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నారు. మాజీ ప్రధాని పీవీ నర్సింగరావుకు అతి సన్నిహిత వ్యక్తి జువ్వాది చొక్కారావు ఎన్నిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా మంత్రిగా పనిచేసినా ఆయనకు సొంత ఇల్లు లేదు. ఉంగుటూరు ఎమ్మెల్యేగా ఉన్న వావిరాల గోపాలకృష్ణ ఎంతటి నిరాడంబర జీవో తెలియంది కాదు. అంతేకాదు మహాత్మాగాంధీ బోధనలు ప్రపంచానికి వెలుగులు విరజిమ్మినా ఆయన వారసులు ఎవ్వరూ రాజకీయాల్లో లేరు. లాల్‌బహదూర్ శాస్త్రి మరణానంతరం కుటుంబం చాలా ఇబ్బందులు పడింది, సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన అనంతరం చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు పడుతుంటే, ఎలాగో తెలిసిన ప్రధాని నెహ్రూ మాజీ రాష్ట్రపతులకు పింఛన్ సౌకర్యాన్ని అందచేశారు. అలనాటి రాజకీయ నాయకులు నీతి నిబద్ధతలతో పనిచేసేవారు. అంతెందుకు రామ్‌మనోహర్‌లోహియాను నెహ్రూ క్యాబినెట్‌లోకి ఆహ్వానిస్తే, ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్షంలోనే ఉంటానని కుండబద్దలు కొట్టారు. అప్పటి నుంచి ఇప్పటివరకు చూస్తే రాజకీయాలు ఎంత పతనావస్థలో ఉన్నాయో తెలస్తోంది. అది ఏ రాష్ట్రం అయినా, ఏ పార్టీనాయకులైనా ప్రతిపక్షం నుంచి అధికార పక్షానికి లేదా ఇతర పార్టీల్లోకి ప్రజలకు సేవచేయడానికి వెళుతున్నాం అంటే అంతకంటే నీతిబాహ్యమైన వ్యాఖ్య మరొకటి ఉండదు. యూపీఏ ప్రభుత్వం తలుపులు మూసి ఎంపీల గొంతునొక్కి రాష్ట్ర విభజనకు పాల్పడినందుకు ఆ పార్టీ రాష్ట్రంలో ఎంతటి భారీ మూల్యాన్ని చెల్లించుకుందో తెలియంది కాదు... ప్రజలు మౌనంగా ఉన్నారంటే చేతగానితనంకాదు... సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని గుర్తుంచుకోవాలి.

### విడదీసింది నాడు కృష్ణమ్మ!
# కలుపుతోంది నేడు అమరావతి!!

గుంటూరు- కృష్ణా జిల్లాలు గతంలో మాదిరిగా దగ్గరి సంబంధాలు ఏర్పడనున్నాయి. కంచికచర్ల ప్రాంతంలో తీర గ్రామాల ప్రజలు గతంలో విద్య, వైద్యం, ఇతరత్రా అవసరాలకు ఎక్కువగా గుంటూరు జిల్లాకు వెళ్లేవారు. కాలగమనంలో కృష్ణానదిలో నీళ్లు లేకపోవటం, ఇటువైపు రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో గుంటూరు వైపుకు రాకపోకలు పూర్తిగా తగ్గిపోయాయి. రాజధాని పుణ్యమా అంటూ నదిపై వంతెనలు ఏర్పడనుండటంతోఅమరావతితో మరల సంబంధాలు మెరుగుపడనున్నాయి.

తీర గ్రామాలైన కునికినపాడు, చెవిటికల్లు, మున్నలూరు, మోగులూరు, కొత్తపేటలతో పాటుగా మండలంలోని పలు గ్రామాల ప్రజలకు, వీరులపాడు మండలానికి చెందినవారికి 1990 ముందు వరకు ఎక్కువగా గుంటూరు జిల్లాతో సంబంధాలు ఉండేది. ఈ గ్రామాలు నది ఒడ్డునే ఉత్తరం వైపున ఉన్నాయి. ఎదురుగా దక్షిణం ఒడ్డు అమరావతి. అప్పట్లో నదిలో నీళ్లు పుష్కలంగా ఉండేవి.అమరావతి నుంచి కునికినపాడు, చెవిటికల్లు గ్రామాలకు లాంచీలు, పడవలు నడిచేవి. పడవలు, లాంచీలను కునికినపాడు, ధరణికోట గ్రామాలకు చెందిన మత్స్యకారులు నడిపేవారు. ఇక్కడ నది సుమారుగా మూడు కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. కేవలం అరగంటలో అమరావతి చేరుకునే పరిస్థితి ఉండటంతో రెండు ప్రాంతాల మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయి.

అప్పట్లో కంచికచర్లలో కళాశాలలు లేవు. అప్పటికే విద్య పరంగా ధరణికోటలో గల రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళాశాలకు మంచి పేరు ఉంది. దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి అక్కడ చదువుకునేవారు. ఈ ప్రాంతానికి చెందిన ఎక్కువ మంది ఆర్.వి.వి.ఎన్ కళాశాలలోనే విద్య నభ్యసించారు.సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ కూడా ఈ కళాశాలలో చదువుకున్నారు. అప్పట్లో విజయవాడ కన్నా గుంటూరులోనే మెరుగైన వైద్యం. అందుబాటులో ఉండేది. ఇక్కడి వైద్యం కోసం గుంటూరు వెళ్లేవారు. వారు నిత్యావసర వస్తువులను సైతం అమరావతి నుంచి తెచ్చుకునేవారు. కంచికచర్ల ప్రాంత వాసులకు, అమరావతి, సత్తెనపల్లి, తాడికొండ,తుళ్ళూరు తదితర మండలాల ప్రజలతో బంధుత్వాలు ఎక్కువగానే ఉన్నాయి. కాలగమనంలో ఈ రెండు ప్రాంతాల మధ్య సంబంధాలు తగ్గిపోయాయి. ఇందుకు ప్రధాన కారణం కృష్ణానదిలో నీళ్లు లేకపోవటం. వర్షాకాలంలో వరదలు వచ్చిన సమయంలో తప్పితే మిగతా కాలం అంతా నదిలో నీళ్లు ఉండటం లేదు. చెవిటికల్లు, కునికినపాడు వైపు ఇసుక మేటలు వేసింది. అమరావతి వైపు మాత్రం కొద్దిపాటి నీటి ప్రవాహం ఉంటున్నది. కంచికచర్ల నుంచి తీర గ్రామాలకు బీటీ రోడ్లు ఏర్పడటం, రవాణా వ్యవస్థ మెరుగుపరచటం, విద్య, వైద్యం, ఇతరత్రా విజయవాడ బాగా అభివృద్ధి చెందటంతో ఇక్కడి ప్రజలు గుంటూరు జిల్లాకు రాకపోకలు తగ్గించారు.ప్రస్తుతం బంధుత్వాల పరంగా మాత్రమే రాకపోకలు సాగుతున్నాయి. చెవిటికల్లు-అమరావతి మధ్య కృష్ణానదిపై వంతెన నిర్మించాల్సిందిగా ఇక్కడి ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. నవ్యాంధ్ర రాజధాని పుణ్యమా అంటూ గుంటూరు జిల్లాను కలుపుతూ పశ్చిమ కృష్ణాలో రెండు వంతెనలు కంచికచర్ల, నందిగామ ప్రాంతాల్లో నిర్మిస్తే ఈ ప్రాంతానికి రాజధాని బాగా దగ్గరవుతుంది.రెండు ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. కంచికచర్ల నుంచి 10 నిమిషాల్లో అమరావతి చేరవచ్చు. రాకపోకలు పెరుగుతాయి. దీంతో ఈ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంది.

**పురిఘెళ్ళ వెంకటేశ్వర్లు అభిప్రాయపడినట్లు**
**మన స్వప్నం అమరావతి: మన బంధం అమరావతి :**
**మన బాధ్యత అమరావతి : మన స్వేదం అమరావతి:**
**మన రక్తం అమరావతి : మన ప్రాణం అమరావతే!**
**అందుకోసం అందరు అమరావతికి సహాయ సహకారాలు అందించాల్సిన సమయం ఇదే! ఇదే!!.**

**- దాసరి ఆళ్వార స్వామి**
**అమరావతి నేడు-నాడు- రేపు**
**93938 18199**

# త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు

**పౌరసరఫరాల శాఖమంత్రి పరిటాల సునీత**

**రాజధాని ప్రతినిధి-వెలగపూడి :** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నయని పౌరసరఫరా శాఖమంత్రి పరిటలా సునీత చెప్పారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 35 అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తొలుత భావించిందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో ప్రస్తుతం ఒక్క క్యాంటిన్ మాత్రమే ప్రారంభించడం జరిగిందని, మరో రెండు క్యాంటిన్లు ఏర్పాటు చేయాల్సిఉందన్నారు. క్యాంటిన్ల ఏర్పాటు విషయమై ప్రభుత్వం సబ్ కమిటిని నియమించిందన్నారు. కమిటిలో తనతో పాటు మంత్రులు నారాయణ, పుల్లారావు తదితరులు ఉన్నట్లు చెప్పారు. కమిటి రీవ్యూ సమావేశం నిర్వహించిన అనంతరం ఒక నివేదికను సిద్ధంచేస్తామన్నారు. గతంలో సివిల్ సప్లై శాఖ అంటే ప్రజల్లో భయం ఉండేదని, ప్రస్తుతం గౌరవాభిమనాలు కలిగాయన్నారు. కమిషనర్ స్థాయి నుంచి కింది స్థాయి సిబ్బంది వరకూ కుటుంబ సభ్యులులాగ సమిష్టిగా కృషిచేయడం వల్ల ఇది సాధ్యపడిందన్నారు. తాత్కాలిక సచివాలయంలో ఇంకా కొద్దిపాటి పనులు పూర్తికావలసి ఉందని, త్వరలోనే పూర్తిస్థాయిలో ఇక్కడి నుంచే పౌరసరఫరాల శాఖకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతాయని ఆమె స్పష్టంచేశారు. నిన్న మొన్నటి వరకు కార్యాలయం హైదరాబాద్, విజయవాడలో ఉండటంవల్ల ప్రజలకు కొంత ఇబ్బంది కలిగిందని, వెలగపూడిలో కార్యాలయం ప్రారంభంతో ఇక్కట్లు తొలుగుతాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'మీఇంటికే- మీ రేషన్' కార్యక్రమం విజయవంతమైందన్నారు. రేషన్ పంపిణీలో ఈ పోస్ విధానంతో అవకతవకలకు అవకాశం లేదని అన్నారు.


సచివాలయంలో మాట్లాడుతున్న పౌరసరఫరాల శాఖమంత్రి పరిటాల సునీత

పార్టీలకతీతంగా అర్హులందరికి రేషన్ కార్డులు అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 60 వేల కొత్త రేషన్ కార్డుల కోసం వినతులు వచ్చాయన్నారు. అనంతరం మంత్రి వెలగపూడిలోని అన్నక్యాంటిను పరిశీలించారు. అక్కడి స్థానికులతో కలిసి మంత్రి భోజనం చేశారు. అన్నక్యాంటిన్‌లో ప్రారంభం నుంచి క్వాలిటితో కూడిన ఆహార పదార్థాలను అందిస్తున్నారని కితాబిచ్చారు. మంత్రి వెంట గుంటూరు, కృష్ణా జిల్లాల డిఎస్‌ఒలు చిట్టి బాబు, వి. రవికిరణ్ ఉన్నారు.

**పేదరికం లేని సమాజమే ధ్యేయం: రావెల**

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత లేని సమాజాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిలో అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి రావెల కిషోర్‌బాబు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలోని ఐదోబ్లాకు మొదటి అంతస్తులో తన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. ఎస్సీఎస్టీ ఉపప్రణాళిక నిధులను వెచ్చించి దళిత కుటుంబాలను సామాజికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లనున్నామని అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలనే ఉద్దేశంతో జగన్‌కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. లోకేష్ మంత్రి వర్గంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధికి తగిన ప్రోత్సాహం లభిస్తుందన్నారు. 50 లక్షల మంది సభ్యత్వంతో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధుల విడుదలపై మంత్రి తొలి సంతకం చేశారు.


అన్నక్యాంటిన్‌లో భోజనం చేస్తున్న మంత్రి పరిటాల సునీత

# బందర్ రోడ్డులోఅత్యాధునిక భవనం


ప్రికా అచ్చులతో నిర్మితమవుతున్న ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయం

➢ మొదటి పేజీ తరువాయి

జరిగిందన్నారు. 2017 మార్చి నాటికి భవనం పూర్తవుతుందని శేషుకుమార్ పేర్కొన్నారు.

**కేఎంవీ ఆధ్వర్యంలో నిర్మాణాలు**

కనకమేడల వరప్రసాద్ (కేవీఎం) సంస్థ ఆర్ అండ్ బీ కార్యాలయమే కాకుండా విజయవాడలోనే మరో మూడు నిర్మాణాలు చేపట్టిందని ప్రోజెక్టు జాయింట్ జనరల్ మేనేజర్ సత్య శ్రీనివాస్ తెలిపారు. ఎన్‌టీఆర్ వర్సిటీలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, స్కూల్ అండ్ అర్కిటెక్చర్ బిల్డింగ్,(రమేష్ ఆసుపత్రి ఎదుట) మరొకటి ఆటోనగర్‌లోని కో-ఆపరేటివ్ అపార్ట్‌మెంట్లు సంస్థ చేపట్టిందనీ,పాండిచ్చేరిలో విమానాశ్రయ నిర్మాణం తమ సంస్థదే అన్నారు. తమిళనాడు తంజావూరు, తిరునెల్‌వెలి ఇతర రాష్ట్రాల్లోనూ తమ సంస్థ నిర్మాణాలను రూపొందింస్తోందన్నారు. హైదరాబాద్, బెంగళూరుల్లో సంస్థ కార్పొరేట్ కార్యాలయాలు ఉన్నాయన్నారు.

**ప్రికాస్టింగ్ మెటీరియల్స్**

పర్యావరణానికి అనుగుణంగా, నాణ్యతతోకూడిన నిర్మాణాలు మా సంస్థ లక్ష్యం అని ప్రికా ప్రాజెక్టు మేనేజర్ వేణు తెలిపారు. అచ్చువేసిన మెట్లు, పిల్లర్స్, స్లాబులు ఈ సంస్థ రూపొందిస్తోంది. ఈ డిజైన్, డ్రాయింగ్‌లను ఐఐటీ చెన్నై సంస్థ సర్టిఫై చేస్తుందన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐసీఐసీ బ్యాంకు, నాట్కో ఫార్మా హాస్టల్ క్యాంటీన్, హైదరాబాద్, భువనేశ్వర్, ఇన్ఫోసిస్ కార్యాలయాలకు బహుళ అంతస్థుల కార్ పార్కింగ్‌లను నిర్మిస్తున్నామన్నారు. సినీ పరిశ్రమలోని ప్రముఖులకు ఆధునిక భవనాల నిర్మాణంలో పాలు పంచుకున్నామని వేణు వివరించారు.

# బ్లాక్‌మెయిలింగ్‌కు భయపడను

➢ మొదటి పేజీ తరువాయి

ప్రారంభించి రికార్డు సమయంలో పూర్తి చేశామని వివరించారు. మరో 20 రోజుల్లో అంతర్గత పనులను పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 110 పురపాలక సంఘాలను అక్టోబరు 2 నాటికి బహిరంగ మలవిసర్జన రహిత ప్రదేశాలుగా ప్రకటిస్తామని, 2019 నాటికి అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన లేకుండా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని వివరించారు. రిజర్వు బ్యాంకు విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. రూ.వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి దేశంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని, దేశం మొత్తానికి వచ్చిన పెట్టు బడుల్లో 15.8 శాతం పెట్టుబడులు మన రాష్ట్రం సాధించిందని తెలిపారు.

**ప్రాజెక్టులపై ప్రణాళిక...**

జిల్లాలో ఏ ప్రాజెక్టు నిర్మించాలి? నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలన్ని విషయమై త్వరలోనే స్పష్టమైన ప్రణాళిక విడుదల చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. సోమవారం జల వనరులశాఖ ఇంజినీర్లతో సమావేశమై ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాలో 400 టీఎంసీల నీటిని నిల్వచేసే అవకాశం ఉందని, ఈనెల 21న ఢిల్లీలో జల వనరుల పంపకంపై జరిగే సమావేశానికి హాజరవుతానని,రాష్ట్ర హక్కులపై ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఎంతటివారైనా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మకాయల చిన్నరాజప్ప, యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడు,సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ పాల్గొన్నారు.

## అక్టోబర్ నుంచి సచివాలయానికి సీఎం...

**పురపాలకశాఖ మంత్రి నారాయణ**

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి, విజయవాడ :**తాత్కాలిక సచివాలయం నుంచి పూర్తిస్థాయి పాలన రెండు,మూడు రోజుల్లో మొదలవుతుందని, అక్టోబర్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడ సెక్రటేరియట్ నుంచి పాలన సాగిస్తారని పురపాలకశాఖ మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.మంత్రులందరూ సచివాలయానికి వస్తారన్నారు.మొత్తం 48 ఎకరాల్లో 22 ఎకరాల్లో మాత్రమే భవనాలు నిర్మించామని, మిగిలిన ప్రాంతమంతా గ్రీనరీగా మార్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు.ఈ పనులకు సీఆర్‌డిఏ కన్సల్టెంట్లను పురమాయించామన్నారు.అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రత్యేక ప్లాను రూపొందించిందని,గతంలో ఎక్కడాలేని విధంగా తాత్కాలిక సచివాలయం పూర్తి పచ్చదనంతో ఉంటుందని చెప్పారు.

# సమస్యలు అధిగమిస్తే సూపర్ ఫాస్ట్ నిర్మాణం


అన్‌లోడింగ్ లారీతో ట్రాఫిక్ జాం

➢ మొదటి పేజీ తరువాయి


ఇరుగ్గా ఉన్న ఆర్టీవో ఆఫీసు రోడ్డు

కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు చిన్నది కావడంతో చీటికి మాటికీ ట్రాఫిక్ సమస్య ఎదురవుతూ, సరకు దిగుమతిలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం కష్టతరం అవుతోంది. ఇప్పటికే నాలుగు చక్రాల వాహనాలు రిజిస్ట్రేషన్‌ను గన్నవరం ఎయిర్‌పోర్టు ఎదురుగా ఉన్న కార్యాలయం లోనికి తరలించారు. ద్విచక్రవాహనాలను కూడా వేరే చోటికి మార్చితే, క్రేన్ల వినియోగాన్ని పెంచి వేగంగా నిర్మాణాలు జరుపుకోవచ్చు. ఇప్పటికి ఆర్టీవో రికార్డురూములను మాత్రమే తొలగించారు. పూర్తి కార్యాలయాన్ని తాత్కాలికంగా వేరే చోటకు తరలిస్తే నిర్మాణాలు పూర్తవడానికి అతితక్కువ సమయంలో పూర్తవుతాయని రాజధాని వార్తల పరిశీలనలో తెలిసింది. ఆర్అండ్‌బీ పాత భవనాన్ని కూల్చితే మెటీరియల్ వాహనాలు నిర్మాణ ప్రాంతంలోకి రావడానికి వీలుగా ఉంటుంది. ఆర్ అండ్‌బీ, ఆర్టీవో శాఖలను ఒకే మంత్రి నిర్వహించడంతో ఆర్టీవో కార్యాలయం కూడా నూతన భవనంలోనే నెలకొల్పే అవకాశం ఎక్కువ. నూతన భవన నిర్మాణాల్లో ప్రజలు, ఇతర శాఖలుతమ సహాయ సహకారాలు అందిస్తే నవ్యాంధ్రరూపకల్పన యుద్ధప్రాతిపదికను జరుగుతుందని రాజధాని వార్తలు సూచిస్తోంది.


రాత్రివేళ కనువిందు చేస్తున్న ప్రకాశం బ్యారేజ్ అందాలు

# గాన గాంధర్వికి నిండిన నూరేళ్లు

ఆమె



భారతీయ సంగీత ప్రపంచాన్ని గాన గాంధర్వ సుబ్బులక్ష్మికి ముందు, ఆ తరువాత ఖండ ఖండాలుగా విస్తరించిన వారెందరో వున్నారు. పండిట్‌రవిశంకర్,విలాయత్ ఖాన్, అల్లారఖా, అంజాద్ అలీఖాన్, హరిప్రసాద్ చౌరసియా, రవికుమార్ శర్మ, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, డి.కె.పట్టమ్మాళ్, ఎం.ఎల్ వసంత కుమార్ వంటి దిగ్గజాలుఉన్నారు. భారతీయ సంగీత శిఖరాన్ని ఎంసెస్ సుబ్బులక్ష్మి విశ్వ విఖ్యాతంగా చాటి చెప్పారు. ఆమెకు ఈ సెప్టెంబర్ 16కు నూరేళ్లు నిండుతాయి.

**ఆలాపనలో...**

సుబ్బులక్ష్మి పాడుతుంటే ఆమె వదనంలోని ప్రశాంతత, ప్రసన్నత లాస్యం చేస్తుంటాయి. రాగాలాపన,కీర్తన,నెరవు, స్వరకల్పన ఏదైనా సరే అవి నాద సౌందర్యంతో నిండి ఉంటాయి. కర్ణాటక సంగీతంలో తలమానికమైన 'పల్లవి'ని పాడటంలో తల్లి ఆమెకు ప్రత్యేక శిక్షణనిప్పించారు. పల్లవిపాడటమంటే నిర్దిష్టమైన లయ జ్ఞానం, ధారణ శక్తి, గణిత శాస్త్ర సూక్ష్మాలు కలిగి ఉండాలి. ఇవన్నీ ఆమెలో ఉండటం వల్లనే సాధ్యమైంది. సుబ్బులక్ష్మి, ఇతర సంగీత విద్వాంసుల కచేరీల ధ్వని స్వభావాన్ని పరిగణించగా, ఎంఎస్ విషయంలోనే ఆరంభశ్లోకం 'గణేశ స్తుతి'నుంచి చివరి మంగళం 'పవమాన సుతుడు ఒట్టు' వరకు మూడు గంటలసేపు భారతీయ సంగీతానికి ఆయువుపట్టు శృతి చెదరకపోవడం గమనార్హం.

**రాగాల పల్లకిలో...**

మధురైలోని దేవదాసీ సంగీత కుటుంబంలో 1916 సెప్టెంబర్ 16న జన్మించిన సుబ్బులక్ష్మి అసలు పేరు కుంజమ్మ. అమ్మమ్మ అక్కమ్మాళ్ వయోలిన్ వాద్యకారులు. తల్లి షణ్ముకవడివేర్ వీణా వాదన, నేపథ్యంలో ఇంట్లో జరిగి సంగీత చర్చలు ఆమెను కళా ప్రపంచంలోకి నడిపించాయి. ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస్ అయ్యర్ వంటి దిగ్గజాల వద్ద శిక్షణపొందిన ఎం.ఎస్ తన 12వ ఏట పల్లవితోకలిసి వేదికనెక్కి పాడినపుడు కర్ణాటక సంగీతాకాశంలో మరొక మిణుకుతార వెలసినట్లయింది.

**స్వర మధురిమతో...**

మద్రాస్ మ్యూజిక్ అకాడమీ వేదికపై 1932లో ఒకనాడు ప్రఖ్యాత అరియక్కుడి రామానుజ అయ్యర్ కచేరీ చేయవలసిఉంది. కానీ అనుకోని కారణాల వల్ల హాజరుకాలేని కారణంగా అప్పటికి పదహారేళ్ల వయసున్న ఎం.ఎస్‌ను చూసి ఈ అమ్మాయి ఏం పాడుతుందని నిరుత్సాహపడ్డారు. కానీ ఎం.ఎస్ వేదికనెక్కి కచేరీకి సిద్ధమై తన స్వరంతో కోమల గంధర్వ గాన సౌరభాన్ని రవళించింది. ఎదురుగా ప్రసిద్ధ శివయ్యర్ బెంబైవైద్యనాథ బాగవతారు ఆశీనులై ఉన్నారు. నిర్భయంగా ఆమె తన కచేరీని ముగించడంతో సభ రసానందడోలికలో మునిగింది. చిన్న వయసులో మ్యూజిక్ అకాడమీ వేదికపై పాడే అవకాశం రావడం, పాడి అందరి ప్రశంసలు అందుకున్నవారు అరుదు. నీ కంఠంలో వీణా తంత్రులు మ్రోగుతున్నాయి అని హాజరైన వారు ఆశీర్వదించారు.

ఏడు దశాబ్దాలపాటు తన అద్భుత గాన కౌశలంతో కర్ణాటక సంగీతాన్ని ఓలలాడించిన సుబ్బులక్ష్మి భారతీయ శాస్త్రీయం సంగీత ప్రపంచంలో ఓ సువర్ణాధ్యాయంగా చెప్పుకోవచ్చు.

**అవార్డులు..**

ఏడు దశాబ్దాల కాలంలో తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ వంటి పది భాషల్లో సుబ్లుక్ష్మి చేసని కచేరీల సంఖ్య రెండు వేల పై చిలుకే ఉంటుంది. వీటి ద్వారా సేకరించింది కోట్లలో ఉంటుంది. కానీ ప్రజాసంక్షేమంకోసం విరాళాలకు వినియోగాం చారామె. అమె అందుకున్న పురస్కారాలు అసంఖ్యాకం. 1940లో పద్మవిభూషన్,1954లో కేంద్ర సంగీత నాటకఅకాడమి, 1967లో రాష్ట్రపతి పతకాన్ని,1967లో రవీంద్రభారతి విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఎస్‌వి వర్శిటీ గౌరవ డాక్టరేట్, రామన్ మెగసెస్ అవార్డు, 1974ఫెలోషిప్ అవార్డు, పద్మభూషణ్, ఏన్నో అవార్డులు అందుకున్నారు.

### గాంధీ,నెహ్రూ మెప్పుకోలు

**1947లో గాంధీజీ** నుండి సదాశివంకు ఓ కబురు వచ్చింద. ఎమ్మెస్ నోట 'హరితుమ్ హరో'పాటను వినాలని ఉందని, ఆ పాట ఆమెకు రాదని తిరుగు సమాచారం పంపగా, గాంధీజీ 'ఈ పాట ఎమ్మెస్ నోట మాల్లో చదివినా చాలు అమె పాలని' కబురు పంపారు. ఆయన కోరిక మేరకు పాడి ప్రత్యేకంగా రికార్డు చేసి పంపారు. 1947, అక్టోబర్ 2 న ఆలా ఆ పాట గాంధీజీకి జన్మదిన కానుకైంది. ఆమె నంటించిన 'మీరా' చిత్రం చూసిన సరోజినీ 'నైటింగేల్' బిరుదును ఆమెకు ఇచ్చేశానన్నారు. ఉస్తాద్ బడే ఆలీఖాన్ ఎంఎస్ గానం విని బేటీ ఖూబ్ ఖావో భూబ్ గావో' అని అభినందించారు.

## 4 నుంచి అంతరిక్ష వారోత్సవాలు

**మూడు రాష్ట్రాల్లో**

**సామాన్యుల చెంతకు అంతరిక్ష పరిజ్ఞానం**

**రాజధాని - శ్రీహరికోట :** అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుల చెంతకు తీసుకెళ్లేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తోంది. దీనికి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) వేదికగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 17 చోట్ల ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం గ్రూప్ డైరెక్టర్ పి. విజయసారథి డైరెక్టర్‌గా, షార్ అసోసియేట్ డైరెక్టర్ పి. వెంకట్రామన్ చైర్మన్‌గా, 10 మంది సీనియర్ శాస్త్రవేత్తలు సభ్యులుగా నిర్వాహక కమిటీని షార్ డైరెక్టర్ పి. కున్హికృష్ణన్ ఏర్పాటు చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఏపీ, తెలంగాణల్లోని అన్ని జిల్లాల్లో 2015-16 విద్యాసంవత్సరంలో పదో తగరతి జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణులైన వారికి నిర్వహించి జీఎస్ఎల్‌వీ అవార్డులు ఇవ్వనున్నారు. విజయవాడ, గుంటూరు సదస్సులకు సంబంధించి ఆర్గనైజర్ రమేశ్‌బాబు (ఫోన్: 94901 43189), షార్, సూళ్లూరుపేట సదస్సులకు సంబంధించిన వి.వరప్రసాద్ (91601 68132)లను సంప్రదించవచ్చు.

## అక్టోబర్ 2న ఏపీబీసీ లాయర్ల కార్యవర్గ ప్రమాణస్వీకారం

**బీసీ లాయర్ల రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు కృష్ణ**

**పట్నంబజారు :** తిరుపతిలో అక్టోబర్ 2వ తేదీ ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు కృష్ణ పేర్కొన్నారు. బ్రాడీపేటలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల10వ తేదీ విశాఖపట్నంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరిగిందన్నారు. గౌరవాధ్యక్షుడిగా దుళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా పంపన రాజశేఖర్ (విజయవాడ), ప్రధాన కార్యదర్శులుగా పోకల వెంకటేశ్వర్లు (గుంటూరు), టి.వేణుగోపాల్ (తిరుపతి), కార్యదర్శులుగా ఎల్.రఘునాథ్, ఎం.రాజా రావుతో పాటు మరో 37 మందితో కూడిన కార్యవర్గం ఎన్నికైనట్లు వివరించారు. అసోసియేషన్ ఏ రాజకీయ పార్టీకి కానీ, ఏ సంఘానికి కానీ అనుబంధ సంస్థ కాదని చెప్పారు. కేవలం న్యాయవాదుల సమస్యలు, జూనియర్‌లకు శిక్షణ కార్యక్రమాలు తదితర అజెండాతో 13 జిల్లాలోని బీసీ న్యాయవాదులతో కలిసి అసోసియేషన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

# ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

- రాష్ట్రంలో 11 విద్యాసంస్థల ఏర్పాటు...
- తిరుపతి ఐఐటీ కళాశాలలో మంత్రి జవదేకర్...



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ఏపీ రాష్ట్రాభివృద్ధికి బీజేపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో రూ.2500 కోట్లను ఇప్పటికే చెల్లించామని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పారు. సినీనటుడు పవన్ కల్యాణ్ ప్యాకేజీ నిధులను పాచిపోయిన లడ్డూలతో పోల్చడం సరికాదు అని తెలిపారు. రాష్ట్రంలో 11 జాతీయ స్థాయి విద్యాసంస్థలను ఏర్పాటు చేశాం అని చెప్పారు. తిరుపతి- రేణిగుంట మార్గంలో ఐఐటీ కళాశాలను కేంద్రమంత్రి సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో ఏ రాష్ట్రానికి కేటాయించని విధంగా కేంద్రం నిధులను కేటాయించింది అని అన్నారు. ఇందుకు అనేక రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతున్నాయని, తమ ప్రభుత్వం ఏపీలో రెవెన్యూ లోటు పూడ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. యూపీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని రెండుగా విభజించిందని, ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం ప్రత్యేక హెూదా విషయంలో చట్టంలో పొందుపర్చలేదని పేర్కొన్నారు. హెూదా కోసం అనేక ఉద్యమాలు జరిగాయని, ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి న్యాయం చేసేందుకు అనేక చర్యలు చేపట్టినట్టు చెప్పారు.14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హెూదా ఇచ్చే పరిస్థితి లేదని తేల్చడం వలనే మెరుగైన ప్యాకేజీని కేటాయిస్తున్నాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌ను కోల్పోవడం వల్ల, దీన్ని పూడ్చేందుకు పోలవరాన్ని కేంద్రమే నిర్మిస్తుందన్నారు. కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనని విమర్శించడం తగదు అని సూచించారు.రాష్ట్రంలో గిరిజన, పెట్రోలియం యూనివర్శిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయిడానికి చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. ఈ కార్యాక్రమంలో మద్రాసు ఐఐటీ డైరెక్టర్ భాస్కర్ రామమూర్తి, ఫార్మర్ ఇన్‌ఛార్జ్ ఐఐటీ తిరుపతి ప్రొ. కె.ఎన్. సత్యనారాయణ, ఐసర్ డైరెక్టర్ ప్రొ. రావ్, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ భాస్కర్, మహిళా యూనివర్శిటీ వీసీ దుర్గాభవాని, రిజిస్ట్రార్ విజయలక్ష్మీ, ప్రొ.కృష్ణయ్య, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాసులు, గుండాల గోపీనాథ్ పాల్గొన్నారు.

# అక్టోబరు 1 నుంచి గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

**రాజధాని ప్రతినిధి - రాజమహేంద్రవరం :** ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారలుకు రుణాల గురించి పూర్తి సమాచారం అందించేందుకు అక్టోబరు 1 నుంచి గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు పాలకవర్గ ఛైర్మన్ చల్లా శంకరరావు వెల్లవించారు. స్థానిక తిలక్‌రోడ్ బ్రాంచ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాలకవర్గ సభ్యులతో కలిసి మాట్లాడుతూ ఈ ఏడాది బ్యాంక్ రూ.16 కోట్ల 85 లక్షల లాభాన్ని ఆర్జించిందని దానిలో ఖర్చులు, సిబ్బంది జీతభత్యాలు పోగా రూ.8 కోట్ల 41 లక్షలు నికరలాభంగా తేలిందన్నారు. దానిలో ఎ-తరగతి సభ్యులైన బ్యాంక్ షేర్ హోల్డర్లకు రూ.2 కోట్ల 12 లక్షల మేరకు డివిడెండ్‌ను పంపిణీ చేశామన్నారు. బ్యాంక్ మహాజన సభకు 33 వేల మంది సభ్యులు హాజరయ్యారని సంతోషం వ్యక్తం చేశారు. రూ.5 లక్షల లోపు రుణం తీసుకుంటే వాయిదాలను చెల్లిం చేందుకు గతంలో 60 నెలలు ఎండేదని ఇప్పుడు 84 నెలలకు పెంచామన్నారు. రూ 5 లక్షలు దాటితే 84 నెలల నుంచి 120 నెలల్లో వాయిదాల రూపంలో అప్పును చెల్లించే వెసులుబాబు ఇచ్చామన్నారు. రిజర్వ్‌బ్యాంక్ నుంచి ఆరు కొత్త బ్రాంచీలు ఏర్పాటుకు అనుమతి వచ్చిందని అయితే వచ్చే ఏడాది మార్చిలోగా విశాఖపట్నం సీతమ్మధార, రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు, దానవాయిపేట, పశ్చిమ గోదావరి జిల్లా తణుకు బ్రాంచీలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. బ్యాంకును అప్రదిష్ట పాలు చేయడానికి, బురద చల్లడానికి ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమను ఏమీ చేయలేరని తాము బ్యాంకు అభివృద్ధి కోసం అమర్నిశలు పాటుపడటంతో పాటు అంకితభావంతో కృషి చేస్తున్నామని, అందుచేతనే కోట్లాది రూపాయలు డిపాజిట్లు వచ్చేయన్నారు. తసమావేశంలో ఉపాధ్యక్షుడు అయ్యల గోపి, డైరెక్టర్లు యెనుముల రంగారావు, నందూరి వెంకట రమణ, నందం కుమార్ రాజా పిల్లిశ్యామ్ కుమార్, సూరంపూడి శ్రీహరి, ముళ్ల మాధవరావు, బివివి సత్యనారాయణ మూర్తి, సింగంపల్లి వెంకట రామకృష్ణ, కో ఆప్ డైరెక్టర్ జిఎస్ఎస్ మురళీమోహన్, బ్యాంకు కార్యదర్శి సుధాకరరావు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుంచి జాషువా జయంత్యుత్సవాలు

- జాషువా కళాపీఠం అధ్యక్షుడు
- డొక్కా మాణిక్యవరప్రసాద్



**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** ' వంద గొంతులు ఒక్కటై' జాషువా పద్యానికి పట్టా బిషేకం' పేరుతో జాషువా 121వ జయంతి వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు మాజీ మంత్రి, మహాకవి జాషువా కళాపీఠం అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు. అరండల్‌పేట మెయిన్‌రోడ్డులోని చెప్పులు కుట్టే చింతపల్లి వసంతరావు వద్దకు వెళ్లి వరోత్సవాల పోస్టర్‌ను అతనితో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జాషువా చెప్పులు కుట్టే వారిపై రాసిన పద్యానికి స్ఫూర్తిగా పోస్టర్ ఆవిష్కరణ చేశామన్నారు. ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు నగరంలోని పలు వేదికలపై వారోత్సవాలు నిర్వహిస్తామని వివరించారు. 22వ తేదీ ఉదయం కన్నావారి తోటలోని జాషువా విగ్రహం వద్ద నుంచి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు రచయితలు, కవులు డప్పు కళాకారులతో ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జాషువాపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. 24వ తేదీ పోలీస్ కల్యాణ మండపంలో వంద మంది కవుల గొంతులు ఒక్కటై జాషువా కోసం కార్యక్రమంలో మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య పాల్గొంటారని, ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు సన్మానం జరుగుతుందని చెప్పారు. వారోత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ, డాక్టర్ బూసురుపల్లి వెంకటేశ్వర్లు, నూతక్కి దశరద, ఆచార్య డాక్టర్ చల్లపల్లి స్వరూపా రాణి,దళిత సంఘ నాయకులు బత్తుల వీరాస్వామి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎంబీబీఎస్ ఫీజులు భారీగా పెంపు..

- కన్వీనర్ కోటాకు యాథాతథం
- మైనార్టీయేతర కాలేజీల్లో బీ-కేటగిరి రూ.9లక్షల నుంచి రూ.11 లక్షలు
- మైనార్టీ కాలేజీల్లో రూ.9లక్షల నుంచి రూ.14లక్షలు
- సీ-కేటగిరికి గరిష్టంగా బీ-కేటగిరి ఫీజు పెంపు
- బీడీఎస్ కోర్సులకు పాత ఫీజులే ఖరారు
- ఉత్తర్వులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం



**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల వార్షిక ట్యూషన్ ఫీజులను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. మైనార్టీ, మైనార్టీయేతర కాలేజీల్లో ఎంబీబీఎస్ కోర్సుల ఫీజులను భారీగా పెంచింది. బీడీఎస్ కోర్సు ఫీజులను యథాతథంగా నిర్ణయించింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులకు సంబంధించిన 2016-2017 విద్యా సంవత్సరం నుంచి పెంచిన ఫీజులు అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల చదివే విద్యార్థులకు ఈ ఫీజులు నాలుగు ఏళ్ల పాటు వర్తిస్తాయని తెలిపింది. 2016లో ప్రవేశం పొందే మెడికల్ విద్యార్థికి కోర్సు పూర్తయ్యే వరకు ఏటా ఈ ఫీజు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఏటా ప్రవేశం పొందే సమయంలోనే ఆ ఏడాది ఫీజును విద్యార్థులు చెల్లించాలని కోరింది. విద్యార్థుల నుంచి ఏటా వార్షిక ఫీజులను వసూలు చేయాలని కాలేజీ యాజమాన్యాలను ఆదేశించింది. కాలేజీ యాజమాన్యాలు విద్యార్థి చదువుతున్న ఏడాదికి సంబంధించిన ఫీజును బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ ఉత్తర్వులు విడుదల చేశారు. మైనార్టీ, మైనార్టీయేతర కాలేజీల్లో ఉండే కన్వీనర్ కోటా సీట్లకు సంబంధించిన ఫీజు యథాతథంగా ప్రకటించారు. మైనార్టీయేతర కాలేజీల్లో ఎంబీబీఎస్ కోర్సుకు సంబంధించి ఏ-కేటగిరి ఫీజు రూ.60వేలు ఉంటుందని తెలిపారు. ఎంబీబీఎస్ కోర్సు బీ-కేటగిరి ఫీజును రూ.9లక్షల నుంచి 11లక్షలకు పెంచింది. సీ- కేటగిరి ఫీజును రూ.11లక్షల నుంచి గరిష్టంగా బీ-కేటగిరి ఫీజును రెట్టింపు (రూ.22లక్షల వరకు) చేసుకోవచ్చు అని వెల్లడించారు. మైనార్టీయేతర కాలేజీల్లో బీడీఎస్ కోర్సు ఏ-కేటగిరి ఫీజు రూ. 45వేలు, బీ-కేటగిరికి సంబంధించి ఫీజు రూ.4లక్షలు, సీ-కేట గిరికి సంబంధించి ఫీజు రూ.5లక్షలను యథా తథంగా ఉంటుందని ప్రకటించారు. మైనార్టీ కాలేజీల్లో ఎంబీబీఎస్ కోర్సు ఏ-కేటగిరి ఫీజు రూ.60వేలు యథాతథంగా ఉందని తెలిపారు. ఎంబీబీఎస్ కోర్సు బీ-కేటగిరి ఫీజు రూ.9లక్షల నుంచి రూ.14లక్షలకు పెంచుతున్నట్టు పేర్కొన్నారు. ఎంబీబీఎస్ కోర్సు సీ-కేటగిరి ఫీజు రూ.2.70లక్షల నుంచి గరిష్టంగా బీ-కేటగిరి ఫీజును రెట్టింపు(రూ.28లక్షల వరకు) పెంచుకోవచ్చు అని వెల్లడించారు. మైనార్టీ కాలేజీల్లో బీడీఎస్ కోర్సు ఏ-కేటగిరి ఫీజు రూ.45 వేలు, బీ-కేటగిరి ఫీజు రూ. 2.70లక్షలు, సీ-కేటగిరి ఫీజు రూ.2.70లక్షలు యథాతథంగా ఉంటుందని నిర్ణయించామని తెలిపారు.

## జనరల్ స్టోర్స్

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| ఎపి.ఎస్.ఆర్. | తుళ్ళూరు | పురపాటి శ్రీనివాసరావు | 94411 28030 |
| ఖాజా ఖాదార్ | రాయపూడి | షేక్ జానీ | 9948450761 |
| తేజశ్వి | మందడం | నన్నపనేని నరేష్ | 9063631234 |
| దాదా | రాయపూడి | కౌసర్ | 99890 35143 |

## రియల్ ఎస్టేట్

| | | | |
|---|---|---|---|
| శ్రీ సాయిరామ్ | తుళ్ళూరు | పి. పోతురాజు | 9985853188 |
| వంశీకృష్ణ | పెదపరిమి | ఎ.రాము | 9848551688 |
| క్యాపిటల్ | తుళ్ళూరు | వి.వీరాంజనేయులు | 9346229631 |
| నాగార్జున | రాయపూడి | చెరుకూరి బాబి | 7287098458 |
| రియల్‌టర్స్ | రాయపూడి | ఎండి ఆదామ్ | 9441754056 |

## సెలూన్ షాప్

| | | | |
|---|---|---|---|
| స్టైల్ ఫర్ మెన్ | తుళ్ళూరు | ఎస్.ఎమ్.జాని | 9440307123 |
| వెస్ట్రన్‌లుక్ | పెనుమాక | గోపి | 9908183377 |

## రెస్టారెంట్స్

| | | | |
|---|---|---|---|
| గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| బిర్యానిస్ | విజయవాడ | ------ | 7032202222 |
| శ్రీ విజయ గణపతి బ్రాహ్మణ | విజయవాడ | కె.లక్ష్మి,గణపతి | 9948462515 |
| అతిథి | వెలగపూడి | సందీప్ | 9441 228460 |
| చినస్వామి రాజధాని | సచివాలయం ప్రాంతం | | 9963441052 |

## జ్యూయలర్స్

| | | | |
|---|---|---|---|
| లలిత | తుళ్ళూరు | నాలమాలు మధు | 7905505854 |
| రాజా | తుళ్ళూరు | ప్రభురాజా | 9581500500 |

## షాప్స్

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| రాయల్ ఫర్నిషింగ్స్ | తుళ్ళూరు | కె. సుబ్బారావ | 9492485385 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| సి .ఓ వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | వెంకట పున్నారావు | 08645-244484 |
| ఓ.కె.టైలర్స్ | తుళ్ళూరు | వెంకటేశ్వరరావు | |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| శైవక్షేత్రము | తాళ్ళాయపాలెం | శివస్వామిజీ | 08863297856 |
| ఉంగరాల హున్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాల . ఖాజ | 9441275466 |
| లాస్య డిజిటల్ స్టూడియో | రాయపూడి | రవికుమార్ | 9491647400 |

## ట్రేడర్స్

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 9908073516 |

## ఎలక్ట్రికల్ వర్క్

| | | | |
|---|---|---|---|
| ఫయాజ్ | రాయపూడి | షేక్. కలాం | 9440521023 |
| న్యూస్టార్ | రాయపూడి | షేక్. ఖాజా | 9553741230 |
| స్టార్ | విజయవాడ | ఎస్.కె.షరీఫ్ | 97038 14862 |
| గ్రీన్ అండ్ కూల్ | తుళ్ళూరు | ఎస్. జాని | 96031 06678 |

## గుంటూరు రూరల్ పోలీసు జిల్లాకు 26 అవుట్‌సోర్సింగ్ పోస్టులు

**రాజదాని ప్రతినిధి ,( గుంటూరు) :** గుంటూరు రూరల్ పోలీసు జిల్లాకు 26 అవుట్ సోర్సింగ్ పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ నం 680ను విడుదల చేసింది. రూరల్ జిల్లాలో 24 ఎల్‌జీఎస్ పోస్టులు (బార్బర్-5,ధోబి-10, వంటవాళు -9) తోపాటు ఒక ప్రోగ్రామర్, ఒక లీగల్ అడ్వైజర్ పోస్టులను మంజూరు చేశారు.

## క్లీన్ సిక్కిం

**గాంగ్‌టక్ :** దేశంలో అన్నిరాష్ట్రాల కంటే సిక్కిం స్వచ్ఛంగా ఉందని కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖ తెలిపింది. దేశంలో పరిశుభ్రంగా ఉన్నటాప్ 10 జిల్లాలో ఆ రాష్ట్రంలోని 4 జిల్లాలు ఉన్నాయి. 'స్వచ్ఛ సుర్వేక్షణ్ గ్రామీణ్ 2016' నివేదిక ప్రకారం మరుగుదొడ్ల ఉపయోగించడంలో రాష్ట్రం నూటికి నూరు పాయింట్లు సాధించిందని సిక్కిం ప్రభుత్వం తెలిపింది. పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ గ్రామసభలకు నిర్వహణకు రాష్ట్రం ప్రాధాన్యతనిచ్చిందని ముఖ్యమంత్రి పవన్ చమ్లాంగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయితీ రాజ్ సంస్థ సభ్యులు తప్పనిసరిగా వారి ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి, పంచాయతీ రాజ్ చట్టాన్నా సవరించామన్నారు. దీనిని అమలు చేయని వారి ఎన్నికల నామినేషన్లను తిరస్కరించామన్నారు. ఉత్తర సిక్కిం 96,4. దక్షిణ 93.7, తూర్పు 93, పడమర సిక్కింలలో 90.7 పాయింట్లు సాధించుకున్నాయి. దేశవ్యాప్తంగా 53 పరిశుభ్ర జిల్లాల్లో 22 జిల్లాలు ప్రత్యేక హోదా సాధించుకున్నాయి. దేశవ్యాప్తంగా 53 పరిశుభ్ర జిల్లాల్లో 22 జిల్లాలు ప్రత్యేక హోదా పొందిన ఈశాన్య రాష్ట్రాలేనన్నారు. సిక్కింలోని అన్ని కుటుంబాలకు (6,10,577) మరుగుదొడ్డి సౌకర్యం ఉందన్నారు. దీంతో పరిశుభ్రత పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## మిషన్ భగీరథకు బ్యాంకులు రుణాలు....

**అనుమతినిస్తు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ...**

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్‌కు బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు ఆర్థిక సహకారం అందించడం ద్వారా ప్రభుత్వ కృషిలో భాగస్వాములు కావాలని ఉద్దేశంతో ఆంధ్రాబ్యాంక్ నేతృత్వంలో 7 వాణిజ్య బ్యాంకులు కన్సార్టియంగా ఏర్పడిన మిషన్ భగీరథకు రూ.731 కోట్లు రుణంగా ఇవ్వడానికి అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వంతో ఆయా బ్యాంకులు ఒప్పందం చేసుకున్నాయి. ఆ ఒప్పందం ప్రకారం ఆంధ్రాబ్యాంకు నుంచిరూ.1300 కోట్లు, విజయ బ్యాంకు నుంచి రూ. 632 కోట్లు రుణంగా తీసుకునేందుకు మిషన్ భగీరథ కార్పొరేషన్‌కు అనుమతినిస్తు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సోమవారం ఉత్వర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి సెగ్‌మెంట్లకు త్రాగునీరు అందించే ప్రాజెక్టు పనులకు ఆంధ్రాబ్యాంకు ఇచ్చే రూ. 1300 కోట్ల రుణాన్ని వినియోగిస్తారు. విజయ బ్యాంకు ఇచ్చే రూ.632 కోట్లు ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గాలకు త్రాగునీరు అందించే సెగ్‌మెంట్‌కు వినియోగిస్తారు.

## మందుబాబులం... మేము మందుబాబులం



**రాజధాని ప్రతినిధి -తుళ్ళూరు :** రాజధానిలో మందు బాబుల వీరంగం నిత్య కృత్యమైంది. రాజధాని నిర్మాణ నేపథ్యంలో ఆదాయాలు పెరగడంతో పీకల దాకా తాగి రోడ్లపై మత్తులో జోగుతున్నారు. మద్యం పూటుగా తాగి ఒళ్ళు తెలియని స్థితిలో ప్రజల జీవనానికి ఆటంకం కలిగేలా ఇబ్బందులు కల్గిస్తున్నారు.

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు సెప్టెంబరు 18 - 24

**మేషరాశి :** 07సం॥ నుండి 13 సం॥ వయస్సు వారికి హస్తకళా సంగీతం సాహిత్యం అభిలాష అదృష్టం లాటరీ యోగం వివాహాది శుభకార్యాలు జరుగుతాయి.సర్వసుఖసౌఖ్యాలు పొందుతారు. నిదానంగా కావలసినంత వరకు ఆర్థిక పరిస్థితులు సమకూరుతాయి.సంతానం వల్ల అదృష్టం అంతర్గత: వివాహాది శుభకార్యాలు ప్రేమకలాపాలు ఉండవచ్చు. స్త్రీల వల్ల లాభం అంతర్గత: ఆత్మ సంతృప్తి లభించుట సర్వకార్య జయం కలుగును.

**వృషభరాశి:** 13 సం॥ నుండి 20సం॥ వయస్సు వారికి జీవితం కుటుంబవృద్ధికి కష్టపడును. కావలసినంత వరకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించును వృత్తి వ్యాపారాదులందు మిశ్రమ ఫలితాలు స్త్రీలు/భార్యవల్ల దినదినాభివృద్ధి సమకూరుతుంది. భార్య భర్తలలో ఒక్కరికి ఆరోగ్య సమస్యలు శారీరక మానసిక బలహీనతలు ఉండవచ్చు.నవగ్రహ దోష నివారణ చేయుట మంచిది.

**మిథునరాశి :** 20 సం॥ నుండి 26 సం॥ వయస్సు వారికి జీవన పోరాటం ముందు భవిష్యత్ అర్థం అయిపోవుట అందువల్ల సర్వసుఖాలు అనంద జీవితం గృహ అలంకరణ వస్తువులు అమర్చుకొనుట సంతానం వల్ల దినదినాభివృద్ధి తండ్రి చేయు కర్మ, క్రియలందు ఆటంకములు అరోగ్య సమస్యలు వెంటాడును. అంతర్గిత: వృత్తి, వ్యహారాలు వ్యాపారాలు యందు చిత్ర విచిత్ర సంఘటనలు ఉండును. అవసరాలు తీరును.

**కర్కాటక రాశి:** 27సం॥ నుండి 32 సం॥ వయస్సు వారికి జీవన గమనం దైర్యసాహసాలు ప్రకటించుట సర్వసుఖసౌఖ్యాలు ఆనంద జీవనం పొందుతారు. అందరు అనుకూలించుట కొద్దిపాటి మానశిఖ టెంక్షన్స్ చికాకులు ఉండును. అంతర్గిత: తండ్రి అరోగ్య ఆర్థిక చికాకులు సంతానం విషయంలో చికాకులు ఉండును. అంతర్గిత: తండ్రి అరోగ్య ఆర్థిక చికాకులు సంతానం విషయంలో చికాకులు పొందుట స్త్రీ/పురుషులు/భార్య/భర్తలు ముఖ్యంగా కుటుంబంలో స్త్రీలు యోగా అదృష్టం సర్వసుఖలాభాలు కలుగును.

**సింహరాశి:** 33సం॥ నుండి 39 సం॥ వయస్సు వారికి వృత్తి వ్యాపారాదాలు, వ్యవహారాలు యందు దినదినాభివృద్ధి ప్రేమ కార్య కలాపాలు వివాహాది శుభకార్యాలు అనుకూలించుట ఒక విధంగా అందరి వల్ల అందరికి అనుకూలం లాభం. కనిపించిని ఉదరం, పొత్తికడుపు అనారోగ్యం అవకాశం సొదరీ, సోదరీమణులు వారి సంతానంతో చికాకులు అభివృద్ధి కోసం అధిక శ్రమ పడుదాం. అంతర్గిత: మానసిక టెంక్షన్స్ పొందుతారు.

**కన్యరాశి :** 40సం॥ నుండి 45 సం॥ రాల వయస్సువారికి శారీరక మానసిక బలం నిల్వధనం అనేక జీవితానుభవాలు గుర్తు పెట్టుకోన్ని భవిష్యత్ ముందు అడుగులు వేయుట సంతాన విషయంలో తాతలు గుర్తుకొచ్చుట వారి భవిష్యత్‌పై ఆందోళన, ఆతురత, కొన్ని సందర్భాల్లో ఆలోచనా బలహీనం అగుట లేనిపోని రోగంలు వచ్చుట అంతర్గిత: బలహీనం పొందుట అలా జీవన గమనం సాగిపోవుట సరిపుచ్చుకొనును.

**తులారాశి :** 46సం॥ నుండి 52 సం॥ రాల వయస్సు వారికి స్త్రీలకు దినదినాభివృద్ధి సర్వ అనుకూలతలు లభించుట పురుషులు భవిష్యత్ ఆలోచనలు నిల్వధనం చేయుదురు అందరికి అన్ని బాగున్నది సంతానం విషయంలో వారు తీసుకొనే నిర్ణయాలు ఆలోచనలు ప్రేమ,వివాహాది శుభకార్యాలులో ఏమి జరుగుతుందో అన్నీ భయం ధోళనాలు వెంటాడుట స్త్రీలకు యోగం, పురుషులకు మిశ్రమ ఫలితాలు పొందారు.

**వృశ్చికరాశి :** 53 సం॥ నుండి 58 సం॥రాల వయస్సు వారికి తల్లి, గృహ, ఆత్మ, వాహనం, సర్వ సుఖాలు వృత్తి, వ్యాపారాదులు, వ్యవహారాదులు జీవితంలో జరిగే ప్రతి నిమిషం చిత్ర విచిత్ర మానసికటెంక్షన్స్ గురి అవుతున్న అర్థం కాని పరిస్థితులు వెంటాడుతున్న ప్రేమ కలాపాలు, వివాహాదిశుభకార్యాలు భవిష్యత్ గురించి వృత్తి స్థానంలో స్త్రీ/ పురుషులు భవిష్యత్ కనిపించక పోయిన భవిష్యత్ గురించి పోరాటం.

**ధనస్సురాశి :** 59 సం॥ నుండి 65 సం॥రాల వయస్సు వారికి దైర్యం సాహసం ప్రతి విషయం మొండితనంగా డిక్టేటర్‌గా దినదినాభివృద్ధి ప్రగతి మార్గంలో నడుచుట ప్రేమ వివాహాది శుభకార్యాలు వృత్తి, వ్యాపారం వారుకి లాభం వస్తుంది.అంతర్గత: చేయు కర్త కర్మ క్రియలు చిత్ర విచిత్ర విన్యాసాలు చేస్తారు. బహిర్గత: అంతర్గిత: స్త్రీ/పు/ భార్యల వల్ల లాభాలు పొందుతారు. అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి పొందుతారు.

**మకరరాశి :** 66 సం॥ నుండి 72 సం॥రాల వయస్సు వారికి వృత్తి, వ్యాపార ఉద్యోగము అందు లాభము కొన్ని సందర్భములలో నీచమార్గం లేదా తక్కువ స్థాయి వారి దగ్గర అండదండలు పొందవలసి ఉంటుంది. అండదండలుగా ఉంటారు. ఎంత చేసిన చివరకు కావలసినంత వరకు మాత్రమే ధనం లభిస్తుంది. బలహీనంలో బలవంతులుగా కన్పించుట నీచుల వల్ల దుర్గట సంఘటనలు ఉండవచ్చు ఏది ఏమి అయినను అన్ని జాగ్రత్తలు తీసుకొనుట మంచిది. జీవితం శత్రువుల చేతిలో ఇరుకున్నట్లు ఉండును.

**కుంభరాశి:** 73 సం॥ నుండి 78సం॥రాల వయస్సు వారికి అనేక టెంక్షన్స్ చిత్ర విచిత్రంగా సదా ఎల్ల వేళలా ప్రతి విషయమంలో దినదినాభివృద్ధి సదా ఎల్ల వేళలా లాభం దిక్కులో జీవన సయనం అందరి సహకారం లభించుట అంతర్గిత: కోరికలు వల్ల కిరకు ధనం ఖర్చులు చేయుదురు. కొన్ని సందర్భములలో మిశ్రమ ఫలితాలు అనుభవింతురు.

**మీనరాశి :** 0 నుండి 6సం॥ రాల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు జరుగుట సర్వసుఖములు అనుభవించుట స్త్రీల వల్ల సమస్య శుభమంగళ స్వరూపంలో సర్వకార్యాలు ఫలించుట పురుషులు కొంత నీచ స్థితి పొందుట అంతర్గిత: చిత్ర విచిత్ర సంఘటనలు జరుగుట ఆర్థిక పరంగా తల్లి తండ్రుల ఆస్తులు చేయు కర్త, కర్మ, క్రియలు చేసిన కృషి ఫలితం బలహీనం మిశ్రమ ఫలితం.

# పండ్ల రసాలను ఎప్పుడు ఎలా తాగాలి?

ఆరోగ్యం



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

పండుగా తినేకంటే దాన్ని రసంగా తీసుకుని తాగినప్పుడు త్వరగా రక్తంలోనికి వెళ్ళి పొట్ట, ప్రేగులు ఖాళీ అయ్యి విశ్రాంతిని తీసుకుంటాయి. తియ్యటి పండ్లను తినడం మంచిది. పుల్లటి పండ్లను రసంగా తాగటం మంచిది. పుల్లటి వాటిని తింటే దంతాలు పులిసి ఇబ్బంది పెడతాయి. బత్తాయి, నారింజ, కమలా, అనాస మొ॥గు వాటిని రసంగా తీసుకుని, మరీ పులుపు ఎక్కువగా ఉంటే కొద్దిగా నీరు కలుపుకుని తాగవచ్చు. ఆ రసంలో పంచదార, బెల్లం వేయకుండా 2,3 స్పూన్ల తేనే వేయడం మంచిది. తేనే ఖర్చు భరించలేని వారు, ఖర్జూరం పండును తొక్కి ఉంచుకుని, ఆ గుజ్జును ఈ రసాలలో కలుపుకుంటే ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఈ రసాలను ముందే తీసుకుని ఫ్రిజ్‌లో నిలవ ఉంచి తాగకూడదు. రసాలలో ఎప్పుడూ ఐస్‌ను కలపకూడదు. ఐసు, పంచదారలను బాగా వాడితే రుచిగా ఉంటాయని రసాలను రుచికోసం తాగుచున్నారు. అలా తాగేవారికి ఆ రసాల వల్ల ఆరోగ్యం బదులుగా రోగాలొస్తాయి. టాన్సిల్ వాయడానికి, రొంప పట్టడానికి, నెమ్ము చేయడానికి, దగ్గురావడానికి, గొంతు రొంప రావడానికి ఐస్, పంచదారలే కారణాలు. వీటి వలన తేడాలు వస్తాయని తెలియక చాలా మంది మాకు పుల్లటి పండ్లు పడవు అని పుల్లటి పండ్లమీద అభాండాలు వేస్తుంటారు. అన్నింటికంటే నారింజ చౌక. నారింజ రసం రోజూ తాగడం మరీ మంచిది. చాలా మంది రోడ్లమీద పండ్ల రసాలు తాగుచున్నది రుచికోసమే. తియ్యటి పండ్లలో (సపోటా, మామిడి,యాపిల్) ఐసు, పంచదారతో పాటు పాలు కూడా కలిపి రకరకాల పొడులు వేసి తాగుతారు. దానివల్ల లాభం ఏమీ ఉండదు. పైగా శరీరానికి నష్టమే. ఎందుకంటే పండ్ల రసాలకు ఎప్పుడై పాలుకలపకూడదు. పండ్ల రసాలు గంటలోనే జీర్ణం అయ్యి కర్తంలోనికి వెళ్ళవలసినవి. పాలతో కలిసే సరికి పాలు జీర్ణం అయ్యే వరకూ ప్రేగులలోనే పడి ఉంటాయి. పాలు జీర్ణం కావడానికి 2,2 1.2 గంటలు పడుతుంది. ఒక కుంటి ఎద్దును మంచి ఎద్దును కలిపి బండి కట్టినట్లుగా ఉంటుంది. దాని ద్వారా గ్యాస్‌ట్రబుల్స్, కడుపులో మంటలు వస్తుంటాయి. స్కూల్ నుండి వచ్చిన పిల్లలకు అప్పటికప్పుడు తీసిన పండ్ల రసాన్ని 4-5 గంటల సమయంలో ఇవ్వండి. మనము కూడా ఆ టైములోనే తాగవచ్చు. పండ్ల రసాలను తాగితే పండ్లను తినడానికి 40-45 ని॥విరామం ఇచ్చి తినవచ్చు. లేదా ఏదో ఒక రకం (రసం గానీ, పండ్లు తినడం గానీ) తీసుకోవచ్చు. ఎవరి వీలుని బట్టి వారు తీసుకోండి. ఉదయం మొలకెత్తిన గింజలు తినడానికి 45,50 ని॥ల ముందు కూడా పండ్ల రసాలన్నీ ప్రతి రోజూ పరగడుపున తాగవచ్చు. కూరగాయల రసం లేనప్పుడు ఆ రసం తీసుకోవడానికి కరెంటు లేనప్పుడు పుల్లటి పండ్ల రసాలు మంచివే. రసాలను తీసే పండ్లను కూడా ఫ్రిజ్‌లో పెట్టవద్దు. బైటే తడిగుడ్డ కప్పి ఉంచుకోండి. షుగరు వ్యాధి ఉన్నవారు రసాలు తాగరాదు. బరువున్నవారు రసాలు తాగినా బరువు పెరగరు. రక్తం తక్కువగా ఉన్నవారు ప్రతిరోజూ తప్పనిసరిగా తేనే కలిసి రసాలను తాగడం మంచిది. చెరుకురసం కూడా పండ్ల రసంలాగే పనిచేస్తుంది. అవకాశమున్నప్పుడు దానిని రోజూ తాగవచ్చు. ఆహారం తిన్నాక పండ్ల రసాలను ఎప్పుడూ తాగరాదు. డబ్బులు లేనివారు పండ్ల రసాలను తాగకపోయినా పరవాలేదు. మన రక్తంలో డైరెక్టుగా కలవడానికి పండ్లలో రసాలు తయారయ్యాయి. ఆ రసాలను తాగే అదృష్టానికి మనం నోచుకున్నాము.

### పచ్చి కూరగాయలను ఎలా వాడుకోవాలి?

పచ్చి కూరలను తింటే ఆరోగ్యానికి మంచిందని ఈ మధ్య చాలామంది తినడం ప్రారంభిస్తున్నారు. కాకపోతే ఎప్పుడు తినాలో సరైన సమయం తెలియక ఎప్పుడుపడితే అప్పుడు, వేటిలో పడితే వాటితో కలిపి తింటున్నారు. చాలామంది ఉదయం అన్ని రకాల పచ్చి ముక్కలు, కొన్ని మొలకగింజలుతిని ఇంట్లో వారు వండారు గదా అని ఇడ్లీలు, దోసెలు కూడా వాటితో కలిపి తింటూ ఉంటారు. ఇలా కలపకూడదు. కొందరు బరువు తగ్గాలని అన్నంలో ఈ పచ్చికూరలను తింటారు. ఇంకొందరు పండ్ల, పచ్చికూరలు తింటూ ఉంటారు. ఇవన్నీ ఆ కూరలు తిన్న లాభాన్ని పూర్తిగా రానివ్వవు. పచ్చి కూరల జీర్ణక్రియ వేరుగా ఉంటుంది. ఉదయం పూట పచ్చి కూరలను నమిలి తినేకంటే వాటిని రసం తీసుకుని తాగడం తేలిక. పైగా త్వరగా పనిపూర్తి అవుతుంది. టిఫిన్ క్రింద మొలకలను బాగా నమిలి తినాలి కాబట్టి వీటిని రసంగా తాగడం వల్లటైము కలిసోస్తుంది. పురుగు మందుల ప్రభావం బాగా తక్కువగా ఉండే కూరలైన పొట్ల, బీర, సొర, క్యారెట్, బీట్‌రూట్, నాటు టమోటా, దోసకాయలు బూడిద గుమ్మడి మొ॥నవి. తినడానికి గానీ, వాడవచ్చు. ఆకు కూరలను మీరు స్వంతంగా పండించుకుంటే రసానికి వాడవచ్చు. పైన చెప్పిన కూరగాయలలో ఏవైనా 3,4 రకాలను ముక్కలు కోసి గ్రైండర్‌లో వేయండి. గుజ్జు గుజ్జుగా, మెత్తగా అయ్యేట్లు వేయ్యండి. ఆ గుజ్జును వడకట్టి పిప్పిని తీసివేయండి. అడుగున రసాన్ని తీసుకోండి. వడకట్టడం వల్ల ఇబ్బందిని కలిగించే పిప్పిపోతుంది. శరీరానికి ఉపయోగపడే పీచుపదార్థం తగినంత రసంలో మిగులుతుంది. ఆ రసానికి ఒక చెక్క నిమ్మరసం, 2,3 స్పూన్లు తేనే కలుపుకొని తాగవచ్చు. ఈ రసాన్ని ఉదయం పూట రెండుసార్లుగా నీరు తాగి విరేచనం పనులు అయిన అరగటం తరువాత తాగవచ్చు. షుగరువ్యాధి ఉన్నవారు క్యారెట్, బీట్‌రూట్, తేనే ఈ మూడింటినీ కొద్దిగా వాడుకుని తాగవచ్చు. ఇతర కూరలు ఎక్కువగా వేసుకోవచ్చు. ఈ రసాన్ని వీలున్నంతవరకు ఒక పెద్దగ్లాసు నిండా (300మి.లీ) ఉదయం మొదటి ఆహారంగా తాగండి. ఎప్పుడన్నా కుదరకపోయినా, కూరల రేట్లు ఎక్కువగా ఉన్నా కరెంటు లేకపోయినా, అప్పుడు పండ్ల రసం తాగవచ్చు. ఈ రసం తాగేవారు విడిగా తేనే నిమ్మరసం నీళ్ళు తాగనవసరం లేదు. ఈ రసంలోనే వాటిని కలుపుకుంటున్నాము. కాబట్టి ఇంకా మంచిది. పచ్చి కూలరను రసంగా గాక తినాలి అనుకునేవారు ఉదయం తినడం బదులుగా సాయంకాలం తినవచ్చు. పైన చెప్పిన కూరలను ఎండు కొబ్బరి తురిమే ప్లేటు మీద తురిమి, ఆ తురుముకు ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు, కొత్తిమీర, నిమ్మరసం కలిపితే పచ్చికూర అవుతుంది. ఆ కూరను అన్నం బదులుగా గోధుమ రొట్టెలు 3,4 కాల్చుకుని సాయంకాలం భోజనంలో ఈ కూరతో తినండి. దీని వలన బరువు బాగా తగ్గుతారు. ఇవికాకా ఉడికినవి ఇంకా ఏమీ తినకూడదు. రొట్టెలు అతి తక్కువ వేడి చేయబడతాయి. కాబట్టి ఇక్కడ పచ్చికూరలతో కలిపినా నష్టముండదని తినమన్నాము. పచ్చికూరగాయలను రసంగా అయితే అందరూ తాగడానికి తేలినగా ఉంటుంది. టీ, కాఫీలు, పాలు జావలు ఇలాంటి వాటిని ఉదయం ప్రక్కకు బెట్టి పచ్చికూరల రసాన్ని తాగడం మంచది.

# ఇదా... రాజధాని బస్టాండ్



బురద మయంగా మారిన తుళ్ళూరు ఆర్.టి.సి. బస్టాండ్.

**రాజధాని ప్రతినిధి -తుళ్ళూరు :** రాజధాని ప్రాంతం, మండల కేంద్రమైన తుళ్ళూరు ఆర్.టి.సి. బస్టాండ్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెతను గుర్తకు తెచ్చేలా ఉందని స్థానికులతో పాటు ప్రయాణీకులు వాపోతున్నారు. 1977వ సంవత్సరంలో ఇప్పటి రవాణా శాఖమంత్రిగా ఉన్న చేబ్రోలు హనుమయ్య బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా 1981లో రవాణాశాఖ మంత్రిగా విధులు నిర్వహించిన కె. రోశయ్య బస్టాండ్ ప్రారంభించారు.సదరు బస్టాండ్ మీదుగా విజయవాడ,అమరావతి, మంగళగిరి, గుంటూరుకు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి.తుళ్ళూరు ప్రాంతాన్ని ప్రభుత్వం రాజధానిగా ప్రకటించడంతో బస్టాండ్ అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు. కాని వాస్తవంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారైందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. బస్టాండ్ ఆవరణ గుంతల మయం కావడంతో కొద్దిపాటి వర్షం కురిసినా చీదర పుట్టిస్తోందని ప్రయాణీకులు మండిపడుతున్నారు.బస్ చార్జిలను ఇష్టారాజ్యంగా పెంచి వసతులను కల్పించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ప్రభుత్వ తీరును తప్పు పడుతున్నారు. రాజధాని నిర్మాణం నేపథ్యంలో భారీ స్థాయిలో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు దాటవేత వైఖరి ప్రదర్శిస్తున్నారని, అప్పటి వరకు బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోరా అని ప్రశ్నిస్తున్నారు.తుళ్ళూరు మండలంలో పుష్కరాల సందర్భంగా కృష్ణా నది తీర ప్రాంతంలో ప్రభుత్వం 8 పుష్కరాల ఘాట్లను నిర్మించింది.ఈ నేపథ్యంలోనైనా బస్టాండ్ అభివృద్ధి చెందుతుందని అందరు ఆశించారు.కాని ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరించిందని దెప్పి పొడుస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్.టి.సి. బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

# ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలోకి

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** అనుకున్నట్లుగానే ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), టీడీపీ జిల్లా అధ్యక్షులు బచ్చుల అర్జునుడు, నగర మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామమోహ‌రావు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నల ఆధ్వర్యంలో స్థానిక కేశినేని భవన్‌లో వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. 4వ డివిజన్ కార్పొరేటర్ దాసరి మల్లేశ్వరి, 14వ డివిజన్ ఉమ్మడి శెట్టి బహుదూర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పైడిమాల సుభాషిణిలకు టీడీపీ నాయకులు తెలుగు దేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నది టీడీపీ అని, పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఇతర పార్టీల నుంచి టీడీపీలోకి చేరుతున్నారన్నారు. సేవా భావం కలిగిన వారిని పార్టీ ఆదరిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలోకి వస్తున్నారని అలాంటి వారిని పార్టీ ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజక వర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నాగుల్‌మీరా అర్బాన్ ప్రధాన కార్యదర్శి జివిఎన్ ప్రసాద్, అర్బన్ అనుబంద సంఘాల ఇన్‌ఛార్జ్ కె. పట్టాభిరామ్, సీనియర్ నాయకులు ఏవీ జయలక్ష్మి పాల్గొన్నారు.

# పరిశోధనలకు కేంద్రసాయం

**న్యూఢిల్లీ :** ఉన్నత విద్యలో పరిశోధనలు, మౌలిక వసతులకోసం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించనుంది. దేశంలో సాంకేతిక, విద్యారంగాల్లో అత్యంత ప్రతిష్టాకరమైన ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎమ్‌ల్లో పరిశోధన ప్రమాణాలు పెంచేందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ (హెచ్ఇఎఫ్ఎ) ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (హెచ్ఆర్‌డీ) రూపొందించిన ఈ కార్యాచరణ పథకానికి ప్రధాని మోడీ ఆమోదం తెలిపారు. ఐఐటీ, ఐఐఎమ్‌లు ఫీజుల రూపంలో వసూలు చేసేవాటికన్నా మరిన్ని నిధులు కావలసిఉండగా, కొన్నేళ్ల నుంచి నిధుల కొరత తీవ్రంగాఉంది. దీనిపై మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి ప్రకాష్ జవదేకర్ మాట్లాడుతూ, హెచ్ఈఎఫ్ఏ, హెచ్ఆర్‌డీ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్దేశించిన మూలధనం రూ.1,000కోట్లు ఉంటుందని తెలియజేశారు.

# సీఆర్‌డీఏకి స్మార్ట్ గవర్నెన్స్ పురస్కారం



సీఆర్‌డీఏ ఐటీ డైరెక్టర్ యన్. ప్రభాకర్

**రాజధాని ప్రతినిధి-అమరావతి:** జాతీయ స్థాయిలో స్మార్ట్ గవర్నెన్స్ అంశంపై దేశవ్యాప్తంగా 'స్కాచ్ సంస్థ నిర్వహించిన పోటీల్లో ఏపీ సీఆర్‌డీఏలోని ఐటీ విభాగానికి పురస్కారం లభించింది. రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ)లోని భూసమీకరణలో కీలకపాత్ర పోషించిన ఐటీ విభాగానికి స్మార్ట్ గవర్నెన్స్ అవార్డు అందజేశారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ తరపున ఐటీ విభాగాధిపతి యన్ ప్రభాకర్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సోల్యూషన్ విధానం ద్వారా అతి తక్కువ సమయంలో అతితక్కువ సిబ్బందితో అత్యంత సులభంగా భూసమీకరణ విధానాన్ని సరళంగా, పారదర్శకంగా, సమర్థంగా వినియోగించేలా స్మార్ట్ సొల్యూషన్ విధానాన్ని అమలుచేశామన్నారు. ఈ విధానాన్ని ఆవిష్కరించినందుకు స్కాచ్ సంస్థ ఏటా అందించే స్మార్ట్ గవర్నెన్స్ అవార్డులో భాగంగా 45వ జాతీయ సమ్మిట్‌లో ఈ అవార్డును అందించారు.

# పత్తి సాగుకు ప్రతిబంధకాలు

- రాష్ట్రంలో 39 శాతం తగ్గిన పత్తి సాగు
- వర్షాభావం, తెగుళ్లతో తప్పని పాట్లు
- ప్రత్యామ్నాయంగా మిరప, ఇతర పంటల సాగు



**రాజధాని ప్రతినిధి-గుంటూరు:** పత్తిసాగును ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రతిబంధకాలు ఎదురువడంతో సాగు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో పత్తిని సాగు చేస్తుండగా గుంటూరు, కర్నూలు, కృష్ణా, ప్రకాశం జిల్లాలో అత్యధికంగా సాగు చేపట్టారు. ఖరీఫ్ సీజన్ లక్ష్యంలో కేవలం 61 శాతం పత్తిని మాత్రమే ఆగస్టు ,చివరి వారం నాటికి సాగు చేశారు. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతుంగా ఇకపై పత్తి సాగు చేసే అవకాశం లేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

పత్తి సాగుకు ప్రతిబంధకాలుగా ఈ ఏడాది పింక్‌బౌల్ పురుగు, వర్షాభావ పరిస్థితులు కారణంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఆగస్టు చివరి నాటికి 5,16,700 హెక్టార్లలో పత్తిని సాగు చేపట్టినట్టు వ్యవసాయ శాఖ నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం కేవలం 3,88,844 హెక్టార్లలో మాత్రమే పత్తిని సాగు చేశారు. గత ఏడాది ఆగస్టు చివరి నాటికి 5,29,742 హెక్టార్లలో సాగైంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 1,40 898 హెక్టార్లు తక్కువగా సాగవడం పత్తి సాగు చేసిన రైతులు ఎదుర్కొంటున్న అవస్థలను ప్రతిబింబిస్తోంది. కనీస మద్దతు ధర లభించకపోవడంతో రైతులు పత్తిసాగుకు విముఖత చూపుతున్నారు. జూలై నుంచి సెప్టెంబరు వరకూ రాష్ట్రంలో పత్తిని సాగు చేసే అవకాశం ఉంది. జూలైలో సాగు చేసిన పత్తి మొక్కదశలో ఉంది. ఇప్పటి వరకూ సాగు చేసిన రైతులకు ప్రయోజనం కనబడకపోవడంతో, మిగిలిన రైతులు పత్తిని సాగు చేసేందుకు విముఖత చూపుతున్నారు. పత్తికి బదులు మిరప, కంది ఇతర ఆరుతడి పంటలను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముందస్తుగా సాగు చేసిన పత్తికి వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్క ఎదుగుదల, పూతలపై ప్రభావం పడింది. జూలై, ఆగస్టు చివరి వారం వరకూ వర్షాలు లేకపోవడం, ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో బెట్టతీసి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఆగస్టు చివరి వారంలో ఆరు వర్షాలు లేకపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ సీజన్‌లో పత్తి దిగుబడి తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### దిగుబడిపై తీవ్ర ప్రభావం

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు పత్తి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపునున్నాయి. సాధారణంగా ఎకరాక 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంటే ప్రస్తుతం 5 నుంచి 8 క్వింటాళ్లలోపు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి దిగుబడి 50 శాతం వరకూ తగ్గడంతో రైతులకు పెట్టుబడి చేతికిరాక ఆర్థికంగా నష్టపోయారు. ప్రస్తుతం పత్తికి ఎర్రదుమ్ము తెలుగు సోకింది. ఈ తెలుగు భవిష్యత్‌లో విస్తరించే అవకాశం ఉంది. మరోవైపు పింక్ బౌల్ పురుగు అక్కడక్కడా కనిపిస్తోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది పత్తి ధరలు కొంత మెరుగ్గా ఉన్నాయి. ప్రస్తుం క్వింటా రూ.5 నుంచి 5,500 వరకూ పలుకుతుంది. పక్షం రోజుల కిందట రూ.6,500 వరకూ ధర పలికింది. ప్రస్తుత సీజన్‌లో దిగుబడి తగ్గనుండటంతో ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత సీజన్‌లో మార్కెట్‌లో రూ.4,300 ఎంఎస్పీ నిర్ణయించగా మార్కెట్‌లో రూ.3,200 నుంచి 3,800 వరకూ మాత్రమే ధర లభించింది.

### నవంబరు నుంచి పత్తి కొనుగోళ్లు

రాష్ట్ర వ్యాప్తంగా నవంబరు నెల నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేందుకు మార్కెటింగ్, సీసీఐ అధికారులు సమాయత్తమవుతున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 43 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రూపొందించిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. గుంటూరు జిల్లాలో అత్యధికంగా 11 కేంద్రాలు, కర్నూలు జిల్లాలో 8 కేంద్రాలు, ప్రకాశం జిల్లాలో 7 కేంద్రాలు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఒక్కో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ఇందు కోసం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌పోర్టల్ ఆధారంగా కొనుగోళ్లు నిర్వహించిల్సి ఉంటుంది.

# తుళ్ళూరులో కుక్కల బెడద



**రాజధాని ప్రతినిధి -తుళ్ళూరు :** మండల కేంద్రమైన తుళ్ళూరు పరిసర గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువైంది.వీధుల్లో పెద్ద సంఖ్యలోతిరుగుతూ రోడ్లపై వెళుతున్న వారిని గాయపరుస్తున్నాయి.రాజధాని నిర్మాణ నేపథ్యంలో భూముల ధరలు పెరిగాయి.దీంతో ఆదాయాలు పెరగడంతో భారీ స్థాయిలో పంక్షన్లు, ఇతర శుభకార్యక్రమాలు జరగడంతో పాటు ప్రధానంగా యువత మద్యంకు బానిసై విందు వినోదాల్లో మునిగిపోతున్నారు.మద్యంతో పాటు చికెన్, మటన్ బిర్యానీలను కొనుగోలు చేసి పంట పొలాల్లో వాటిని చిందరవందరగా పడవేయటంతో వాటిని తినేందుకు కుక్కలు గుంపులుగా చేరుతున్నాయి.మాంసాహారం కోసం ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో కుక్కలు ఈ ప్రాంతానికి వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.పంచాయితీ అధికారులు ఇటీవల కుక్కలను ఏరివేసే కార్యక్రమం చేపట్టినప్పటికి పూర్తి స్థాయిలో నియంత్రించలేకపోయారని అంటున్నారు.కుక్కల బెడద కారణంగా రోడ్లపైకి వెళ్ళాలంటే చిన్న పిల్లలు భయపడిపోతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని వారు కోరుతున్నారు.

## మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**జడ్.పి.చైర్మన్ముళ్లపూడి బాపిరాజు**

**కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి:** గ్రామాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచటం తెలుగు దేశం ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. మండలంలో ఎర్రంపేటలో రూ.50 లక్షల వ్యయం తో నిర్మించిన 14. సి.సి. రోడ్లను మంగళవారం రాత్రి స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరావు, ఉంగుటూరు ఎం.ఎల్.ఏ. గనిన వీరాంజనేయులు, జడ్.పి.ఉపాధ్యక్షురాలు చింతల వెంకట రమణలతో కలిసి బాపిరాజు ప్రారంభించారు. జిల్లాపరిషత్ నిధులు 25 లక్షలు, పంచాయతీ ఎన్. ఆర్.ఇ.జి.ఎస్. నిధులు 25 లక్షలు మొత్తం 50 లక్షలు రూపాయలు ఖర్చుతో గ్రామంలో సి.సి. రహదార్లు నిర్మించటం అభినందనీయమని ఈ సంధర్భంగా ఆయన అన్నారు. సి.యం.చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు సందర్భంగా కార్యక్రమం ముగిసిన తర్వాత రాత్రి గం.6.45ల సమయంలో తిరుగు ప్రయాణంలో నేతలు ఎర్రంపేట వెళ్లి జోరు వానలో గొడుగులు కింద నిలబడి ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.రోడ్లు ప్రారంభోత్సవం రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ గన్నమని కిరణ్మయి ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు స్థానిక ఎం.పి.టి.సి. సభ్యులు మెగ్గిన విజయ లక్ష్మీ, బొట్టామునయ్య స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు మార్సి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మార్సి భాస్కరరావు, చెరుకూరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. ఆరిపాటి దిబ్బలు నుంచి ఎర్రంపేటకు గల పంచాయతీ రాజ్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు గురించి నాయకులు కోరగా నాబోర్డు నిధులతో అభివృద్ధికి ప్రతి పాదనలు పంపటం జరిగిందని బాపిరాజు చెప్పారు.

## రైతులే దేశానికి వెన్నుముక : ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ

**రాజధాని - కరప :** రైతులే దేశానికి వెన్నుముకని, రైతు లేనిదే దేశాభివృద్ధి లేదని కాకినాడ రూరల్ శాసనసభ్యురాలు పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణ తెలిపారు. కరపలో కో ఆపరేటివ్ సహకార బ్యాంకులు ఆమె ప్రారంభించి మాట్లాడుతూ సహకార పరపతి సంఘంలో ఉన్న రైతులకు సహకార బ్యాంకులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందించి రైతుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కరప మండలానికి సహకార బ్యాంకు లేకపోవడంతో ఆరు సొసైటీలకు సంబంధించిన రైతులు కాకినాడ,సంపర గొల్లపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కోఆపరేటివ్ బ్యాంకులు తీసుకొనేవారని, అటువంటిది కరపలో బ్యాంకు ఏర్పాటు చేయడంతో రైతులకు చిరకాల కోరిక నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు వరుపుల రాజా హాజరై రైతులు బ్యాంకులను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కరప సొసైటీ అధ్యక్షుడు నక్కా వీరభద్రరావు, వేములవాడ సొసైటీ అధ్యక్షులు అప్పనపల్లి నారయ్య, కూరాడ, వెలుగుబంట్ల సూర్యనారాయణ, గంటా వీరన్న చౌదరి, కాద్రేగుల డిజెవి ప్రసాద్, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చుంగా సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేజోన్ జ్వాలలు!

- ఏఐవైఎఫ్ అర్థనగ్న ప్రదర్శన
- విపక్ష నేతల భారీ ర్యాలీ
- జోన్ ఇచ్చేవరకు పోరు ఆగదు

**రాజధాని ప్రతినిధి - విశాఖపట్నం :** విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వాలని కోరుతూ విపక్షాలు పోరాటాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. విశాఖ నగరంలో సీపీఐ, సీపీఎం, వైసీపీ పార్టీల నేతలు, కార్యకర్తలు జగదాంబ నుంచి వాచ్‌హౌస్ మీదుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకూ భాకీ ర్యాలీ నిర్వహించారు. ఏఐవైఎఫ్ కార్యకర్తలు ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్‌లో అర్ధనగ్న ప్రదర్శనతో పాలకుల తీరుపై నిరసన వ్యక్తం చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అఖిల పక్షనేతలు మండిపడ్డారు.

ఆంధ్ర ప్రజలను మోసం చేస్తున్న కేంద్రానికి మద్దతు ఇస్తున్న రాష్ట్రప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెస్తారని, ప్రత్యేక హోదా లేకపోవడంతో రాష్ట్రప్రజల జీవితాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, విశాఖ జిల్లా కార్యదర్శి ఏజే స్టాలిన్, నగర కార్యదర్శి దేవరకొండ మార్కండేయులు, సహాయ కార్యదర్శి జేడీ నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.చంద్రశేఖర్, నగర కార్యదర్శి రాంబాబు, ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎస్.శివశంకర్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ.విమల, నాయకులు కేమారి, సీపీఎం నాయకులు జీఎస్ రాజేశ్వరరావు, ఆర్‌పీరాజు, స్వరూపారాణి, మణి కృష్ణారావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, నాయకులు తెనాలి విజయ్‌కుమార్, కోలా గురువులు, రొంగలి జగన్నాథం, సత్తి రామకృష్ణారెడ్డి, కొయ్య ప్రసాదరెడ్డి, రవిరెడ్డితోపాటు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన యువకుల నిరసన అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నగర సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ విగ్రహం వద్ద నిరవ్వహించిన అర్ధనగ్న ప్రదర్శన ప్రజలను ఆలోచింపజేసింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు రెండు దశాబ్దాలుగా విశాఖ రైల్వేజోన్ కోరుకుంటున్నారని, ఇప్పుడు జోన్ విజయవాడకు తరలిస్తామనడం దుర్మార్గమన్నారు. నగర ప్రధాన కార్యదర్శి వై.రాంబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో బీజేపీ, టీడీపీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పి.శివదుర్గ, ఎర్రబాబు, రుద్రకుమార్, కె.శివనాగార్జున, గణేష్ పాల్గొన్నారు.

# స్విస్ ఛాలెంజ్‌లో చీకటి కోణాలు

- న్యాయస్థానాల చుట్టూ ప్రదక్షిణలు తప్పవని భావిస్తున్న అధికారులు
- వివాదం వస్తే కేసు లండన్ కోర్టులో వెయ్యాలి
- ఇన్ని లోసుగులున్న స్విస్ ఛాలెంజ్‌పై ఎన్నో సందేహాలు

**రాజధాని ప్రతినిధి - అమరావతి :** రాజధాని నిర్మాణానికి సింగపూర్ కన్సార్టియంతో అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ (ఏడీపీ) సంస్థ కుదరుర్చుకొన్న ఒప్పందాల్లో ఈ ఒప్పందంలో క్లాజ్‌ల పేరిట సింగపూర్ సంస్థ తనకు అనుకూలంగా అనేక నిబంధనలను చేర్చుకొంది. ఈ నిబంధనలను పరిశీలిస్తే రాజధాని నిర్మాణ పనుల్లో ప్రభుత్వం లొసుగులు ఉన్నాయని అధికారులు అంతర్మథనం చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణానికి బిడ్‌ల ఆహ్వానం దశలోనే హైకోర్టులో చుక్కెదురు కావడంపై పాలకులు అంతర్మథనంలో పడినట్టు తెలుస్తోంది. కోర్టు అభ్యంతరం తెలిపిన రెవెన్యూవాటా విషయమే కాకుండా భవిష్యత్తులో ఇంకా అనేక అంశాలపై న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందని సంబంధిత ఉన్నతాధికారులు పాత్ర నామమాత్రంగా ఉండటమేగాని, అత్యంత కీలకమైన ఆర్థికాంశాల్లోనూ సింగపూర్ సంస్థదే పైచేయిగా ఉంది. మిపహాయించారు.

ఏడీపీ, కన్సార్టియం సంస్థలు 48:52 శాతం భాగస్వామ్యంతో రాజధాని నిర్మాణ పనులు చేయాలి. తొలి దశ రాజధాని నార్మిణానికి సంబంధించి ఏడీపీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్న స్థలం 1441 ఎకరాలు ఉంటుందని, అంచనా. దీనిలో 40 శాతం భవననిర్మాణాలకు, రోడ్లు, ప్రజా అవసరాలకు కేటాయిస్తే.. మిగిలేది 765 ఎకరాలు. ఈ భూమిని అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో (ప్రైవేటు పబ్లిక్ పార్టనర్‌షిప్-పిపిపి తరహాలో) రాజధాని తొలిదశ నిర్మాణాలు పూర్తిచేయాలి. ఇందుకు రూ.3173 కోట్లు ఖర్చు అవుతుందని కన్సార్టియం అంచనా. ప్రస్తుత మార్కెట్ ధర ఎకరం నాలుగు కోట్ల రూపాయలనుకొంటే.. 765 ఎకరాలు అమ్మడం వల్ల రూ.3060 కోట్ల ఆదాయం వస్తుంది అంటే రూ.113 కోట్ల మాత్రమే లోటు. ఒకవేళ ఈ ధర పెరిగితే లాభాలు వస్తాయి. కాగా, నిబంధన 2.1-111 ద్వారా కన్సార్టియం సంస్థకు అప్పనంగా 200 నుంచి 300 కోట్ల రూపాయల విలువైన భూమిని అప్పగించే చీకటి ఒప్పందానికి అవకాశం ఉంది. మొదటి దశ రాజధాని నిర్మాణ పనులు నిమిత్తం ఏడీపీ తన భాగస్వామ్యం సంస్థకు 50 ఎకరాలు నామమాత్రపు ధరకు కేటాయించేందుకు ఆ నిజంధన అవకాశం కల్పిస్తోంది. అంటే ఎకరం రూ.100 కావచ్చు. రూ.లక్ష కావచ్చు మార్కెట్ ధరను తీసుకుంటే కనార్టియంకు రూ. 200 కోట్ల విలువైన భూమిని దారాదత్తం చేసినట్లవుతుంది. ఈ విషయాన్ని బమిర్గతం చేయలేదు. అంతేకాదు ఒప్పందంలో పేర్కొన్న క్లాజ్ 6 ప్రకారం కన్సార్టియం.. రాజధాని నిర్మాణానికి వచ్చినట్లు గాకుండా పెత్తనం చేయడానికి వచ్చిన సంస్థగా వ్యవహరించే అవకాశం ఉంది. రాజధాని నిర్మాణ పనుల నిర్వహణలో ఏడీపీ విఫలమైతే.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వమిస్తూ కన్సార్టియంకు నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వం నేరుగా విషలమైన వందకు 150 రూపాయల వంతున నష్టరపిహారంతో పాటు ఏడాదికి 20 శాతం వడ్డీ చెల్లించాలి. అయితే కన్సార్టియం విఫలమైన నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు. కాబట్టి కన్సార్టియం సంస్త ఏదో ఒక సాకుతో ఎప్పుడైనా రాజధాని నిర్మాణం పనులను వదిలేయవచ్చు. ఇంకా విచిత్రం ఏమిటంటే ఒకవేళ కన్సార్టియంకు నిధులు కొరత ఏర్పడితే రాష్ట్ర ప్రభుత్వమే నమకూర్చాలి. నిర్మాణానికి సంబంధించి కన్సార్టియంపై ఏదైనా కోర్టు కేసునమోదు చేయాలంటే లండన్ వెళ్లాల్సిందే. కన్సార్టియం విధించిన నిబంధనలలో ఇదొకటి. నిబంధనల ప్రకారం.. కన్సార్టియం, ఏడీపీ సంస్థలు తమ వాటాలు అమ్ముకోవచ్చు. అయితే ఏడీపీ అమ్ముకోవాలంటే మాత్రం కన్సార్టియం అమోదం కావాలి. అదే కన్సార్టియం మాత్రం తన షేర్లను స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు. ఈ ఒప్పందంలో మరో కీలకమైన అంశం.. ఏడీపీ పాలకవర్గాన్ని కన్సార్టియం తన గుప్పెట్లో పెట్టుకోవడం. ఏడీనీకి ఆరు గురు డైరెక్టర్లతో పాలకవర్గం ఉంటుంది. ఇందులో నలుగురు కన్సార్టియం డైరెక్టర్లు వుంటే... ప్రభుత్వం నుంచి ఇద్దరే ఉండడమే ఉంటారు. చైర్మన్‌ను కూడా కన్సార్టియమే నియమిస్తుంది. అంటే ఏడీపీ పాలనా పగ్గాలు దాని చేతిలోనే ఉంటాయి. కన్సార్టియం డైరెక్టర్లు ఇద్దరు సమావేశానికి హాజరైతే కోరమ్ ఉన్నట్లే. ప్రభుత్వ డైరెక్టర్లు హాజరైనా కాకపోయినా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఈ పాలకవర్గంలో ప్రభుత్వానికి ఏమాత్రం విలువ ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

**వెలుగులోకి రాని మరో చీకటి కోణం ఏమంటే...**

అభివృద్ధి చేసిన ప్లాట్లు అమ్ముడుకాకపోతే కన్సార్టియంకు ఇచ్చిన కంట్రాక్ట్ గడువు మరో ఐదేళ్ల పొడిగించడం. ఇలా పొడిగింపునకు ఎన్నిపాట్లు అనేకొలమానం లేదు. ఒక్క ప్లాట్ మిగిలినా ఐదేళ్ల గడువు ఇవ్వాల్సిందే. వెలుగు చూడని ఇటువంటి నిబంధనలపై కూడా కోర్టులో సవాల్‌చేసే అవకాశం ఉంది. ప్రభుత్వపరమైన కార్యలాపాలన్నింటినీ సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలు కూడా తెలుసుకోవచ్చు కాని రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రా కుండా కన్సార్టియం నిబంధన విధించింది. ఇది పూర్తిగా రాజ్యంగ విరు ద్ధం. ప్రధాన మంత్రి కార్యాలయాన్ని కూడా సమాచార హక్కుచట్ట పరిధిలో తీసుకువచ్చిన స్థితిలో రాజధాని నిర్మాణ సమాచారానికి ఆ హక్కులేండా చేయడం పై కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉంది. అలాగే అంతర్జాతీయ బిడ్లను మాత్రమే ఆహ్వానించాలని చేసిన నిర్ణయం దేశీయ కంపెనీలకు ఆగ్రహం తెప్పించింది. అందువల్ల ఈ వ్యవహారం కోర్టుకు వెళ్లింది.

### స్విస్ ఛాలెంజ్ అంటే...

సాధారణంగా ఏదైనా నిర్మాణం లేదా ఒకపనిని చేపట్టాలంటే ముందుగా ఆ పనికి ఎంతఖర్చు అవుతుందో, ఎంత సమయం పడుతుందో అధికారులు అంచనా వేస్తారు. ఆ తర్వాత అదే పనిని ఎంతకు పూర్తిచేయగలరంటూ బహిరంగంగా కాంట్రాక్టర్లు నుంచి టెండర్లు ఆహ్వానిస్తారు. అదే స్విస్ ఛాలెంజ్ విధానంలో ఫలానా పనిచేయాలి, ఆ పనిచేయడానికి ఎంత ఖర్చు అవుతుంది, ఎంత సమయం పడుతుంది, ఎటువంటి ప్రమాణాలు పాటిస్తారో నివేదిక ఇవ్వవలసిందిగా ఒక ప్రముఖ సంస్థను పిలుస్తారు. ఆ సంస్థ ఇచ్చిన నివేదికను రహస్యంగా ఉంచుతారు. ఫలానా పనికి ఫలానా సంస్థ ఇంత వ్యయంతో, ఇంత సమయంలో, ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పూర్తి చేస్తానని ప్రతిపాదన ఇస్తుంది. ఆ ప్రతిపాదన కంటే తక్కువ వ్యయం, సమయానికి పూర్తిచేస్తామని సవాల్ చేయగల సంస్థలు ఉన్నాయా? అంటూ బమిరంగ మార్కెట్లో సవాల్‌చేయడాన్ని స్విస్ ఛాలెంజ్ విధానం మంటారు. అమరావతి నిర్మాణాన్ని ఉదాహరణగా తీసుకొంటే అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ (ఏడీపీ) రాజధాని నిర్మాణానికి సింగపూర్ కన్సార్టియంను ఆహ్వానించగా.. ఆ సంస్థ రూ.3173 కోట్ల వ్యయంతో పూర్తిచేయగలని ప్రకటించింది. అయితే ఇక్కడ గమనించాల్సిన అంశం ఒకటి ఉంది. ఏదైనా సంస్థ సింగపూర్ సంస్థ కంటే తక్కువ వ్యయానికి, తక్కువ సమయానికి, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం పూర్తిచేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వం ఆ సంస్థకు పని అప్పగించవచ్చు లేదా విధంగా సింగపూర్ సంస్థ కూడా పని పూర్తిచేస్తానని ప్రకటిస్తే దానికే అప్పగించే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

## పోలీసు డ్రైవర్, మెకానిక్ పోస్టులకు వయో పరిమితి పెంపు..

### సవరణ నోటిఫికేషన్ ను జారీ చేసిన ఏపీ పోలీసు నియామక మండలి..

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ పోలీసు ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్‌లో డ్రైవర్లు, మెకానిక్‌ల ఉద్యోగాల భర్తీ కోసం గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ కు ఏపీ పోలీసు నియామక మండలి సవరణ నోటిఫికేషన్ విడుదల చేసింది. పోలీసు ఉద్యోగాలకు వయోపరిమితి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ సవరణ ప్రకటన జారీ చేసినట్లు ఏపీ పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం మోకానిక్ ఉద్యోగాల జనరల్ అభ్యర్థులకు 18-24 ఏళ్ల మధ్య, డ్రైవర్ కొలువుల జనరల్ అభ్యర్థులకు 18-27 ఏళ్ల మధ్య వయోపరిమితి అర్హతగా నిర్దేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు మరో 5 ఏళ సడలింపు ఉండదు.

## నెలసరి ఆదాయం ఇచ్చేలా కార్యక్రమాలు..

### మంత్రి కొల్లు రవీంద్ర

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి, విజయవాడ :** ప్రజాసాధికార సర్వే పూర్తి అయ్యాక ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 10 వేల ఆదాయం వచ్చేలా కొన్ని కార్యక్రమాలు ప్రవేశపెట్టాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. తిరుమలలో శ్రీవారిని మంగళవారం ఉదయం ప్రారంభసమయంలో దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల కోసం సీఎం చేస్తున్న కృషికి చక్కటి ఫలితాలు వస్తున్నాయన్నారు. సీఎంకు ఆయనకు శ్రీవారి ఆశీసులు ఉండాలని కేంద్రప్రభుత్వం నుండి అందాల్సిన నిధులు సక్రమంగా చేరాలని కోరుకున్నానన్నారు. బడ్జెట్ లో రూ. 8832 కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు కేటాయించి వాడతామన్నారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా దాదాపు రూ. 304 కోట్ల సబ్సిడీ, అంతే మొత్తంలో బ్యాంకు రుణాలను ఇప్పించామన్నారు. ఫెడరేషన్లను బలోపేతం చేశామని మంత్రి పేర్కొన్నారు.

# గంగవరంలో సి.సి.రోడ్ల నిర్మాణాల తీరు...

**నాణ్యతలపై వార్డు మెంబరు ఫిర్యాదు పరిశీలించిన డి.ఎల్.పి.ఓ**

**కొయ్యలగూడెం,అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి:** రాజవరం పంచాయతీలోని శివారు గ్రామ గంగవరంలో నిర్మించిన సి.సి రోడ్లు నాణ్యత,నిర్మాణాల తీరుపై స్థానిక 14 వ వార్డు సభ్యుడు చాట్ల రాంబాబు ఉన్నతాధికారులకు ఫిర్యాధు చేసారు. జంగారెడ్డి గూడెం డివిజనల్ పంచాయతీ అధికారి (డి.ఎల్.పి.ఓ) గంగవరం వెళ్లి నిర్మాణం జరిగిన సి.సి. రోడ్లను పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపుతానని డి.ఎల్.పి.ఓ తమకు చెప్పినట్లు వార్డు సభ్యుడు రాంబాబు విలేకర్లకు చెప్పారు.పంచాయతీ నిధులు ఉపాధి హామి ఫథకం నిధులు కలిపి గంగవరంలో సి.సి రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేయించాలని గత జులై 25న జరిగిన పంచాయతీ బోర్డు సమావేశంలో తీర్మానించటం జరిగిందని రాంబాబు చెప్పారు. అయితే ఎక్కడెక్కడ, ఏయే వీధులలో సి.సి. రోడ్లు నిర్మించాలో చర్చించలేదని, తార్మాణాలు ఆమోదించలేదని ఆయన అన్నారు. తర్వాత వార్డు సభ్యుడునైన తనకు తెలియకుండానే, చెప్పకుండానే జన సంచారం అధికంగా ఉండే గ్రామంలోని వీధులలో సి.సి.రోడ్డు నిర్మించకుండా జనసంచారంలేని గ్రామం చిట్టచివరన ఉన్న ఒక వీధిలో సి.సి.రోడ్డు నిర్మించటం ఎవరి కోసమని రాంబాబు ప్రశ్నించారు. ఆ వీధిలో ఒక వైపునే నాలుగైదు ఇళ్లు ఉన్నాయని రెండవ వైపున అసలు ఇళ్లేలేవని, ఆయన చెప్పారు. కాగా మరో వీధిలో నిర్మించిన సి.సి. రోడ్డు 4 అంగుళాలు కూడా మందంలేదని అడుగున మట్టికానీ, ఇసుక కానీ ఏమీ పోయకుండా సమానంగా లెవెల్ చేయకుండా నిబంధనలకు నాణ్యత ప్రమాణాలకు పట్టించుకోకుండా రోడ్డు నిర్మించారని ఆయన ఆరోపించారు. సి.సి. రోడ్డుకు అడుగున మట్టిలేకపోవటంతో రోడ్డు అంచుల కింద ఖాళీ ఏర్పడిందని చెప్పారు. సి.సి. రోడ్లు అడ్డగోలు నిర్మాణం, నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించటంపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు ఆయన అన్నారు.గంగవరంలో రోడ్ల నిర్మాణం తీరు గురించి పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా పంచాయతీ బోర్డు సమావేశంలో తీర్మానించిన ప్రకారమే నిర్మాణం జరిగిందని చెప్పారు.



ఒక వైపు జనావాసాలు లేని ఊరు చివరి వీధిలో నిర్మించిన సి.సి. రోడ్డు

# ఫిజియోథెరపీ ప్రాధాన్యతను గుర్తించాలి

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** ఫిజియోథెరపీ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని,ఫిజియోథెరపీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తుళ్ళూరు మండల జడ్పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్ర బాబు తెలిపారు.తుళ్ళూరుమండల వెంకటపాలెంలోని చిగురు బాలల గ్రామంలో ప్రపంచఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిజియోథెరపిస్టు అసోసియేషన్ (ఏపీపీటీఏ) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతి మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల కోసం ప్రత్యేక ఫిజియోథెరపీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. తుళ్ళూరు మండలంలో బాపూజీ ప్రాథమిక పాఠశాలలో ఫిజియెథెరపీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల్లో ప్రోత్సాహాన్ని నింపుతోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని వైద్యశిబిరాలు నిర్వహించి విద్యార్థులకు వైద్యసేవలు అందజేస్తామని అసోసియేషన్ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపిస్టులు చిగురు బాలల గ్రామంలోని విద్యార్థులను వైద్యపరీక్షలు నిర్వహించారు. ఎంపీపీ వడ్లమూడి పద్మలత, అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పి.అప్పారావు, కే.రవికుమార్, ఏ.జగదీష్ పాల్గొన్నారు.

# యథేచ్ఛగా తోడేస్తున్న ఎర్ర కాల్వ ఇసుక

- ప్రభుత్వానికి పైసా ఆదాయం లేదు
- అక్రమార్కులకు నిత్యం వేల రూపాయలు ఆర్జన.
- రహదారి వంతెనకు వంద మీటర్ల దూరంలోనే తవ్వకాలు

**కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు,రాజధాని ప్రతినిధి:** ప్రభుత్వం పట్టించు కోవటంలేదు. యంత్రాంగం చూచీ.. చూడనట్లు వ్యవహరిస్తోంది ఫలితంగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు అసలు అనుమతిలేని ఎర్రకాల్వ నుంచి మండలంలోని రాజవరం పంచాయతీ గంగవరం పొలాల్లోని అక్రమ బాటల ద్వారా ఎర్ర కాల్వలో నుంచి ఇసుక ప్రతిరోజు రాత్రి సమయాల్లో అక్రమంగా జరుగుతోంది.గంగవరం నుంచి నల్లజర్ల మండలం పోతినీడు పాలెం మధ్య గల రోడ్డుకు ఎర్రకాల్వకు మధ్య ఉన్న పొలాల్లో నుంచి ఏర్పాటు చేసిన బాటల ద్వారా ఆ పొలాలకు ఆనుకొని ఉన్న ఎర్రకాల్వలోని ఇసుకను ద్వారకా తిరుమల కామవరపుకోట ప్రాంతాలకు ట్రాక్టర్లలో రాత్రిళ్ళు యథేచ్ఛగా తరలించుకుపోతున్నారు. ఎర్రకాల్వలో నుంచి తమ పొలాల మీదుగా ఇసుక ట్రాక్టర్లు ఇసుక రవాణా చేసుకొనే సమయంలో ప్రతి"ట్రిప్పు" కు 2 వందల నుంచి 3 వందల రూపాయలకు పొలం యజమానులు ట్రాక్టర్ల్ నుంచి టోల్‌గేట్ రుసుమును వసూలు చేసుకొంటున్నారు. ఈ మార్గంలో ముగ్గురు రైతులకు పొలాల్లో నుంచి ఇసుక ట్రాక్టర్ల రాకపోకలకు అనువుగా బాటలు, కాల్వలోని ఇసుక రీచ్‌ల దగ్గరకు ర్యాంపులను రైతులు అనువుగా ఏర్పాటునే గమనార్హం. ఆబాటలు ఉన్నట్లు పగటి పూట ఎవరికి తెలియకుండా బాటల ప్రవేశం వద్ద ముళ్ల కంపలతో తడికెలు కట్టి గేట్లు ఏర్పాటుచేసారు. ఈ తడికెల గేట్లు పగలు మూసి ఉంటాయి. రాత్రి వేళల్లో తెరచి ఉంచుతారు. ఈ బాటలు, టోల్‌గేట్ల రుసుము ద్వారా రైతులకు ట్రిప్పుకు 3 వందల వాటిని వేల రూపాయలు ఆదాయం లభిస్తుంది. ట్రాక్టరు యజమానులు అన్ని ఖర్చులు కలుపుకొని మంచి ధరకే ఇసుకను వినియోగదారులకు అమ్ముకొంటున్నారు.అయితే ప్రభుత్వానికి పంచాయితీకి కానీ పైసా ఆదాయం రావటంలేదు. ఇసుక రవాణాపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన సమయంలో కూడ ఎర్రకాల్వలో రాజవరం ప్రాంతం నుంచి ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. కాల్వలో ఇసుక నిల్వలు నిర్థిష్ట పరిమాణం మేరలేకపోవటం, కాల్వకు ఇరువైపుల ఉన్న రైతుల పొలాల్లో ఉన్న వ్యవసాయ బోర్లను ముప్పు కలుగుతుందన్న కారణంగా వాల్టా చట్టం ననుసరించి ఇక్కడనుంచి ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. అయితే ఇసుక అక్రమ రవాణా అప్పుడూ... ఇప్పుడూ ఒకేలా యథేచ్ఛగా జరిగి పోతూనే ఉండటం విశేషం..రాజవరం.. మంగపతిదేవి పాలెం మధ్య ఎర్ర కాల్వపై ఉన్న హైలెవెల్ రహదారి వంతెనకు ఇరువైపుల 5 వందల మీటర్ల మేర ఎర్ర కాల్వలో ఇసుక తవ్వకాలను ప్రభుత్వం నిషేధించింది. వంతెనకు ఏ విధమైన 'ముప్పు'న్ కలగకూడదని ప్రభుత్వం ఈ నిబంధనలను పెట్టింది. అయితే వంతెనకు కేవలం వందమీటర్ల ప్రాంతంలోనే కొందరు ఇసుకను తవ్వి ట్రాక్టర్లతో అక్రమంగా రవాణా చేసి తరలించుకుపోతున్నారు. వంతెన ఒక వైపున ఉన్న బాటలో ట్రాక్టర్లు వెళ్లకుండా వి.ఆర్.ఓ. గాడి తీయించారు. ఇసుక అక్రమ రవాణా దారులు మరో ఉపాయంతో పొలాల్లో నుంచి బాటలు వేసి ఇసుకను ఎర్రకాల్వ నుంచి తోడేసి యథేచ్ఛగా తరలించుకుపోతున్నారు. మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు గట్టి నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కొయ్యలగూడెం మండలంలోని ప్రజలకు గృహ నిర్మాణావసరాలకు ఎర్రకాల్వ నుంచి ఇసుకను తీసుకోవటానికి అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు.



రహదారి వంతెనకు వంద మీటర్ల ప్రాంతంలోనే ఎర్రకాల్వలోని నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్న దృశ్యం

# 2018కే పోలవరం పూర్తి..

- ప్రధాని మోడీకి చంద్రబాబు కృతజ్ఞతలు..
- దేశంలోనే తొలిసారి భారీ సామర్థ్యం కల పొక్లయినర్ పనులు..



పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**కావేటి హరీష్, రాజధాని ప్రతినిధి, విజయవాడ :** పోలవరం ప్రాజెక్ట్‌కు నాబార్డ్ ద్వారా అందించే రుణాలకు అవసరమైన పనులన్నీ సత్వరమే పూర్తి చేయించి నిధులు విడుదల చేయించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీని విజ్ఞప్తి చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.ప్రాధాన్యక్రమంలో చేయాల్సిన పనులు, రోజూవారీగా మట్టి, కొండరాళ్ళ తరలింపు, కాంక్రీటు పనులకు లక్ష్యాలను నిర్ధేశిస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పనులతో పాటుగా నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీని అందిస్తామన్నారు. సుమారు 50 వేల ఎకరాల అటవీభూమిని సేకరించాల్సి ఉందన్నారు. 2013 పునరావాస చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన పరిపాలన పరమైన అంశాలను ఇప్పటికే ఒక కొలిక్కి తీసుకొచ్చామన్నారు. వేగంగా పనులు పూర్తి చేయించేందుకు వీలుగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ. 70 కోట్లతో ఆస్ట్రేలియాకు చెందిన ఎక్సకవేటర్లను తీసుకొచ్చామన్నారు. దీనితో రోజుకు సుమారు 40 వేల క్యూబిక్ మీటర్ల మేర మట్టిని, కొండరాళ్ళని తొలగించవచ్చని వివరించారు. ఇంతటి సామర్థ్యమున్న యంత్రాన్ని దేశంలోనే తొలి సారిగా పోలవరం పనులకు వినియోగిస్తున్నామన్నారు. దీని సామర్ధ్యాన్ని తట్టుకుని వేగంగా మట్టి, రాళ్ళు తొలగించేందుకు 240 టన్ను-ల సామర్థ్యంగల 6 డంపర్లను రప్పించామన్నారు. వీటి కోసం నిర్మాణ సంస్థలు రూ. 150 కోట్ల మేర ఖర్చు చేసాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులకు ఇప్పటికే రూ.1800 కోట్ల వరకు ఖర్చు చేశామన్నారు. ప్రసుత వేగంతో పని చేయిస్తే నెలకు సుమారు రూ. 150 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.

**410 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పని పూర్తి..**

పోలవరం ప్రాజెక్ట్ పనుల్లో 1049 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టిని, కొండరాళ్ళను తొలగించాల్సి ఉంటుందన్నారు. ఇంతవరకు 410 కోట్ల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇంకా 6.39 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి పనిని పూర్తి చేయాల్సి ఉందన్నారు. 5.5 మీటర్ల స్పిల్ వే పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ పనులు వెంటవెంటనే పూర్తి చేయించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 50 లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహాన్ని తట్టుకునే సామర్థ్యంతో స్పిల్ వే ఛానల్ పనులు పూర్తి చేస్తున్నామని, ఇంతవరకు గోదావరికి 36 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద వచ్చిందన్నారు. దానికి మించి ఈ ప్లాన్ చేస్తున్నామన్నారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇఎన్‌సీ వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మునియప్ప పాల్గొన్నారు.

## రాయపూడిలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు



రాయపూడి దళిత వాడలో మురుగు తరలిస్తున్న పంచాయితీ సిబ్బంది

**రాజధాని ప్రతినిధి - రాయపూడి :** జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన చర్యలు చేపట్టింది. మండల పరిధిలోని రాయపూడి, పెదపరిమి, తుళ్ళూరు తదితర గ్రామాల్లో పంచాయితీ అధికారులు పారిశుద్ధ్యం పనులను నిర్వహిస్తున్నారు. పంచాయితీ సిబ్బంది. మురుగు కాలవలు తీయడం, చెత్తా చెదారం తొలగించడం లాంటి పనులను ముమ్మరం చేశారు. రాయపూడిలో మూడు రోజులుగా పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. పెదపరిమిలో పారిశుద్ధ్యం క్షీణించి జ్వరాలు ప్రబలడంతో పాటు పఠాన్ మొబీనా అనే విద్యార్థిని మృతిచెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో అదనపు పంచాయితీ సిబ్బందిని నియమించి పారిశుద్ధం మెరుగుకు కృషి చేస్తున్నారు. పల్లపు ప్రాంతాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు దోమలు నివారణ మందులు జల్లుతున్నారు. జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వినియోగించాలని తుళ్ళూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రమాదేవి తెలిపారు. జ్వరం బారిన పడిన వారు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

## ప్లాట్లు కేటాయింపుపై మాట తప్పుతారా..?

**సీఆర్‌డీఏ అధికారులపై రైతుల మండిపాటు**



శాఖమూరు అవగాహన సదస్సులో అధికారులను నిలదీస్తున్న స్థానికులు

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన రైతులకు తాము కోరిన చోటనే ప్లాట్లను కేటాయిస్తామని నమ్మబలికిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని రైతులు మండిపడుతున్నారు. ఏ గ్రామంలో వారికి ఆ గ్రామంలోనే ప్లాట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన పెద్దలు మాటమార్చడంపై అగ్గిమీద గుగ్గిళ్ల మవుతున్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులకు వచ్చిన అధికారులను నిలదిస్తున్నారు. జరీబుభూములకు ఆదే భూముల్లో ప్లాట్లు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మెట్టప్రాంతంలో ఇస్తున్నారని ప్రచారం కావటం పై రైతులు అందోళన చెందుతున్నారు. మండలంలోని శాఖమూరులో గురువారం జరిగిన అవగాహన సదస్సే నిరదర్శనం. శాఖమూరు రైతులకు నెక్కల్లు గ్రామంలో కేటాయించినట్లు అధికారులు చూపించడంతో గ్రామస్థులు ఒక్క సారిగా అధికారులపై ఆగ్రాహం వ్యక్తం చేశారు. మా గ్రామానికి చెందిన రైతులందరికి ఇక్కడే ప్లాట్లు ఇవ్వాలని, లేకుంటే ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చిన భూములను దున్నుతామని హెచ్చరించారు. భూములు తీసుకొనే సమయంలో పదే పదే గ్రామానికి వచ్చిన మంత్రులు ఇప్పుడు ఎక్కడికి వెళ్ళారంటు ప్రశ్నల వర్షం కురిపించారు. ఇదే గ్రామానికి చెందిన పెద్ద రైతులకు మాత్రం వారు కోరుకున్న చోటే ప్లాట్లు కేటాయించారని, ఒక్కొక్కరికి ఒక్కో రకమైన న్యాయమా.. అని నిలదీశారు.

## విజయవాడలోని పాస్‌పోర్టు కార్యాలయం: సుష్మా



**రాజధాని ప్రతినిధి - విజయవాడ:** ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం ఏర్పాటుకు కేంద్రం కృషి చేస్తోంది. ఈ కార్యాలయం విజయవాడలో రానున్నది. విదేశ శాఖమంత్రి శ్రీమతి సుష్మాస్వరాజ్ ఈ విషయాన్ని ఒక సభలో కేంద్ర మంత్రి వెంకయ్యానాయుడుకుతెలిపారు.

## మెట్రో రైలు వద్దంటున్న స్థానికులు



సబ్ కలెక్టర్ సృజన

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** కానూరు, పోరంకి స్థానికులు మెట్రో రైల్వేకు యన్.హెచ్. రహదారి మధ్యలోనే మెట్రోరైలుకు స్థలాన్ని తీసుకోవాలని అధికారులకు విన్నవించారు.జిల్లా అధికారి చేపట్టిని ఎస్.ఐ.ఏ. సోషల్ ఇన్‌ప్యాక్ట్ ఎసైన్‌మెంట్ సర్వేలో ఎన్.హెచ్. మెట్రోల కొరకు స్థలాన్ని ఇస్తే పెద్దగా వారి ఆస్థులను, వ్యాపార కూడలను వదులుకోవాలని నష్టపోతామని తెలిపారు. విజయవాడ సబ్‌కలెక్టర్ సృజన అధ్యక్షతన స్థానికులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.1 దిల్లీలో,హైదరాబాద్‌లో మెట్రో కోరిక పెద్దగా భూమిని తీసుకోలేని ఎన్.హెచ్. మధ్యలో పెద్ద ఫిల్లర్స్ పోస్ట్‌లను ఏర్పరచి మెట్రో పెంచుతానన్నారు.ఎన్.హెచ్. విజయవాడ నుండి మచిలీపట్నం వరకు 4 లైన్ల రహదారి విస్తరణలో భూమిని కోల్పోతామని మరియు మెట్రో కొరకు ఎన్.హెచ్.కు ఒక ప్రక్క భూ విస్తరణ చేపట్టితే తాము అంతా కోల్పోతామని స్థానికులు అంటున్నారు. స్థానికుల అభ్యంతరాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మెట్రో చేపట్టే ముందు స్థానిక ఎం.ఎల్.ఏ బోడే ప్రసాద్ తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని, స్థానికుల సమస్యలను, వ్యాపారస్తుల విన్నపాలను పరిగణలోనికి తీసుకుని ప్రభుత్వాన్ని తెలిపి చక్కగా ప్రణాళిక రచించాలన్నారు.

## 2020 నాటికి 'ఆన్‌లైన్' జనాభా 50 కోట్లు

**భోపాల్ :** దేశంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం పెరగడంతో పాటు ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి రావటంతో 2020 నాటికి భారత ఆన్‌లైన్ జనాభా 50 కోట్లకు చేరనుందని గూగుల్ ఆసియా పసిఫిక్ లాంగ్వేజ్ హెచ్ రిచా సింగ్ చిత్రాంషీ తెలిపారు. రాజీవ్‌గాంధీ ప్రయోగికి (టెక్నాలజీ) విశ్వవిద్యాలయం (ఆర్‌జీపీవీ)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఐటీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్మార్ట్‌ఫోన్లు చౌక ధరలకే లభించటం, డేటాప్యాక్స్ అందుబాటులోకి రావటంతో దేశ జనాభాలో దాదాపు 65 శాతం మంది ఇంటర్నెట్‌ను వాడుతున్నారని చెప్పారు. 35 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగ దారుల్లో 15 కోట్ల మంది ప్రాంతీయ భాషల వారేనన్నారు. ఒకటిన్నర ఏళ్లల్లో ప్రాంతీయ భాషల సందేశాలకు సంబంధించి గూగుల్ పదిరెట్లు వృద్ధిని చూసిందని, హిందీ కూడా వ్యాప్తి చెందుతోందని చెప్పారు. ఆండ్రాయిడ్‌లో గూగుల్ ఇండిక్ కీబోర్డ్‌ను 10కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్టు తెలిపారు. 22 అధికారిక భాషలను గూగుల్ సపోర్టు చేస్తోందని వాటిలో హిందీ, బెంగాలీ, తమిళ్, కన్నడ సహా 11 భాషలు ఉన్నాయని, ఇవి రచయితలకు దోహదపడతాయని రిచా చెప్పారు.

# భారతస్వాతంత్ర్య సంగ్రామంలో చిన్నాయగూడెం

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి కొయ్యలగూడెం :** బొంబాయి అఖిలభారత కాంగ్రెస్ కమిటి సమావేశంలో 1942 ఆగస్టు 8న మహాత్మగాంధి 'క్విట్ ఇండియా'పిలుపు నిచ్చారు. ఆ ఏడాది డిసెంబరు 24కు పశ్చిమ గోదావరి జిల్లా చిన్నాయగూడెంలో ప్రవేశించి చాగల్లురైల్వే స్టేషన్ సమిపంలోని కొంగలమడుగుపై ఉన్నరైలు వంతెన కుల్చివేతకు కారణమయ్యింది. బ్రిటిష్ పాలకులు ప్రజలపై విధించిన యుద్ధ పన్నును వ్యతిరేకించిన గ్రామంగా చిన్నాయగూడెం నిలిచింది. స్వతంత్ర సమరఘట్టంలో... ధీరోదాత్త వీరుడుగా, సంఘసంస్కర్తగా వితంతుజనోద్ధరణ, గ్రంధాలయోద్యమం, సహకార ఉద్యమాలను 22 సంవత్సరాల పాటు ఆయన పోరాటంసాగించిన గడారఘునాయకుడు ఈ ఊరిబిడ్డే... అప్పటికే స్వరాజ్య పోరాటం కొలిమిలో ఉన్న చిన్నాయగూడెంలోను, పరిసరగ్రామాలలోను ఈ నినాదం విప్లవజ్వాలలను లేపింది. చిన్నాయగూడెంలో తాలూకా కాంగ్రెస్ సభను నిర్వహించి, గ్రామ జనాభా మొత్తం బ్రిటిష్ పాలకుల తుపాకిగుళ్లకు ఎదురునిలిపే ఆవేశ పూరిత నిర్ణయం తీసుకున్నారు. అరవాలరాజు, కేశరాజు ముందుగానే జైలుకువెళ్లారు. మందలాదిమంది దేశభక్తులు ఆలీపూరు క్యాంపుజైలు పాలయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులదృష్టిని చిన్నాయగూడెంమీద కేంద్రీరకించారు. పాత ఉద్యమ కారులజాబితాలోని గడారఘునాయకుడు, పిన్నమనేని రామచంద్రరావు, మద్దు కూరివీరస్వామి, మజీద్‌ఖాన్‌లను జైలుకు పంపాలని జిల్లా అధికారుపట్టుదలగా ఉన్నారు. ఈ పథకంలో భాగంగా మాచెన్ అనే సబ్ఇన్‌స్పెక్టర్‌ని భీమవరం నుంచి కొవ్వూరుకు రప్పించారు. ఈనేపథ్యంలో ఈ నలుగురు మిత్రులు చాగల్లు రైల్వేస్టేషన్ ప్రాంతంలోని కొంగలమడుగు వాగుపై ఉన్న రైల్వేస్టేషన్ వంతెన విధ్వంసానికి పూనుకొని,1942 డిశంబరు 24 అర్ధరాత్రి 12 గంటల సమయాన్ని ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. రైలు వంతెన బద్దలు కొట్టడానికి బొంబాయినుంచి డైనమైట్లు తదితర పనిముట్ల తెప్పించే పనిని కల్లూరిసత్యనారాయణ అనేకొత్త యువకుడిని అప్పగించారు. రైలు పట్టాల బోల్ట్‌లు విప్పేెంచిలు తయారు చేయించేపనికి కల్లూరి సత్యం తోడ్పాటుని కోరారు. ఇవి సమకూరవటానికి ఆలస్యం కావటంలో కొన్ని రోజులు అండర్ గ్రౌండ్‌లో కాలంగడిపారు. 1942 డిశంబరు 24 రాత్రి రఘునాయకులు, రామచంద్రరావు, శ్రీమన్నారాయణ మూర్తి ,స్వాతంత్ర్య పిపాసులు, దేశాభిమానులు చిన్నాయగూడెం నుంచి రెండెండ్ల బండిలో బయాలుదేరారు. అర్ధరాత్రి దాటి 10 గంటలు రాత్రి సమయం వారు ప్రయాణిస్తున్న ఎడ్లబండి పంగిడిసమిపానికి చేరేసరికి సబ్ఇన్‌స్పెక్టర్ మ్యాచెస్ 30 మంది సాయుధ బలగాలతో బండిని చుట్టుముట్టి వారిముగ్గురిని నిర్భందించి కొవ్వూరు సబ్‌జైలుకు తీసుకువెళ్లారు. వారు అక్కడికి చేరేసరికి వంతెన కూల్చివేతకుట్రలో భాగస్వామి అయన కలురి సత్యానారాయణను, మాజీద్‌ఖాన్‌ను కూడా



బంధించి ఇక్కడికి తీసుకువచ్చారు. రెండునెలలో కొవ్వూరు సబ్‌జైల్‌లో ఉంచిన తర్వాత ఆలీపూర్‌క్యాంపు జైలుకు పంపారు. విచారణా తర్వాత కల్లూరివీరస్వాలు, రామచంద్రరావు మాజీద్‌ఖాన్‌లకు రెండేసి సంవత్సరాలు కఠినజైలు శిక్ష 2వందల రూపాయలు జరిమానా రఘునాయకులకు 3 .సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, కల్లూరికి మాత్రం అదనంగా 25 కొరడాదెబ్బలు విధించారు. శిక్షకాలం అనంతరం 1945 డిశంబరులో విడుదలై ఇళ్లకు చేరారు. రఘునాయకులు 4 పర్యాయాలు జైలుకువెళ్లి దేశదాస్య విముక్తి కోసం ఆరున్నర సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను అనుభవించారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలోనాటి బ్రిటిష్ పాలకులు ప్రతిగామాం నుంచి యుద్ధ పన్ను వసూలు చేసారు. కానీ చిన్నాయగూడెంలో మాత్రం యుద్ధపన్ను వసూలు చేయలేకపోయారు. దీంతో యుద్ధపన్ను కట్టిని గ్రామాంగా చిన్నాయగూడెం స్వతంత్ర్య ఉద్యమ చంరిత్రలో నిలిచింది.

రఘునాయుడు 1921లో తన 13వ ఏట సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. విదేశీ వస్త్ర దహనం, కల్లు పాకలవద్ద పికెటింగ్ తర్వాత ఉద్యమకార్యక్రమాలలో చిన్నాయగూడెం, యర్నగుడెం, పోలవరం గ్రామాలలో ఆయన పాల్గొన్నారు. 1930లో ఉప్పుసత్యాగ్రహంలో చురుకుగా పాల్గొని ఉప్పుశాసనాన్ని ధిక్కరించిన ప్రథమ సత్యాగ్రహి. 1931లో ధాన్యం ధర మూడు రూపాయలకు పడిపోయి దేశంలో ఆర్థికమాద్యం ఏర్పడి రైతుల ఆర్థిక పరిస్థితి దిగజారి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భిన్నాభిన్నామైయింది. అదే సమయంలో అప్పుల పాలైన రైతులు రుణదాతలు దాష్టీకానికి చవి చూడటం గమనించిన రఘునాయకులు రైతులకు ఆదుకోవాలని పెట్టుబడిదారీ వ్యతిరేకోద్యమం కూడ నిర్వహించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం సహకార సంఘం ఏర్పాటు చేయాలనే ఆశయంతో ఉద్యమాన్ని నిర్వహించారు. రఘునాయకులు కొవ్వూరు తాలుకా నుంచి ప్రథమ సత్యాగ్రహిగా మూడవసారి జైలుకు వెళ్లారు. రాజమండ్రి జైలులో ఉండగా పట్టాభిషేతోను,బళ్ళారి జైలులో గుంటూరు జిల్లా పాటిబండ్ల నరసయ్యతోను ఆయనకు పరిచయం కలిగింది. పరిచయంలో రఘునాయకులు తమ బంధువుల కుటుంబానికి చెందిన



బాలవితంతువును నరసయ్య మేనత్త కొడుకు వాసిరెడ్డి సీతాపతితో వివాహం నిశ్చయించారు. ఆచార్య రంగా పౌరోహిత్యంతో జరిపించిన ఈ వివాహం వితంతు స్త్రీ జనోద్ధరణ ఉద్యమానికి చిన్నాయగూడెం వేదిక అయింది.ఈ తరుణంలోనే గ్రంథాలయ ఉద్యమకర్త వెంకటరమణయ్యతో ఆయనకు పరిచం ఏర్పడింది.వెంకటరమణయ్యతో కలిసి ఆయన కొవ్వూరు తాలుకాలో గ్రంథాలయ ప్రచారోద్యమాన్ని ఉధృతంగా సాగించారు.సాహసోపేత నాయకుడుగా గుర్తింపు పొందిన రఘునాయకులు కొవ్వూరు తాలుకా కాంగ్రెస్ అధ్యక్షుడుగాను, అరవాలు రాజు కార్యదర్శిగాను నియమితులయ్యారు. సత్యాగ్రహ ఉద్యమంలో కన్నాయిగూడెంకు చెందిన మద్దుకూరి వీరాస్వామి, చిన్నాయాగూడెంలకు చెందిన పిన్నమనేని రామచంద్రరావు, కేశిరాజు అప్పారావు, బొద్దు పల్లినరసింహ, వేణి వీరన్న ఆత్కూరి అమ్మిరాజు కూడ అరెస్టయి జైలుకు వెళ్లారు." దేశానికి స్వాతంత్ర్యం అనివార్యం" అని చాటి చెప్పిన క్విట్‌ఇండియా ఉద్యమం స్వరాజ్య సంగ్రామ చరిత్రలో పెద్దమలుపు అయితే ఆ ఉద్యమం చరిత్రలో చిన్నాయగూడెంల పాత్ర చిరస్మరణీయం. .క్విట్‌ఇండియా ఉద్యమం వజ్రోత్సవం వేళ ఆ దేశభక్తులను స్మరించికొని నివాళులర్పించటం మన విధి.

# విద్యకు అరకొర నిధులు

### జాతీయ విద్యావిద్యానంపై చర్చలో వక్తలు

**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు సరిగా చేయాని కారణంగా విద్యావిధానం కుదేలవుతోందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో విజయవాడలోని ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో 'జాతీయ విద్యావిధానం - 2016 ముసాయిదా -చర్చ' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యారంగానికి చెందిన వివిధ ప్రముఖులు, మేధావులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు. సమావేశానికి ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ బాలసుబ్రమణ్యం, కాషాయికరణ కూడా అంతర్లీనంగా ఉందన్నారు. దేశభవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగాన్ని ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. కేంద్రం రూపొందించిన జాతీయ విద్యావిధానం-2016 ముసాయిదాను చర్చించి, అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా ప్రభుత్వం కోరిందని, దీనికి సెప్టెంబరు 30 వరకూ గడువు విధించిందన్నారు. గతంలో విద్యా సంస్కరణల కోసం అనేక కమిటీలు వేశారని, వాటి సూచనలు అమలు చూసిన దాఖలాలు లేవన్నారు. ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ ముసాయిదాలో విద్యారంగాన్ని కార్పొరేటీకరణ, కేంద్రీకరణను దారితీసే విధంగా ఉందన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యారంగానికి ప్రభుత్వాలు కేటాయించాల్సిన బడ్జెట్ గురించి ఎక్కడ ప్రస్తావించక పోవడంతోనే కేంద్రానికి చిత్తశుద్ధిలేదని తెలుస్తోందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా దేశంలో ఇంకా 23 కోట్ల మంది నిర్లక్ష్యరాస్యులు ఉండటం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా 74 శాతం అక్షరాస్యత ఉందని, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో అక్షరాస్యత 48 శాతం మాత్రమే ఉందని అన్నారు. విద్యారంగానికి స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో కేటాయింపులు 6 శాతంగా ఉండాలని 1964-66లోనే విద్యారంగానికి సంబంధించిన కమిటీ సిఫార్సు చేసినా ఇంత వరకూ ఆ మేరకు కేటాయింపులు జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం టీడీపీలో 6 శాతం, కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని, వీటన్నిటి కోసం విద్యాహక్కు చట్టం -2009 సవరణ చేయలన్నారు. విద్య వికేంద్రీకరణ ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయని, దురదృష్టవశాత్తు విద్యారంగాన్ని కేంద్రీకరించే విధానాన్ని ముసాయిదాలో రూపొందించారన్నారు. విద్యావ్యాపారాన్ని రద్దు చేయాలని విద్యావేత్తలు పేర్కొంటుండగా కొత్త ముసాయిదాలో ఆ ప్రస్తావన ఎక్కడాలేదన్నారు. లాభనష్టాలు అంచనా వేసుకుని వ్యాపారంగా విద్యను చూస్తే ప్రైవేట్ సంస్థలకు విద్యను అప్పగిస్తున్నారన్నారు. ముసాయిదాలో పనిచేస్తూ చదువుకోవచ్చేనే నిబంధన పెట్టారని, దీనివల్ల బాలకార్మిక వ్యవస్థ మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల్ని తీర్చిదిద్దే విధానం, పరీక్షల నిర్వహణ విధానంలోనూ మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. 2010లో అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడంలేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్‌పట్నాయక్ మాట్లాడుతూ ముసాయిదాలో ప్రైవేట్ విద్యను నియంత్రించే ప్రతిపాదనలు లేవన్నారు. సామాజిక న్యాయం కొరడిందని, రిజర్వేషన్లు గురించి ప్రస్తావనే లేదన్నారు. ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ జోసఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం వచ్చి 5 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకుండా మరో జాతీయ విధానం తెచ్చారని విమర్శించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ ముసాయిదాలోని అంశాలు పరస్పర వైరుధ్యంగా ఉన్నాయని, అందరికీ సమానమైన విద్యనందించాలని కోరారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రముఖ విద్యావేత్త పరిమి, డీటీఎఫ్ అధ్యక్షుడు పి.కృష్ణయ్య, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు, స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీముల్లారావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్, ఉపాధ్యాయ సంఘాల నేతలు హృదయరాజు, గవర్నమెంట్ కాలేజీ లెక్చరర్స్, సంఘాల నాయకులు భాస్కరరావు, పండిత పరిషత్ రాష్ట్ర అధ్యాక్షుడు రవిచంద్ర, జీసీటీఏ నాయకులు కోటేశ్వరరావు, కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘం నాయకులు బీజే గాంధీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదాపై విస్తృత ప్రచారం చేయాలని ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యవేత్తలు ఆన్‌లైన్‌లో తమ అభిప్రాయాలు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖకు ఈ నెల 30 లోగా పంపాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది.

# నిధులు విడుదల చేయండి





**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నాబార్డు విధివిదానాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. 2018లో గా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ఇవ్వాలని ప్రత్యేక హోదాకు లభించే నిధులతో సమానంగా ప్యాకేజి ఇచ్చి అమలుచేయలన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ యంత్రాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇప్పటి వరకే 1800 కోట్లు పోలవరం, ప్రాజెక్టుకు ఖర్చు అయ్యాయన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం సహాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల పోలవరం ప్రాజెక్టు కల సాకారం కానున్నదని తెలిపారు. ఇది ప్రపంచంలోనే దేశ చారిత్రకమైన ప్రాజెక్టు అని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 50 లక్షలు క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామన్నారు. నీటిభద్రత ఉన్నట్లయితే ఆంధ్రాప్రజలు ఏదైనసాధిస్తారని తెలిపారు. 1490 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిపని పూర్తి చేయవలసి ఉందని, ఇప్పటి వరకు 410 లక్షలు క్యూబిక్ మీటర్ల పని పూర్తియిందని తెలిపారు. త్వరగా పనులను చేపట్టేందుకు భారీ యంత్రాలను పోలవరం ప్రాజెక్టుకు ఏర్పాటు చేశామన్నారు.

## టీడీపీలోకి దేవినేని నెహ్రూ, అవినాష్

**రాజధానిప్రతినిధి- విజయవాడ :** మాజీ మంత్రి, సీనియర్ నాయకులు దేవినేని రాజశేఖర్ (నెహ్రూ), వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరడం వల్ల కృష్ణాజిల్లాల్లో పార్టీకి మిరంత బలం చేకూరుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.నిస్వార్థంగా పని చేసే వారికి తెలుగుదేశం పార్టీ ఓ వేదికగా నిలుస్తుందని, మంచివాళ్ళు వచ్చి పార్టీలో చేరితే రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలియజేశారు.దేవినేని నెహ్రూ, ఆయన అనుచరులకు మనస్ఫూర్తిగా తెలుగుదేశం పార్టీ స్వాగతం. పలుకుతోందన్నారు. నెహ్రూ, ఆయన కుమారుడు అవినాష్, కడియాల బుచ్చిబాబు తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుణదల బిషప్ గ్రాసీ హైస్కూల్ ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కళా వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చంద్రబాబు ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం పని చేయడానికి ఎవరు ముందుకు వచ్చినా స్వాగతం పలుకుతున్నామన్నారు. దేవినేని నెహ్రూ, అవినాష్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలు, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ఆకర్షితులమై దేశం పార్టీలో చేరామన్నారు. పార్టీ, రాష్ట్రాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా దేవినేని అనుచరులు, మాజీ డిప్యూటీ మేయర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా నుండి పలువురు నాయకులు టీడీపీలో చేరారు.

## అమరావతిపై ఎన్జీటీ విచారణ 19కి వాయిదః

**నూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ రాజధఃc అమరావతికి పరాcవరణ అనుమతులను సవాలు చేస్తూ దఃఖలైన పిటిషన్లపై విచారణను జాతీయ హరిత ట్రిబుcనల్(ఎన్జీటీ) ఈ నెల 19కి వాయిదః వేసింది. పిటిషనర్ల తరఫు నాcయవాది హాజరుకాకపోవడంతో తొలుత మధఃcహాశిం 12 గంటలకc వాయిదఃవేసిన ట్రిబుcనల్.. అప్పటికీ నాcయవాది అందుబాటులో లేకపోవడంతో సోమవారాcకి వాయిదః వేసింది.

# రెడ్ క్రాస్ సేవలు భేష్

**రాజధాని ప్రతినిధి - విజయవాడ:** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు జరిగే ప్రాణ నష్టాన్ని ప్రథమ చికిత్స అందించడం ద్వారా నివారించవచ్చని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీశాఖ, కృష్ణాజిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీశాఖ,కృష్ణాజిల్లా శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్/ఫస్ట్ మెడికల్ రెస్పాండర్‌పై గురువారం మాచవరంలోని ఎస్.ఆర్.ఆర్. అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 4 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లాలోని పలు కళాశాలల నుంచి ఎంపిక చేసిన 40 మంది యువ వాలంటీర్లు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. దీనిలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి ప్రాథమిక చికిత్సలు అందించడం వంటి కార్యక్రమాల చేసేందుకు శిక్షణ పొందిన యూత్ ఎంతో ఉపయోగపడతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వల్లూరిపల్లి రవి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసేందుకు విద్యార్థులు ముందుకు వస్తున్నారని, వారికి సరైన వేదిక లేక వారి సేవలు ఉపయోగపడటం లేదని అన్నారు. అందుకే రెడ్‌క్రాస్ సొసైటీ లాంటి సేవా సంస్థల్లో వాలంటీర్లుగా చేరి విద్యార్థులు సమాజానికి సేవలు అందించాలని కోరారు. మొదటి రోజు విపత్తులు-రకాలు దానివల్ల జరిగే ప్రమాదాలు-ప్రభావాలు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, విపత్తుల సమయంలో, తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అధ్యాపకులు కె.భాస్కరరావు, రెడ్‌క్రాస్ మేనేజర్ సి.హెచ్. శ్రీనివాసరావు, రీజినల్ ఆఫీసర్ టి.అన్నపూర్ణ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



## వీక్లీ రౌండప్

### అంతర్జాతీయం

● వామపక్ష తీవ్రవాద సంస్థ కొలంబియా విప్లవ సాయుధ బలగాలతో ఆ దేశ ప్రభుత్వం శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

● అమెరికాలో భారత రాయబారిగా నవతేజ్ సర్న నియమితులుకానున్నారు. అమెరికా రాయబారిగా ఉన్న అరుణ్‌సింగ్ పదవీవిరమణ పొందనుండంతో యు.కె హైకమిషనర్‌గా పనిచేస్తున్న సర్నను ఈ పదవిలో నియమించనున్నారు.

● జీ-20దేశాల 11వ సదస్సు చైనాలోని హాంగ్జౌలో సెప్టెంబర్4,5న జరిగింది.

● బ్రెజిల్ నూతన అధ్యక్షుడిగా సెప్టెంబర్ 1న డెమొక్రటిక్ మూవ్‌మెంట్ పార్టీ నేత మైకేల్ టెమెర్ బాధ్యతలు చేపట్టారు.

● ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్-ఆసియాన్) సదస్సు ఈ నెల 6-8 తేదీల్లో లావోస్‌లోని వియంటైన్‌లో జరిగింది.

● ఆసియన్ సదస్సులో భాగంగా ఈ నెల 8న 14వ ఆసియాన్-భారత్ సదస్సు జరిగింది. ఇందులో ప్రధానిమోడీ పాల్గొన్నారు.

● తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం సెప్టెంబర్ 8న లోవోస్‌లోని వియంంటైన్‌లో జంరిగింది.

● పారిస్ వాతావరణమార్పు ఒప్పందానిక ఆమెరికా,చైనలు ఆమోదం తెలిపాయి. ఈ నెల 3న చైనాలో ని హెూంగ్జోలో ఐరాస ప్రధానకార్యదర్శి బాన్ కీ మూన్‌కు అందించారు.

● మానవసహిత శాశ్వత అంతరిక్ష కేంద్రం నిర్మాణం దిశగా చైనా ముందడుగువేసింది. తిమాంగాంగ్-2ను రోదసిలోకి ప్రవేశపెట్టింది.

### జాతీయం

● మయన్మార్ అధ్యక్షుడు హతిన్ క్యా ఆడస్టు 29న ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

● మానవసేవకు తన జీవితాన్ని అంకితం చేసి,క్రీస్తు ప్రేమ సందేశాన్ని లోకానికి చాటిచెప్పిన మనవతామూర్తి మదర్‌థెరిసాకుపోప్ ఫ్రాన్సిస్ సెప్టెంబర్4న వాటికన్‌సిటీలో సెయింట్ హుడ్(మహిమాన్విత)హెూదాను ప్రకటించారు.

● పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన 24గంటలలోపు వాటిని అధికారికవెబ్‌సైట్లలో ఉంచాలని సుప్రీంకోర్టు బుధవారం అన్ని రాష్ట్రకీటు,కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.



● దేశ వ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లో ఈ వారాంతంలోగా సుమారు 25మందిజడ్జిలను నియమించే అవకాశం ఉంది.

● ఢిల్లీలోన ఏపీ భవన్ విభజనకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్ర విభజన చట&ంలోని సెక్షన్ 48(1) ప్రకారం జనాభా ప్రాతిపదికన ఏపీ,తెలంగాణ రాష్ట్రాలు 52:48నిష్పత్తిలో ఆస్తును పంచుకోవాలని కేంద్రం సూచించింది.

● 21వ శతాబ్దంలో అందరికీ విద్యనినాదంతో ఏటా సెప్టెంబర్ 8న నిర్వహిస్తున్నప్రపంచఅక్షరాస్యతా దినానకి బుధవారంతో 50ఏళ్లు పూర్తవుతాయి.

● జీఎస్టీ బిల్లు అమలుకు సంబంధించి మరో ముందడుగుపడింది. ఆగస్టులో ఆమోదంపొందిన జీఎసీట బిల్లుకు రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆమోదముద్రపడింది.

● సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 6న కర్నాటక ప్రభుత్వం తమిళనాడుకు కావేరి నీటిని విడుదల చేసింది.

● దేశంలో తొలి ద్వీప ప్రాంత జిల్లాఓ అసోంలోని మజులీ ఏర్పడింది. బ్రహ్మపుత్రనది మధ్యలో ఉన్న మజులీ ప్రాంతం ప్రపంచంలోనే అతి పెద్ద నదీ ద్వీపం. దీని విస్తీర్ణం 1250 చకి.మీ మజులీ అసోంలో 35వజిల్లా.

### ఒప్పందాలు

● భారత ప్రధాని మోడీ, వియత్నాం పర్యటనలో సెప్టెంబర్3న ఆ దేశ ప్రధాని గుయేన్‌పుక్‌తో సమావేశమయ్యారు. 12 ఒప్పందాలపై సంతకాలు చేశారు.రక్షణరంగాన్నిమెరుగుపరచుకునేందుకు వియత్నా&న్రంకు భారత్ రూ.3400కోట్ల ఆర్థిక సాయిన్ని ప్రకటించింది.

● వాషింగ్టన్‌లో ఆగస్టు 30న భారత్-అమెరికాల మధ్య రక్షణ వ్యూహారచన ఒప్పందం కుదిరింది.

● చైనా నుంచి 8 జలాంతర్గాములు కొనుగోలు చేసేందుకు పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకుంది.

### అవార్డులు

● ప్రముఖ డోగ్రీ రచయిత్రి పద్మా సచ్‌దేవ్‌కుప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్‌ను ఆగస్టు 29నఢిల్లీలో ప్రదానం చేశారు.

● పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లాకుచెందిన పర్వతారోహకుడు దివంగత మల్లి మస్తాన్‌బాబుసోదరి దొరసానమ్మకు మదర్‌థెరిస్సాఅవార్డు లభించింది.

● ఇంటో టిబెటన్ సరిహద్దు పోలీసుదళం (ఐటిబిపి) సీనియర్ అధికారి హర్జన్‌సింగ్‌కు 'టెన్సింట్ నార్కే' జాతీయ సాహస అవార్డు దక్కింది.

● హైదరాబాద్‌కు చెందిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్(సిజిఆర్)కు ఫ్లోరోసిస్ విమోచన సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కాయితి గోవర్ధన్ రెడ్డికి 2016 జస్టిస్ కుల్దీప్‌సింగ్‌జాతీయపురస్కారం లభించింది.

● సుప్రసిద్ధ కవయిత్రి,నవలాకారిణి పద్మా సచ్‌దేవ్‌కు 2015 ప్రతిష్టాత్మక సరస్వతీ సమ్మాన్ అవార్డు లభించింది.

● కవి,గాయకుడు గోరటి వెంకన్న 2016కుగాను ప్రజాకవి కాళోజీ నారాయణరావు పురస్కారానికి ఎంపికయ్యారు.

### నియామకం

● అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ ఎన్నికయ్యారు.

● సామాజిక సామరస్యం, శాంతి వ్యాప్తికి కృషి చేసినందుకు గాయని శుభ ముద్గల్‌కు 23వ రాజీవ్ జాతీయ సధ్భావన పురస్కారాన్ని ఆగస్టు 5న ప్రకటించారు.

● భారత సముద్రతీర రక్షణ దళం అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా తెలుగు వ్యక్తి వీఎస్ఆర్ మూర్తి ఆగస్టు 18న బాధ్యతలు స్వీకరించారు.

● మణిపూర్ గవర్నర్‌గా కేంద్రమాజీ మంత్రి నజ్మా హెప్తుల్లా పంజాబ్ గవర్నర్‌గా రాజ్యసభ మాజీ సభ్యుడ వీపీ సింగ్ బద్నోర్, అసోం గవర్నర్‌గా ది హితవాద దినపత్రిక ఎండీ బన్వారీలాల్ పురోహిత్‌ను నియమించారు. ఢిల్లీ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే,ప్రొఫెసర్ జగదీష్ ముఖి అండమాన్ నికోబార్ దీవుల లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎంపికయ్యారు.

### క్రీడలు

● ఫార్ములావన్ డ్రైవర్ నికో రోస్బర్గ్ తొలిసారి బెల్జియం గ్రాండ్ ప్రి టైటిల్‌ను గెలుచుకున్నారు

● వన్డే క్రికెట్‌లో ఇంగ్లండ్ జట్టుకొత్త రికార్డు నెలకొల్పింది. 2016 ఆగస్టు 30న ట్రెంట్‌బ్రిడ్జ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన వన్డేలో ఇంగ్గండ్ 444పరుగులు చేసింది.

● భారత స్టార్ రెజ్లర్ యోగేశ్వర్ దత్ లండన్ విశ్వక్రీడల్లో నెగ్గిన కాంస్య పతకం రజతంగా మారింది.

● వన్డేక్రికెట్‌లో ఎఉక్కవ పరుగులు చేసిన జట్టుగా ఇంగ్లండ్ రికార్డ్ నెలకొల్పింది.

● భారత్-వెస్టిండీస్ మధ్య జరిగినరెండు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ గెలుచుకుంది.

● 2012 లండన్‌ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన భారతరెజ్లర్ యోగేశ్వర్‌దత్‌కు కాంస్యం బదులు రజతం దక్కింది.

● మెర్సిడెస్ జట్టు డ్రైవర్ రోస్‌బర్గ్ ఫార్ములావన్ ఇటలీ గ్రాండ్ ప్రి టైటిల్‌గెలుచుకున్నారు.

● 159దేశాలకు చెందిన 4,342మంది అథ్లెట్లు పాల్గొన్న బ్రెజిల్ చారిత్రక మైదానం మరకానాలో పారాలింపిక్ గేమ్స్ గురువారం ప్రారంభమయ్యాయి.

● రియో పారాలింపిక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు దక్కాయి.పురుషుల హైజంప్ టీ-42 విభాగంలో మరియప్పన్ తంగవేలు 1.89మీటర్లు జంప్ చేసి స్వర్ణపతకం, వరుణ్‌సింగ్ భాటి 1.86 మీటర్లు జంప్ చేసి కాంస్య పతకం సాధించారు.

● మహిళ షాట్‌పుట్(ఎఫ్-53)లో ఈ నెల 12న భారత క్రీడాకారిణి దీపా మాలిక్ రజతపతకం సాధించారు. పారాలింపిక్స్‌లో భారత్‌కు పతకం అందించిన తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది.

● భారత్‌కు చెందిన పంకజ్ అద్వానీ ప్రతిష్టాత్మక 6 రెడ్ స్నూకర్ ర్షప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలుచుకున్నారు.

● యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్‌టైటిల్‌ను వావ్రికా (స్విట్జర్లాండ్) గెలుచుకున్నారు.

● యుఎస్ ఓపెన్ మహిళ సింగిల్స్ టైటిల్‌ను ఎంజెలిక్ కెర్బర్(సెర్బియా) గెరుచుకుంది.

● 90వ ఆల్ ఇంఇయా ఎంసీసీ-మురుప్ప గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్ టైటిల్‌ను ఇండియన్ రైల్వేస్ గెలుచుకుంది.

### సైన్స్

● స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జలాంతర్గామి విధ్వంసక నౌకా ప్రయోగ హెవీ వెయిట్ టార్పెడో 'వరుణాస్త్ర' ను రక్షణశాఖ మవంరంతి మనోహర్ పారికర్ 2016 జూన్ 29న రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టారు.

● సుమారు 1.25 టన్ను బరువుండే 'వరుణాస్త్ర'కు తంటకు 40 నాటికల్ మైళ్ల వేగంతో, 250 కిలోల పేలుడు పదార్థాలు మోసుకువెళ్లే సామర్థ్యం ఉంది.

● భారత్,రష్యాలు సంయుక్తంగా తమిళనాడులోని కూడంకుళంలో నిర్మించిన ప్రతిష్టాత్మక కూడంకుళం అణువిద్యుత్ కేంద్రంలోని మొదటి యూనిట్‌ను ప్రధాని నరేంద్రమోడీ,రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్,తమిళనాడు సిఎం జయలలిత సంయుక్తంగా ఆగస్టు 10న జాతికి అంకితం చేసారు.

● ఇస్రో స్క్రామ్‌జెట్ రాకెట్ ఇంజిన్ సామర్థ్యాన్ని ఆగస్టు 28న శ్రీహరికోట నుంచి విజయవంతంగా పరీక్షించింది.

● భారతదేశం ప్రపంచంలోనే తొలిసారిగా లెప్రసీని నిరోధించే వ్యాక్సిన్ తయారుచేసింది.

● ఇస్రో ఈ నెల 8న నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి చేపట్టిన ఇన్‌శాట్-3డీ ఆర్ ఉపగ్రహ ప్రయోగం విజయవంమైంది.వాతావరణ అధ్యయనానికి ఉపయోగించిన ఈ ఉపగ్రహం జిఎస్ఎల్వీ-ఎఫ్ 05 విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది

● ఉత్తరకొరియా అణు పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్టు ఆ దేశ ప్రభుత్వం సెప్టెంబర్ 8న వెల్లడించింది.

### రాష్ట్రీయం

● పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా అన్ని కేటగిరీల్లో కలిపి 4009 పోస్టులు భర్తీ చేయనున్నటల్లు ఏపీపీఎస్‌సీ చైర్మన్ ఆచార్య పి ఉదయభాస్కర్ వెల్లఇంచారు. అన్ని పోస్టుకు వయోపరిమితి 40సంవత్సరాలని తెలిపారు.

● పన్నెండురోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కృష్ణాపుష్కరాలు ఆగస్టు 23నముగిశాయి.

● గోదావరిపై మేడిగడ్డ,ప్రాణహితపై తుమ్మిడిహెట్టి పెన్‌గంగపై చనాఖ-కొరాట బ్యారేజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై తెలంగాణ సీఎం కేసీఆర్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు ఆగస్టు 23న ముంబైలో సంతకాలు చేశారు.

● ప్రతిపాదిత 17కొత్త జిల్లాలతోపాటు మొత్తం 27జిల్లాలలో కూడిన తెలంగాణ పటాన్ని రెవెన్యూ శాఖ ఆగస్టు 26న అందుబాటులోకి తెచ్చింది.

● బయోమాస్ ఆధారిత ఆయిల్స్ నుంచి నాణ్యమైన డీజిల్‌ను తయారుచేసే నూతన పరిజ్ఞానాన్ని కనుగొన్నందుకు తెలుగువ్యక్తి బలివాడ రవికి జాతీయస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.రవి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా సోంపేట.

● ఈ నెల 14నుంచి 3రోజులపాటు విశాఖలో బ్రిక్స్ దేశాల సదస్సు జరగనుంది.

### ఆరోగ్యం

● అనైతిక అద్దె గర్భాలను (సరగసీని) కట్టడిచేసే ముసాయిదా బిల్లు 'సరగసీ (రెగ్యులేషన్) బిల్లు-2016కు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

● రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించేందకు ఇన్సులిన్‌ను ఇంజెక్షన్ రూపంలో మధుమేహులు తీసుకుంటారు. వీరికి ఉపశమనం కలిగించి ఇంసెక్షన్‌లకు చెక్ పెట్టేందుకు ఇన్సులిన్‌మాత్రలు అందుబాటులో ఉన్నాయి.

● స్మార్ట్‌ఫోన్ ద్వారానే గుండెపోటును గుర్తించే వినూత్న మొబైల్ యాప్‌ను ఫిన్లాండ్‌లోని యూనివర్సిటీ ఆప్ టర్కూ శాస్త్రవేత్తలు రూపొందించారు

● చిన్న పిల్లలకు సిటీస్కాన్ పరీక్షలు రాయవద్దని వైద్యులకు ప్రముఖరేడియాలజిస్ట్ కాకర్ల సుబ్బారావు సూచించారు.

● జీర్ణాశయ కేన్సర్‌ను ఇకపై మూత్రపరీక్ష ద్వారా ముందుగానే గుర్తింంచవచ్చునని షాంఘై రీసెర్చి పరిశోదకులు వెల్లడింఆచరు.

● మెలనోమా (చర్మకేన్సర్) కణాలను సమూలంగా నాశనంచేసే కొత్త ఔషధాన్ని అమెరికాలోని యూనివర్శిటీ ఆప్ వర్జీనియా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పివోనెడిస్టాట్ అనే ఈ మందుతో మెదడు,రొమ్ము,కాలేయ కేన్సర్‌లకు కూడా చికిత్స చేయవచ్చని భావిస్తున్నారు.

### ఆర్థిక రంగం

● ప్రభుత్వరంగ ఓఎన్‌జిసి లాభం జూన్ త్రైమాసికంలో 21శాతం క్షీణించింది. బీహెచ్‌ఈఎల్ పనితీరులో యూ టర్న్ తీసుకుంది. జైన్ త్రైమాసికంలో ఆశాజనక ఫలితాలను ప్రకటించింది.కంపెనీ లాభం రూ.77.77కోట్లు ప్రకటించింది.

● భారతీయ రిజర్వ్ బ్యాంక్ 24వ గవర్నర్‌గా కొత్త సారధి ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు.

● రిజర్వ్ బ్యాంక్ ఆప్ ఇండియా కు ఖేల్ ప్రోత్యాహన్ 2016పురస్కారం లభించింది.

● ఎస్‌బీఐ,ఐసీఐసీఐ బ్యాంకులను ఆర్‌బీఐ ఆగస్టు 26న వైఫల్యం చెందకూడని అతి పెద్ద బ్యాంకులుగా ప్రకటించింది.

● ఆర్‌బీఐ ఆగస్టు 29న వార్షిక నివేదికను విడుదల చేసింది.

● వస్తు సేవల పన్ను రాజ్యాంగ సవరణ (122) బిల్లుక రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదం తెలిపారు.ఈ చట్టం 2017, ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది.

● ఆగస్టులో ఎగుమతులు 0.3శాతం క్షీణించి 2151కోట్ల డాలర్లకు దిగజారాయి., బంగారం దిగుమతులు 77.54శాతం తగ్గి రూ.7.43లక్షలకోట్లకు చేరాయి.

### సాంకేతికత

● భూమినిపోలిన ఆవాసయోగ్య పరిస్థితులున్న 20 గ్రహాలను శాస్త్రవేత్తల గుర్తించారు. సౌర కుటుంబానికి వెలుపల అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన కెప్లర్ వ్యోమనౌక కనుగొన్న దాదాపు 4వేల గ్రహాల్లో ఇవి ఉన్నాయి.

● తొలిసారిగా చంద్రుడిపైకి ప్రైవేటు వ్యోమనౌకను పంపుతున్న సంస్థ మూన్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఓ భారతీయ అమెరికన్ కృషి దాగుంది. 2017లో ఈ చరిత్రాత్మక ప్రయోగం చేపట్టేందుకు అమెరికా ప్రభుత్వం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే.

● తమిళనాడులోని కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం మొదటిదశను 2016 ఆగస్టు 10న భారత ప్రధాని మోడీ,రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ జాతికి అంకితం చేసారు.

● ప్రపంచంలోని తొలి క్వాంటమ్ ఉపగ్రహాన్ని చైనా 2016 ఆగస్టు 16న విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అంతరిక్షంనుంచి భూమికి కాంతివేగం కన్నా వేగవంతమైన హ్యాకింగ్‌కు ఆస్కారంలేని కమ్యూనికేషన్లను సాగించడానికి వీలుకలుగుతుంది.

● భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరోసారి సత్తాచాటింది. క్రయోజనిక్‌పరిజ్ఞానంలో తయారుచేసిన జియోసింక్రనస్ లాంచ్ వెహికల్(జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్05) రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది.

# విజయ దశమి 'దశ' రాత్రులు...!

**అక్టోబరు 1 నుండి ప్రారంభం**



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** ఇంద్రకీలాద్రిపై కొలువైయున్న శ్రీకనకదుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ఈసారి దసరా మహోత్సవాలు పదకొండు రోజులు జరుగనున్నాయి. కృష్ణా పుష్కరాలు జరిగిన సంవత్సరం ఉత్సవాల్లో ఒక రోజును అదనంగా కలిపి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 2004లో కూడా ఇదే రీతిలో 11 రోజులపాటు దేవీ నవరాత్రును పది రోజులు నిర్వహించారు. అలాగే ఏ ఏడాది 11 రోజుల్లో 11 అలంకారాల్లో దుర్గమ్మ దర్శనమివ్వనుంది. ఈ ఏడాది ఇతర అలంకారాలతోపాటు శ్రీకాత్యాయనిదేవి అలంకరణ ఉంటుంది, నవరాత్రులకు బదులుగా దశ రాత్రులు భక్తకోటిని కనువిందు చేయనున్నాయి. దసరా ఉత్సవాలు -2016 నిర్వహణకు సంబంధించి తొలి సమన్వయ సమావేశం స్థానిక సబ్-కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. అక్టోబరు 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఉత్సవాలు 11వ తేదీ రాత్రి కృష్ణానదిలో జరిగే తెప్పోత్సవంతో ముగియనున్నాయి, దేవాదాయశాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని శ్రీనివాస్, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, దుర్గగుడి కార్యనిర్వహణాధికారి సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ బాబు తదితరులు సమావేశమై ఉత్సవాల నిర్వహిణ పై చర్చించారు. ఈ సారి దసరా వేడుకలను రాష్ట్రస్థాయి నిర్ణయించారు. భక్తుల రద్దీ., క్యూలైన్ల ఏర్పాటు, అన్నదానం, ప్రసాదాల విక్రయాలు, శాంతిభద్రతలు, తాగునీరు పారిశు ద్ధ్యం, రవాణా తదితరులపై సమీక్షించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలతోపాటు వారు త్వరితగతిన అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. దేవస్థానం అధికారులు వ్యాపార దృక్పథాన్ని వీడి సేవా భావంతో దర్శనాన్ని కల్పించాలన్నారు. కృష్ణానదిలో పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులను కొండకు తరలించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను దేవస్థానం, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక తదితర శాఖలు సమన్వయంతో రూపొందించాలని సూచించారు. రెండో సమన్వయ సమావేశంలో ఈ ప్రణాళికపై చర్చించి తగిన మార్పులు చేర్పులు చేయవచ్చన్న అభిప్రాయాన్ని సమావేశంలో పలువురు వ్యక్తం చేశారు. భక్తులు ఫెర్రి వద్దనున్న పవిత్ర సంగమ ప్రాంతాన్ని కూడా సందర్శించే అవకాశం ఉన్నందున అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను కోరారు. అలాగే మహామండపాన్ని ఉత్సవాలకు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాల్సి ఉందని సమావేశం నిర్ణయించింది. దుర్గా ఘాట్‌తో పాటు కృష్ణవేణి, పద్మావతి, భవానీఘాట్లను భక్తుల స్నానాల కోసం తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అదేవిధంగా పుష్కరాల వలే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని మంత్రి దేవినేని ఉమా అధికారులకు సూచించారు.

# స్విమ్మింగ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం రోజున షంషేర్ ఖాన్‌కు సత్కారం

- సికింద్రాబాద్‌లో ప్రారంభం
- తొలిరోజు షంషేర్ ఖాన్‌కు సన్మానం



ప్రతులను విడుదల చేస్తున్న అధికారులు

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** 3వ జాతీయస్థాయి మాస్టర్ స్విమ్మింగ్ టోర్నమెంట్ ఈ నెత 24,25 తేదీలలో సికింద్రాబాద్‌లోని ఎంసీహెచ్ స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తున్నారని రాష్ట్ర మాస్టర్ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి జె.లక్ష్మీనారాయణ చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో మాస్టర్ అథ్లెటిక్స్ భవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర మాస్టర్ స్విమ్మింగ్ జట్టుకు ఎంపికైనా స్విమ్మర్స్ ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా రిపోర్ట్ చేయాలని సూచించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రాడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. వెలుగులోకి వచ్చిన జిల్లాకు చెందిన తొలి ఒలింపియన్ స్విమ్మర్ షంషేర్ ఖాన్‌కు జాతీయ స్థాయి స్విమ్మింగ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఘనంగా సత్కరించనున్నట్లు జె.లక్ష్మీనారాయణ వెల్లడించారు. 1956లో మెల్‌బోర్న్‌లో జరిగిన తొలి ఒలింపిక్స్ పోటీలలో 33 దేశాలకు చెందిన 235 మంది స్విమ్మర్‌లు పాల్గొన్నారని, అందులో షంషేర్ ఖాన్ అత్యంత ప్రతిభ కనబర్చి 5వ స్థానంలో నిలిచారని వివరించారు. ఒలింపిక్‌సలో పాల్గొన్న తొలి భారతీయుడు, తెలుగువాడైన షంషేర్ ఖన్ ఆర్థికంగా ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు. జిల్లా మాస్టర్ స్విమ్మింగ్ అసోషియేషన్ అధ్యక్షుడు కానాల అంజని శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ తరుపున రూ.10,116 ఇస్తామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కార్యదర్శి దామచర్ల శ్రీనివాసరావు, మాస్టర్ స్విమ్మింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి. సుబ్బయ్య, గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

**ఎమ్మెల్యే వంశీ**



కౌలు రైతులకు పట్టాలు అందిస్తున్నవంశీ,కోమలి

**హనుమాన్‌జంక్షన్ కె రమేష్‌బాబు రాజధానివార్తలు:** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని గన్నవరం శాసన సభ్యులు డా:వల్లభనేని వంశీమోహన్ అన్నారు.బాపులపాడు మండల యమ్.డి.ఓ ఆఫీస్ నందు శుక్రువారం సర్వ సభ్యసమావేశం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా డా:వల్లభనేని వంశీమోహన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు క్రాత్ ద్వారా పట్టాలను అందజేశారు,ప్రతి గ్రామ ప్రజలు గోదావరి జలాలను ఉపయోగించుకోవాలని,చెరువులు నింపుకోవాలని,మోటర్ ద్వారా నీరు అందిస్తున్నామని,అన్నారు.మల్లవల్లి అడవి భూమి రైతులు దిగులు చెందవద్దని,వారికి తగిన న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రతి గ్రామ ప్రజలు గ్రామాబివృద్ధికి సహకరించాలని,సిసి రోడ్డుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమముకు యమ్‌డిఓ సాంబశివరెడ్డి,తహశీల్దార్ గోపాలకృష్ణ,యమ్‌పిపి తుమ్మల కోమలి,ఆళ్ళ గోపాలకృష్ణ,బాపులపాడు తెలుగుదేశం ప్రెసిడెంట్ కొల్లి వెంకట్రావు,మండల ప్రెసిడెంట్ చెన్నుబోయిన శివయ్య,బాపులపాడు గ్రామ సర్పంచ్ కాకాని అరుణ,కాకాని బాబు,ఇఓ కలపాల లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టండి

**మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎం.పీ.పీ. ఆదేశం**



వడ్లమూడి పద్మాలత

**రాజధాని ,ప్రతినిధి-తుళ్ళూరు :** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని తుళ్ళూరు ఎం.పీ.పీ. వడ్లమూడి పద్మలత అన్నారు.శుక్రువారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్యసమావేశంలో ఆమె మాట్లాడారు.తక్షణమే గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎం.పీ.డి.ఓ. ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 30 వ తేది నాటిని మండలంలోని అన్నీ గ్రామాల్లో వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని చెప్పారు.ఇందు కోసం 2 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.శానిటరీ కాంప్లెక్స్ నిర్మించేందుకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్‌లకు సూచించారు.నేలపాడు సర్పంచ్ ధనేకుల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో దోమలు పెరిగిపోయాయని ఆరోగ్య శాఖాధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. దీనిపై వైద్యాధికారిణి రమాదేవి స్పందిస్తూ తుళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలాధియాన్, ఏ బేట్ ద్రావణం ఉందని, వాటిని గ్రామ పంచాయితీలకు సరఫరా చేస్తున్నామని చెప్పారు.మండలంలో ఆరు ఫాగింగ్ యంత్రాలున్నాయని వాటి ద్వారా గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేసుకునే వెసులుబాటు ఉందని ఈఓ.పి.ఆర్.డి నాగేశ్వరావు చెప్పారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పోతురాజు శ్రీనివాసరావు, పలువురు సర్పంచ్‌లు ఎం.పీ.టీ.సీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




**రాజధాని ప్రతినిధి, మల్కాపురం :** మల్కాపురంలో నూతనంగా సూర్యామీల్స్ హోటల్‌ను శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఇంటి రుచితో భోజనం అందిస్తామని హోటల్ యజమాని బీ మురళీధర్ తెలిపారు. శాఖాహార భోజనాన్ని అత్యంతశుచిగా, శుభ్రతగా అందిస్తామని, వివాహాది శుభకార్యాలయాలకు, ఫంక్షన్లకు ఆర్డరు పై క్యాటరింగ్ తమ ప్రత్యేకతని ఆయన వివరించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి. రవికుమార్, విజయవాడ ఏసీపీ ధూళిపాళ శ్రావణకుమార్, తుళ్లూరు ఎంపీపీ వడ్లమూడి. పద్మలత, మల్కాపురం ప్రసిడెంట్ భుకియా పార్వత ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అట్టుడికిన బెంగళూరు

తమిళనాడుకు కావేరి జలాల విడుదలపై హింస చెలరేగిన కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో బుధవారం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో విధించిన కర్ఫ్యూను బుధవారం ఉదయం 9 గంటలకు ఎత్తివేశారు. అంతకుముందు రాష్ట్ర హోంమంత్రి పరమేశ్వర్ సున్నిత ప్రాంతాల్లో స్థానికులతో మాట్లాడారు. ఆ తర్వాత అధికారులతో సమీక్షించి పరిస్థితి సాధారణ స్థితికి వచ్చినట్లు అంచనా వేసి కర్ఫ్యూను ఎత్తివేశారు. అయితే.. ముందుజాగ్రత్తగా, తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు కొనసాగుతాయని పరమేశ్వర చెప్పారు. బీఎంటీసీ బస్సులు, ట్యాక్సీలు, మెట్రో సర్వీసులు పూర్తిస్థాయిలో పునఃప్రారంభం కావడంతో పాటు వాణిజ్య సంస్థలు, కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలను తెరవడంతో బెంగళూరులో జనజీవనం మామూలు స్థితికి చేరుకుంది. అన్ని ఐటీ, బీపీఓ కంపెనీల్లో కార్యకలాపాలు యథావిధిగా కొనసాగాయి.



తమిళనాడు రిజిస్ట్రేషన్‌ను తొలగిస్తున్న పోలీసులు

**కావేరీ జల వివాదంలో కర్ణాటకకు రూ.25వేల కోట్ల నష్టం**

కావేరీ జలాల వివాదం సందర్భంగా ఈ నెల 12న తలెత్తిన ఘర్షణలు కర్ణాటకకు భారీ నష్టాన్ని మిగిల్చాయి. తమిళనాడుకు కావేరీ జలాలను విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రులు

వందలాది మంది ఆందోళనకారులు సోమవారం బెంగళూరులో విధ్వంసం సృష్టించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. తమిళనాడుకు చెందిన బస్సులు, వాహనాలకు నిప్పు పెట్టారు. ఈ ఘటనల కారణంగా నగరంలోని సాఫ్ట్‌వేర్ సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు మూతబడ్డాయి. ఈ విధ్వంస కాండ కారణంగా కర్ణాటకకు సుమారు రూ.25వేల కోట్లు నష్టం వాటిలినట్లు అసోచామ్



ఆందోళనకారులు తగలబెట్టిన ట్యాంకరును ఫైరింజన్‌తో మంటలార్పుతున్న సిబ్బంది

వెల్లడించింది. ప్రముఖ ఐటీ కంపెనీల ప్రధాన కార్యాలయాలన్నీ బెంగళూరులోనే ఉండటంతో వాటిపై తీవ్ర ప్రభావం పడింది. మరోవైపు ఈ ఘటనల్లో ఇద్దరు మృతిచెందారు. పోలీసుల కాల్పుల్లో ఓ వ్యక్తి మృతిచెందగా.. లాఠీచార్జి నుంచి తప్పించుకునే క్రమంలో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సుమారు 350 మంది ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కన్నడ ప్రజలు ఆందోళన చెందుతున్నా.. సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. అయితే ప్రజలు హింసను వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. కావేరీ జలాల అంశంలో కర్ణాటకకు తొలి నుంచీ అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై కేంద్రం స్పందించి పరిష్కారం చూపాలని ఆయన పేర్కొన్నారు.

## సుప్రీంను ఒప్పిస్తాం : కర్ణాటక

కావేరి జలాల విషయంలో రాష్ట్రంలోని క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులపై, కావేరి బేసిన్‌లో ప్రజలు నీటి కోసం పడుతున్న కష్టాలపై సుప్రీంకోర్టును ఒప్పించేందుకు ప్రయత్నిస్తామని కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది. తమిళనాడుకు నీటి విడుదలకు సంబంధించిన కేసు ఈ నెల 20న విచారణకు వచ్చినపుడు.. కావేరి బేసిన్‌లో నీటి సమస్య ఎదుర్కొంటున్నామని, తాగు అవసరాలకు మాత్రమే నీరు మిగిలివుందని వివరిస్తామని జలవనరుల శాఖ మంత్రి ఎం.బి.పాటిల్ చెప్పారు. తమిళనాడు, కర్ణాటకల్లో శాంతిభద్రతలను నెలకొల్పేలా ఆ రెండు రాష్ట్రాలకు, కేంద్రానికి నిర్దేశించాలంటూ సుప్రీంకోర్టులో ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.



రెండురోజుల తరువాత ప్రశాంతంగా ఉన్న బెంగళూరు









# ప్రధాని అమర్యాదకర ఆలింగనాలు

సంస్కృతికి,సంప్రదాయానికి భారత దేశం పెట్టింది పేరు. ఇక్కడి పద్ధతి ప్రకారం పెద్దలు, గౌరవనీయులు ఎదురైనప్పుడు నమస్కారం పెడతారు. పిల్లలు పెద్దల కాలికి నమస్కరించి తమ వినయాన్ని చాటుకుంటారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల ప్రక్కన గౌరవభావం కనబరుస్తూ కూర్చోరు. అంతేకాకుండా వినయభావం కనపడే రీతిలో చేతులు కట్టుకొని నిలబడటం ఒకప్పటి ఆచారం. చేతినుంచి చేతికి సూక్ష్మక్రిములు అందకుండా నమస్కారం మంచి పద్ధతి అనేవారు. మన సదాచారాలు కూడా కొంచెం కొంచెంగా బీటలు వారుతున్నప్పటికీ, ఆలింగనాల స్థాయికి మాత్రం ఇంకా పోలేదు. బాలీవుడ్ నటులు మాత్రమే ఆలింగనాలు ఆచరిస్తున్నాయి. సదాచార సంపత్తికి పేరైన బీజేపీ దాని మిత్రపక్షాలు దేశవిదేశాల్లో సంప్రదాయాలను పరిరక్షించకుండా విదేశీనాయకులకు ప్రధాని మోడీ ఆలింగనం చేసుకోవడంతో విదేశీయుల్లో మోడీ పట్ల చులకన భావం ఏర్పడుతోంది. నిజానికి విదేశాల్లో గ్లాడ్ టు మీట్ యు అంటూ షేక్ హాండ్ ఇచ్చుకుంటారు. మనిషికి మనిషికి మధ్య కనీసం మూడు అడుగుల దూరాన్ని వారు కోరతారు. వారి సంస్కృతిని మనం గౌరవించాలి. భారతీయతకు ప్రథమప్రాధాన్యత అనే బీజేపీ అనునాయ సంస్థలు విదేశీ పర్యటనల్లో ప్రధాని మోడీ ఆలింగనాల గురించి ఎందుకు పెదవి విప్పటం లేదో తెలియడం లేదు. విషయం ఏమంటే చాలా మంది ప్రపంచనాయకులు మోడీ ఆలింగనాలనుంచి దూరంగా జరుగుతున్నప్పటికీ అవేమీ పట్టించుకోవడంలేదని అమెరికాలోని న్యూయార్క్ నుంచి వెలువడే న్యూయార్క్ పోస్ట్ వార్తా పత్రిక ప్రచురించింది. మోడీ ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మోడీ ప్రపంచ నేతలను కౌగలించుకుంటున్నారంటే ప్రపంచాన్ని నేను గౌరవిస్తున్నాను, మీరు కూడా గౌరవించడని చెబుతుండంగా గుర్తించాలని ఆయన జీవిత చరిత్ర రచిస్తున్న నీలాంజన్ ముఖోపాధ్యాయ తెలిపారు. 120 కోట్లమందికి అధిపతిగా తాను శాంతిని కోరుతున్నట్లు దేహభాషద్వారా తెలుపుతున్నట్లు నీలాంజన్ వివరించారు. ఆలింగనం ద్వారా స్నేహ, సహోదరతత్వం ద్వారా తెలుస్తుందని, అయితే అది దౌత్య మర్యాద కాదని, మోడీ తన మనోస్థైర్యాన్ని మరింత పెంచుకోవాలని సామాజిక శాస్త్రవేత్త శివ విశ్వనాథన్ తెలిపారు.

– న్యూయార్క్ పోస్టు, బీబీసీ సౌజన్యంతో

## హోదా విలువ 3 లక్షల కోట్లు

జైరాం రమేష్

**రాజధాని ప్రతినిధి, హైదరాబాద్ :** ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వల్ల ఏడాదికి అరవైవేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుందనికాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ అన్నారు.ప్రత్యేక హోదా విషయంలో బిజెపి అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు.ప్యాకేజీలో కొత్త విషయం లేదని చెబుతూ ముందుగా ప్రత్యేక హోదా ఇవ్వాలని, లేకుంటే ఏపీకి ఐదేళ్లకు మూడులక్షల కోట్ల నష్టం వస్తుందని ఆయన చెప్పారు. కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు సీనియర్ మంత్రిగా మాట్లాడడం లేదని, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు.దానిపై వెంకయ్య ను అడిగితే అలా మాట్లాడకపోతే తనను కాంగ్రెస్ ఏజెంట్ అని తన పార్టీలో విమర్శిస్తున్నారని జవాబు ఇచ్చారని ఆయన చెప్పారు.ప్రత్యేక హోదా కు అవసరమైతే చట్ట సవరణ చేయాలని జైరామ్ రమేష్ సూచించారు.

## మరో పుస్తకం రాస్తున్న పవన్

**రాజధాని – హైదరాబాద్ :** జనసేన పార్టీ అదినేత, ప్రముఖ నటుడు పవన్ కల్యాణ్ మరో పుస్తకాన్ని రాస్తున్నారు. 'నేను–మనం–జనం' (ట్యాగ్‌లైన్ మార్పుకోసం యుద్ధం) పేరుతో ఈ పుస్తకాన్ని వెలువరించనున్నారు. ఈ మేరకు జనసేన విడుదల చేసింది. జనసేన సిద్దాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో పవన్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ పెట్టడం వెనుక ఆయనకున్న ఉద్దేశాన్ని, ప్రేరుపించిన పరిస్థితులను, భవిష్యత్తులో చేయాలనుకుంటున్న కార్యక్రమాలను ప్రతిబింబిచేలా ఈ పుస్తకం ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతకు ముందు ప్రచురించిన 'ఇజం' పుస్తకం కంటే భిన్నంగా, సరళంగా ఉండాలనే ఉద్దేశంతో పవన్ ఈ పుస్తకాన్ని కాస్తున్నారు. వచ్చే ఏడాది ప్రథమార్థంలో దీనిని తీసుకురావాలనే ప్రయత్నంలో ఉన్నట్లు పీర్టా తెలిపింది.

# ఢిల్లీకి జ్వరం

**12కు చేరుకున్న చికెన్‌గున్యా మృతులు**

**న్యూఢిల్లీ :** డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి విషజ్వరాలతో దేశ రాజధాని ప్రజలు బెంబేలెత్తిపో తున్నారు. కేవలం నాలుగు రోజుల్లో ఐదురుగు మరణించారు. తాజాగా మరో వ్యక్తి చనిపోవటంతో చికెన్‌గున్యా మృతుల సంఖ్య 12కు చేరుకుంది. చికెన్‌గున్యా పాటు డెంగ్యూ మృతులు పెరుగుతున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీలో 1,700చికెన్‌గున్యా కేసులు నమోదయ్యాయి. ఫీవర్ ఆసుపత్రుల్లో రోగుల రద్దీ పెరిగింది. ఇప్పటివరకు చనిపోయిన వారిలో చాలా మంది 80 ఏళ్లు పైబడిన వారు ఉన్నట్టు అపోలో ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబరు 13 వరకు చికెన్‌గున్యా సోకిన 1,443 మంది రక్త నమూనాలను పరీక్షించినట్లు ఎయిమ్స్ లేబరేటరీ పేర్కొంది. నగరంలో1,158 డెంగ్యూ కేసులు నమోదు కాగా వీటిలో 390 కేసులు సెప్టెంబరు తొలి పది రోజుల్లో నమోదైనట్లు అధికారులు చెప్పారు. విషజ్వరాలపై ఢిల్లీ ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దక్షిణ ఢిల్లీకి చెందిన 72 ఏళ్ల జేడీ మదన్ చికెన్‌గున్యాతో మరణించారు. దీంతో ఢిల్లీలో చికెన్ గున్యా మృతుల సంఖ్య 12కు చేరుకుంది. తీవ్ర జ్వరం, ఒళ్లంతా దద్దుర్లు, వాపుతో బాధపడుతున్న ఆయనను ఆగస్టు 12వ తేదీ రాత్రి సర్ గంగారామ్ ఆసుపత్రి (ఎస్‌జీఆర్ హెచ్)లో చేర్చారు. మదన్ క్రానిక్ మేలాయిడ్ మోనోసైటిక్ లుకేమియా రోగి, రిపిడ్ పీసీఆర్ పరీక్షల ద్వారా ఆయనకు చికెన్ గున్యా సోకినట్టు వైద్యులు నిర్ధారించారు. గురువారం ఉదయం 6.45 గంటలప్పుడు చికెన్‌గున్యా సెప్సిస్, గుండె పోటుతో మదన్ చనిపోయినట్టు ఆసుపత్రి అధికారులు వుల్లడించారు. ఎస్‌జీఆర్ హెచ్‌లో ప్రస్తుతం 23 మంది చికెన్ గున్యా రోగులు ఉండగా వీరిలో ఇద్దరు ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్నారు. ఈ సీజన్‌లో డెంగ్యూ బారిన పడిన 39 మంది, 100 మంది చికెన్‌గున్యా రోగులను ఆసుపత్రి చేర్చుకున్నట్టు ఎస్‌జీఆర్‌హెచ్ వర్గాలు తెలిపాయి. మృతుల్లో ఎక్కువమంది 80 ఏళ్లకు పైబడిన వారు ఉన్నట్టు పేర్కొన్నాయి.

**చికెన్‌గున్యా ప్రాణాంతకం కాదు : జైన్**

డెంగ్యూలాగా చికెన్‌గున్యా ప్రాణాంతక వ్యాధి కాదని ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేంద్ర జైన్ స్పష్టంచేశారు. ఈ విషయంలో కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా తనతో ఏకీభవిస్తున్నారన్నారు. దేశంలో ఏ ఒక్కరూ చికెన్‌గున్యాతో మరణించలేదని నడ్డా చవచ్చు కనీ చికెన్‌గున్యాతో ఎవరూ చనిపోరని వైద్యశాస్త్రం చెబుతోందన్నారు. ప్రజల్లో భయాందోళనకు గురిచేసేలా మీడియా కథనాలు ఉన్నాయని ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో పిల్లలు, వృద్ధులపై దీని ప్రభావం తీవ్రంగా ఉండవచ్చునని చికెన్ గున్యాతో మరణించటం అన్నది చాలా అరుదని వైద్యులు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు, సిబ్బంది పడే కష్టాన్ని మీడియా పట్టించుకోవటం లేదని విమర్శించారు. మీరు చూపించాలనుకున్నదే చూపిస్తారు. అక్కడక్కడ కొన్ని లోపాలు ఉండవచ్చు. వాటిని అధిగమించేందుకు అన్ని ఆసుపత్రుల వైద్యులు సిబ్బంది చాలా కష్టపడుతున్నారు.




# ఉద్యోగులకు వరం రెయిన్ ట్రీ

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమైన వెలగపూడిలో నిర్మితమైన తాత్కాలిక సచివాలయంలో 15 శాఖలు తమ కార్యాలయాలను ప్రారంభించారు. విజయదశమినుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనను ఇక్కడి నుంచే ప్రారంభిస్తానని చెప్పిన విషయం తెలిసిందే...ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి తరలి వచ్చే ఉద్యోగులందరికీ గృహ అవసరాల కోసం దగ్గర్లో చాలా భవనాలు నిర్మితమైనప్పటికీ వర్సిటీకి దగ్గర్లో మంగళగిరి హైవేపై ఉన్న రెయిన్ ట్రీ అందరికీ అందుబాటులో ఉంది. ఇక్కడ డబుల్ బెడ్ రూమ్‌లు రూ. 12 వేలు ఉండగా, ట్రిపుల్ బెడ్‌రూంలు రూ. 19 వేలు ఉన్నట్లు అక్కడివారు తెలిపారు. అధునాతన సౌకర్యాలతో అత్యాధునికంగా నిర్మించిన ఈ బహుళ అంతస్థు భవనాల్లో రోడ్డు విశాలంగాఉన్నాయి. జిమ్‌లు, స్విమ్మింగ్‌ఫూల్, వేడుకల కోసం పంక్షన్‌హాలు, వాకింగ్ ట్రాక్‌లు ఉన్నాయి. 24 గంటలు విద్యుత్, నీటిసరఫరాతో ప్లాట్లు అందంగా



ఉన్నాయి. ఇప్పటికే అనేక మంది అధికారులు, మంత్రులు తమ నివాసాలను రెయిన్ ట్రీలో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఉన్న దాని ప్రక్కనే మరో కొత్త కట్టడాలను కూడా నిర్మిస్తున్నారు. పచ్చదనం, పరిశుభ్రంతోపాటు , ఆహ్లాదకరమైన వాతావరణం ఇక్కడివారికి ఆనందం కలిగిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

## 4 వేల మందికి వినాయక అన్నసమారాధన



**హనుమాన్‌జంక్షన్ జయరాజు రాజధానివార్తలు:** హనుమాన్‌జంక్షన్ నూజివీడు రోడ్డులో 14వ వరసిద్ధి వినాయక మహుత్సవాలో భాగంగా వినాయకుని వద్ద ఏర్పాటు చేసిన 9 కేజిల లడ్డును వేలం నిర్వహించగ రూ 8లకు హనుమాన్‌జంక్షన్‌కు చెందిన శారద రైస్,జనరల్ స్టోర్స్(ఏలూరు రోడ్డు)ప్రో కేసన సూరిబాబు పాడుకున్నారు. 4వేల మందికి వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటి అన్నసమారాధన ఏర్పాటు చేశారు.విగ్రహన్ని ఊరేగింపుగ తీసుకు వెళ్ళి పెరికీడు వంతెన వద్ద ఊలూరు కాలువలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ఛైర్మన్ ఆరేపల్లి అప్పారావు,చలసాని శ్రీనివాసరావు,గుమ్మడి శేషగిరి,గొర్ల వెంకటేశ్వరరావు,బట్టు సుందరరావు,ఎలూరు మాజీ సర్పంచ్ దాసరి సీతాంబరరాజు,సినియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు



**హనుమాన్‌జంక్షన్ దేవసహాయం రాజధానివార్తలు:** బుధవారం వేలేరు గ్రామంకు చెందిన బాలికపై హత్యాచారంకు పాల్పడిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులపై నిర్భయ కేసు నమోదు చేసినట్లు సీఐ జయకుమార్ తెలిపారు.సీఐ వెంట వీరవల్లి ఎస్సై మురళీకృష్ణ ఉన్నారు.

## పెరిగిన పెట్రోల్, తగ్గిన డీజిల్ ధరలు

**ఢిల్లీ :** చమురు సంస్థలు పెట్రోల్ ధరలను స్వల్పంగా పెంచి, డీజిల్ ధరలను స్వల్పంగా తగ్గించాయి. లీటర్ పెట్రోల్ పై 58 పైసలు పెంచగా, లీటర్ డీజిల్‌పై 31 పైసలు తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. నెలలో రెండుసార్లు చమురు సంస్థలు చమురు ధరలను సమీక్షించి సవరణలు చేస్తాయి. అందులో భాగంగా పెట్రోలు ధరను పెంచి, డీజిల్ ధరను తగ్గించాయి. ఈ ధరలు గురువారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వస్తాయి. కాగా , గత నెలాఖరులో పెట్రోలు, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే.

విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు
కావలెను
నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.
రాజధాని వార్తలు
E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv
cell
96768 44442
94406 62699,

క్లాసిఫైడ్స్
రాజధాని వార్తలు క్లాసిఫైడ్స్
గృహము * ప్లాట్లు * మిషనరీ * వివాహాలు * కొనుగోళ్ళు * అమ్మకాలు * విద్య * ఉద్యోగం * ఉపాధి
బాక్స్ క్లాసిఫైడ్స్ ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే
నూతన, పాత వాహనములు, భవనములు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా క్లాసిఫైడ్స్‌లో ప్రకటనలు ఇచ్చి ఎక్కువ ప్రయోజనాన్ని పొందండి
రాజధాని వార్తలు
6-45/1, రాయపూడి (పోస్టు), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. - 522 237
సెల్ : 94406 62699, 96768 44442, ఇ-మెయిల్ : info@rajadhanivartalu.com
గమనిక : క్లాసిఫైడ్స్, వివాహ వేదిక, ఇతర ప్రకటనలకు స్పందించే ముందు విచారించుకోవల్సిందిగా పాఠకులకు మనవి. ప్రకటనదారు చెపుతున్న లేదా చేసుకున్న క్షేమములతో రాజధాని వార్తలు పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.